సమస్త ప్రక్షాళనం

ధర్మం నిలబడాలి.. సత్యం గెలివాలి..

SAMASTA PRAKSHALANAM TELUGU DAILY

Editor: J Bhaskar





ప్రచురణ : సంగారెడ్డి, సంపుటి : 01 సంచిక : 98 మంగళవారం 24-02-2026 పేజీలు : 12 వెల : 2/-


# తెలంగాణలో మే 11 నుంచి జూన్ 9 వరకు ఇళ్ల గణన!



- శాసనసభ బడ్జెట్ సమావేశాలపై మంత్రివర్గ భేటీలో చర్చ
- ధాన్యం సేకరణపైనా కేబినెట్‌లో చర్చ

సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీ కొనసాగుతోంది. మంత్రివర్గ సమావేశంలో పలు అంశాలపై చర్చిస్తున్నారు. ముఖ్యంగా శాసనసభ బడ్జెట్ సమావేశాలపై భేటీలో చర్చ జరుగుతోంది. వేసవి కాలం మొదలైనందున వచ్చే 3 నెలలపాటు తాగునీటి సరఫరా ప్రణాళికతో పాటు, ఆరోగ్యం, విద్యకు సంబంధించిన అంశాలపై కేబినెట్‌లో చర్చ జరుగుతున్నట్లు సమాచారం.

**2027లో జనగణన ప్రక్రియ :** కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన జనగణన 2027ను చేపట్టేందుకు రాష్ట్రంలో ప్రభుత్వం చేస్తున్న ఏర్పాట్లపై మంత్రివర్గం చర్చించినట్లు సమాచారం. రెండో దశ జనగణన ప్రక్రియ వచ్చే ఏడాది ఫిబ్రవరిలో చేపడతారు. నిర్ణిత షెడ్యూల్ ప్రకారం తొలి విడత జరిగే ఇండ్ల గణన (హౌజ్ లిస్టింగ్ ఆపరేషన్) రాష్ట్రంలో మే 11వ తేదీన ప్రారంభించి జూన్ 9 వరకు చేపట్టేందుకు ఏర్పాట్లు చేసినట్లు చీఫ్ సెక్రెటరీ రామకృష్ణరావు వివరించారు. హౌజ్ లిస్టింగ్‌కు కేంద్రం నిర్దేశించిన 34 ప్రశ్నల నమూనాను వివరించారు. రాష్ట్రంలో ఎన్యుమరేటర్లతో పాటు నోడల్ ఆఫీసర్లు మొత్తం 89 వేల మంది ఉద్యోగులు జన గణన ప్రక్రియలో పాలుపంచుకుంటారు.

**పలు అంశాలపై చర్చ :** భూసేకరణ, భూముల కేటాయింపులు, ఉద్యోగాల భర్తీ, రైతు భరోసా నిధుల విడుదలపై కూడా కేబినెట్ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. 5 సాగునీటి ప్రాజెక్టులకు సవరించిన అంచనాలపై చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. ఉద్యోగుల ఆరోగ్య పథకం, యంగ్ ఇండియా స్కూళ్లకు భూముల కేటాయింపుపై, ధాన్యం సేకరణపైనా కేబినెట్‌లో చర్చించనున్నట్లు సమాచారం.



2లో

## బంగాల్‌లో అధికార మార్పు తీసుకురావాలి : ఆ రాష్ట్ర ప్రజలకు మోదీ లేఖ

- త్వరలో బంగాల్ అసెంబ్లీ ఎన్నికలు
- ఈ నేపథ్యంలో బంగాల్ ప్రజలకు ప్రధాని మోదీ లేఖ
- బంగాల్‌లో అధికార మార్పు తీసుకురావాలని పిలుపు



2లో

## 'భారత్ ట్యాక్సీ'తో 'కనీస ఆదాయం'

- క్యాబ్ డ్రైవర్లకు గుడ్‌న్యూస్ చెప్పిన అమిత్ షా
- ప్రతి కిలోమీటర్‌కు కనీస బేస్ రేట్ నిర్ణయం
- లాభాల్లో 80% డ్రైవర్లకే కమిషన్ లేకుండా సేవలు
- మహిళల కోసం సారథి దీదీ ప్రత్యేక ఫీచర్
- మూడు సంవత్సరాల్లో దేశవ్యాప్తంగా విస్తరణ లక్ష్యం

## తన పేరుతో సంస్థల ఏర్పాటుపై స్పందించిన కేటీఆర్

- కేటీఆర్ సేవా సమితి, కేటీఆర్ సేవ పేరుతో కార్యకలాపాలు
- తన పేరుతో ఎలాంటి సంస్థల నిర్వహణకు అనుమతి లేదని స్పష్టీకరణ
- ఎవరైనా పని చేయాలనుకుంటే బీఆర్ఎస్ పార్టీలో కలిసి పని చేయాలని సూచన



2లో

## రాజమండ్రి కల్తీ పాల ఘటనపై సీఎం చంద్రబాబు సీరియస్

- రాజమండ్రి కల్తీ పాల ఘటనపై సీఎం చంద్రబాబు సమీక్ష
- ఈ ఘటనలో నలుగురు మృతి, 13 మందికి పైగా అస్వస్థత
- బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆదేశం
- ల్యాబ్ రిపోర్టుల తర్వాత నిందితులపై కఠిన చర్యలని స్పష్టం



2లో



## తెలంగాణలో పలుచోట్ల ఈదురుగాలుల బీభత్సం

- భాగ్యనగరంలో పలు చోట్ల చిరుజల్లుల నుంచి మోస్తరువర్షం
- ద్రోణి ప్రభావంతో తెలంగాణలో పలుచోట్ల వానలు
- వచ్చే 2 రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ కేంద్రం

## పెళ్లి పీటల వరకు వెళ్లేదాకా నమ్మకండి: యువతులకు సజ్జనార్ హెచ్చరిక



2లో

- నిశ్చితార్థం తర్వాత కూడా యువతులు అప్రమత్తంగా ఉండాలన్న సజ్జనార్
- పెళ్లి ఖాయమైందని శారీరకంగా లోబరుచుకుంటారని హెచ్చరిక
- పెళ్లి సమయం దగ్గర పడ్డాక తమ అసలు రంగు బయటపెడతారన్న సజ్జనార్
- అదనపు కట్నం కోసం డిమాండ్ చేస్తారని హెచ్చరిక

## తిరుమల లడ్డూ వివాదం.. ఏపీ ప్రభుత్వానికి సుప్రీంలో భారీ ఊరట



2


## తిరుమల లడ్డూ వివాదం.. ఏపీ ప్రభుత్వానికి సుప్రీంలో భారీ ఊరట






2లో

## డీజీపీ గారూ... అవి ఫేక్ న్యూస్ క్లిప్పింగ్స్

- సోషల్ మీడియాలో రెచ్చగొట్టేలా ఫేక్ న్యూస్ క్లిప్పుల ప్రచారం
- ఇది పోలీసు వ్యవస్థ విశ్వసనీయతపై జరుగుతున్న దాడి అని హరీశ్ రావు ఆరోపణ
- ఫేక్ న్యూస్ వెనుక ఉన్నవారికి సీఎం అండదండలు ఉన్నాయా అని ప్రశ్న
- దుష్ప్రచారం చేస్తున్న వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

# బంగాల్‌లో అధికార మార్పు తీసుకురావాలి : ఆ రాష్ట్ర ప్రజలకు మోదీ లేఖ

మరికొద్ది నెలల్లో బంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. బంగాల్‌లో అధికార మార్పు తీసుకురావాలని (ప్రభుత్వాన్ని మార్చాలని) ప్రజలను కోరారు. బంగాల్‌ను 'సోనార్ బంగ్లా'గా మారుస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు బంగాల్ ప్రజలకు నరేంద్ర మోదీ సోమవారం లేఖ రాశారు. ఈ లెటర్లను బీజేపీ కార్యకర్తలు రాష్ట్ర ప్రజలకు అందించనున్నారు.

"మరికొద్ది నెలల్లో బంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఆ ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయిస్తాయి. రానున్న తరం భవిష్యత్తు మీరు బాగా ఆలోచించి తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. నేడు 'సోనార్ బంగ్లా' గురించి కలలు కనే ప్రతి యువకుడు, వృద్ధుడు, మహిళలు చాలా బాధలో ఉన్నారు. వారి బాధ నా హృదయాన్ని తాకింది. అందువల్ల నేను నా గుండె లోతుల్లో నుంచి ఒక తీర్మానం చేస్తున్నాను. బంగాల్‌ను వికసిత్ (అభివృద్ధి చెందిన), సంపన్నమైన రాష్ట్రంగా మార్చాలనేది నా సంకల్పం" అని మోదీ లేఖలో పేర్కొన్నారు.

**టీఎంసీపై విమర్శలు**

గత 11 ఏళ్లుగా దేశ ప్రజల ఆశీర్వాద బలంతో తమ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, సమగ్ర అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. రైతుల సంక్షేమం నుంచి యువత కలలను నెరవేర్చడం వరకు, మహిళలను సాధికారపరచడం నుంచి సమాజంలోని ప్రతి వర్గాన్ని చేరుకోవడం వరకు తమ ప్రభుత్వ విధానాలు, నిరంతర ప్రయత్నాల సానుకూల ఫలితాలు నేడు స్పష్టంగా కనిపిస్తున్నాయని అన్నారు. ఈ క్రమంలో బంగాల్‌లో అధికారంలో ఉన్న టీఎంసీ సర్కార్‌పై మోదీ మండిపడ్డారు."బంగాల్ ప్రభుత్వం నుంచి సరైన సహకారం లేకపోయినా రాష్ట్రంలో దాదాపు 5 కోట్ల మంది ప్రజల చేత 'జన్ ధన్ యోజన' ఖాతాలు ఓపెన్ చేయించాం. 'స్వచ్ఛ భారత్ అభియాన్' కింద రాష్ట్రంలో 85 లక్షల మరుగుదొడ్లు నిర్మించాం. బంగాల్‌ను పాలిస్తున్న టీఎంసీ సర్కార్ పేదల జీవనోపాధిని లాక్కుంటోంది. మేము మాత్రం చిరు వ్యాపారులు, వ్యవస్థాపకులకు రూ.2.82 లక్షల కోట్ల విలువైన రుణాలు అందించాం. 'అటల్ పెన్షన్ యోజన' కింద 56 లక్షల మంది సీనియర్ సీటిజెన్స్‌కు ఊరట కల్పించాం. 'ఉజ్వల యోజన' ద్వారా కోటి కుటుంబాలకు ఎల్‌పీజీ కనెక్షన్‌లను అందించాం. తద్వారా మాతృమూర్తులు, సోదరీమణులను పొగ నుంచి విముక్తి కల్పించాం."

**అన్నదాతల ముఖాల్లో చిరునవ్వులు నింపాం!**

బంగాల్ రైతులు దేశం మొత్తానికి ఆహారం సరఫరా చేస్తున్నారని, కానీ తమ కుటుంబాలను పోషించడానికి వారు కష్టపడుతున్నారని మోదీ అన్నారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో 'కిసాన్ సమ్మాన్ నిధి' ద్వారా 52 లక్షల మంది రైతులకు ప్రత్యక్ష ఆర్థిక సహాయం చేస్తున్నామని అన్నారు. తద్వారా అన్నదాతల ముఖాల్లో చిరునవ్వులు నింపడం అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. "బంగాల్ దేశ ఆర్థిక వ్యవస్థ దిశను నిర్ణయించేది. పారిశ్రామిక అభివృద్ధిలో అగ్రగామిగా ఉండేది. కానీ నేడు ఈ అద్భుతమైన రాష్ట్రం దీనావస్థను చూసి నా మనసు బాధపడుతోంది. 6 దశాబ్దాల బుజ్జగింపు రాజకీయాల కారణంగా బంగాల్‌కు జరిగిన కోలుకోలేని నష్టాన్ని మాటల్లో వ్యక్తపరచలేం. ఓ వైపు యువత ఉపాధి లేకపోవడం వల్ల ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సి వస్తుంది. మరోవైపు రాష్ట్రంలోని మహిళలు తమకు భద్రత లేదని భావిస్తున్నారు. స్వామి వివేకానంద, రిషి అరబిందో కలలు కన్న బంగాల్ నేడు ఓటు బ్యాంకు రాజకీయాలు, హింస, అరాచకత్వంతో నిండిపోయింది" అని మోదీ పేర్కొన్నారు. అక్రమ చొరబాట్లు, మహిళలపై హింసతో బంగాల్ మునిగిపోయిందని మోదీ ఆరోపించారు. దేశంలోని అనేక రాష్ట్రాల్లో నేడు జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని, పేదల ముఖాల్లో చిరునవ్వులు వికసించాయని అన్నారు. బంగాల్‌లో కూడా ఈ అభివృద్ధి, పురోగతిని తాను తీసుకొస్తానని తెలిపారు. భరతమాత ముద్దుబిడ్డలు కలలు గన్న బంగాల్‌ను పునర్నిర్మిద్దామని పిలుపునిచ్చారు. 2026 నాటికి రాష్ట్రాన్ని వికసిత్ బంగాల్‌గా మారుస్తామని ప్రమాణం చేద్దామని అన్నారు.

"మీకు సేవ చేసే అవకాశం నాకు లభిస్తే ప్రతి క్షణాన్ని మీ ముఖంలో చిరునవ్వు తీసుకురావడానికి ప్రయత్నిస్తాను. అవినీతి నుంచి ప్రజలను విముక్తి చేస్తాను. మహిళల భద్రత కోసం పాటుపడతాను. మన పిల్లలు (బంగాల్ యువత) ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. మత హింసకు గురైన మన శరణార్థ సోదర సోదరీమణులు సీఏఏ ద్వారా పౌరసత్వం పొందుతారు" అని మోదీ స్పష్టం చేశారు.

# 'భారత్ ట్యాక్సీ'తో 'కనీస ఆదాయం'

యాప్ ఆధారిత క్యాబ్ సేవల్లో డ్రైవర్లు తక్కువ ఆదాయం, ఎక్కువ కమిషన్ భారంతో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సహకార క్యాబ్ సర్వీస్ భారత్ ట్యాక్సీ వారికి భరోసా కల్పించనుంది. డ్రైవర్లకు కనీస ఆదాయం ఉండేలా ప్రతి కిలోమీటర్‌కు బేస్ రేట్ ఖరారు చేస్తామని కేంద్ర సహకార మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు.

**దానికి మించిన లాభం మళ్లీ మీకే రావాలి: షా**

దిల్లీ-ఎన్‌సీఆర్, గుజరాత్ ప్రాంతాలకు చెందిన క్యాబ్, ఆటో డ్రైవర్లతో జరిగిన టౌన్ హాల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత ప్రైవేట్ యాప్ కంపెనీలు తమ లాభాల కోసం డ్రైవర్ల కనీస రేటును నిర్ణయించకుండా ఉంచాయని విమర్శించారు. "మీరు ఎంత పని చేసినా కనీసంగా సంపాదించే రేటు ఉండాలి. దాని మించిన లాభం మళ్లీ మీకే రావాలి" అని చెప్పారు.

**అమూల్ మాదిరి సహకార మోడల్**

భారత్ ట్యాక్సీని దేశంలో విజయవంతమైన సహకార సంస్థ అమూల్ నమూనాలో తీసుకొస్తున్నామని షా వివరించారు. రైతులు కలిసి అమూల్‌ను భారీ సంస్థగా తీర్చిదిద్దినట్లే, డ్రైవర్లు కలిసి ఈ ప్లాట్‌ఫారమ్‌ను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రైవేట్ సంస్థల్లో లాభాలు యజమానులకు వెళ్లిపోతే, ఇక్కడ మాత్రం సభ్యులకే తిరిగి చేరుతాయని అన్నారు.

**డ్రైవర్లే భాగస్వాములు**

కేవలం రూ.500తో షేర్ కొనుగోలు చేసి డ్రైవర్లు కంపెనీలో భాగస్వాములవుతారు. లాభాల్లో 80 శాతం డ్రైవర్లకు కిలోమీటర్ల ఆధారంగా పంపిణీ చేస్తారు.

మిగిలిన 20 శాతం సంస్థ అభివృద్ధి కోసం నిల్వ ఉంచుతారు. కంపెనీ బోర్డులో కూడా డ్రైవర్లకు ప్రాతినిధ్యం ఉంటుందని తెలిపారు. వారి సమస్యలు నేరుగా పాలన స్థాయిలో వినిపించేలా వ్యవస్థ రూపొందించామని చెప్పారు.

**మూడు సంవత్సరాల్లో దేశవ్యాప్త సేవలు**

ప్రస్తుతం దిల్లీ-ఎన్‌సీఆర్, రాజ్‌కోట్‌లలో సేవలు ప్రారంభమైన ఈ ప్లాట్‌ఫారమ్‌ను మూడు సంవత్సరాల్లో దేశంలోని ప్రతి ప్రధాన నగరానికి విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రారంభ దశలో కొంత సమయం పట్టినా, తర్వాత డ్రైవర్లకు లాభాలు స్పష్టంగా కనిపిస్తాయని షా తెలిపారు. మొదటి మూడు సంవత్సరాలు సహనం పాటించాలని కోరారు.

**మహిళలకు 'సారథి దీదీ'**

మహిళా ప్రయాణికుల భద్రత దృష్ట్యా యాప్‌లో సారథి దీదీ అనే ఫీచర్ తీసుకురానున్నారు.

ఒంటరిగా ప్రయాణించే మహిళలు మహిళా డ్రైవర్లను ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుంది. దీని ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ప్రయాణం కూడా సురక్షితంగా మారుతుందని చెప్పారు.

**ఫిర్యాదు వ్యవస్థ, రుణాలు**

డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం ఆన్‌లైన్, కాల్ సెంటర్, ప్రత్యక్ష కేంద్రాల ద్వారా మూడు స్థాయిల ఫిర్యాదు వ్యవస్థ ఏర్పాటు చేస్తామని తెలిపారు. వాహన రుణాలు సహకార బ్యాంకుల ద్వారా సులభంగా అందిస్తారు. బీమా సేవలను IFFCO టోకియో జనరల్ ఇన్సూరెన్స్‌తో భాగస్వామ్యంగా తక్కువ ప్రీమియంతో అందించనున్నారు.

**కమిషన్ లేకుండా సేవలు**

ప్రస్తుతం మార్కెట్లో ఉన్న ఓలా, ఉబెర్, రాపిడో వంటి సంస్థలు డ్రైవర్ల ఆదాయంలో 25-30 శాతం వరకు కమిషన్ తీసుకుంటున్నాయని పేర్కొన్నారు. అయితే భారత్ ట్యాక్సీ మాత్రం డ్రైవర్ల నుంచి ఎలాంటి కమిషన్ తీసుకోదని స్పష్టం చేశారు. డ్రైవర్లు తమను తాము డ్రైవర్‌గా కాకుండా సారథిగా భావించాలని షా సూచించారు.

**ఏదైనా గౌరవ ప్రదమే: అమిత్ షా**

కష్టపడి చేసే పని ఏదైనా గౌరవప్రదమేనని చెప్పారు. మొత్తంగా డ్రైవర్ల ఆదాయం, భద్రత, గౌరవం అనే మూడు అంశాలను కేంద్రంగా చేసుకుని భారత్ ట్యాక్సీ రూపుదిద్దుకుంది. ప్రైవేట్ యాప్‌లకు ప్రత్యామ్నాయంగా ఈ సహకార మోడల్ ఎంతవరకు విజయవంతమవుతుందో రాబోయే రోజుల్లో తేలనుంది.

# తెలంగాణలో పలుచోట్ల ఈదురుగాలుల బీభత్సం

ఉపరితల ద్రోణి ప్రభావంతో హైదరాబాద్ నగరంలో పలు చోట్ల వర్షం కురిసింది. మధ్యాహ్నం నుంచి వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది.

ఆకాశం మేఘావృతమై ఉష్ణోగ్రతలు పడిపోయాయి. నగరంలోని ఖైరతాబాద్, ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్, చిక్కడపల్లి, గాంధీనగర్, అంబర్‌పేట్, బర్కత్‌పురా, చంపాపేట్, సైదాబాద్, కర్మన్‌ఘాట్, అబిడ్స్, బషీర్‌బాగ్, సైఫాబాద్, ట్యాంక్ బండ్, కాచిగూడ తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది.

**మేడ్చల్ జిల్లాలో ఈదురుగాలులు :** మేడ్చల్ జిల్లాలో ఉదయం నుంచి పొడిగా ఉన్న వాతావరణం మధ్యాహ్నం కాగానే ఒక్కసారిగా మబ్బులతో కమ్ముకుంది. వేగంగా ఈదురు గాలులు వీచి భారీ వర్షం కురిసింది. ఎల్బీనగర్ పరిసరాలైన హయత్‌నగర్,పెద్ద అంబర్‌పేట్ లాంటి పలు చోట్ల వాన చినుకులు నేలను తాకాయి.

రాబోయే మూడు రోజుల పాటు తెలంగాణలో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది.

**తెగిపడిన విద్యుత్ తీగలు :** మరోవైపు సిద్దిపేట జిల్లా కేంద్రంతో పాటు పలు మండలాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం వరకు భానుడి భగభగలతో అల్లాడిన ప్రజలకు ఈ వర్షం కొంత ఉపశమనాన్ని కలిగించింది. ఈదురు గాలులు వీయడంతో పలుచోట్ల జనజీవనం స్తంభించింది. దుబ్బాక పట్టణంలో వర్షం ఒకరకంగా బీభత్సం సృష్టించింది. భారీ ఈదురు గాలులతో పలు ప్రాంతాల్లోని చెట్లు నెలకొరిగాయి. విద్యుత్ తీగలు తెగిపడటంతో పట్టణమంతా విద్యుత్ నిలిచిపోయింది. అక్కడక్కడా రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉరుములు, మెరుపుల హోరుతో ప్రజలు కొంత భయాందోళనకు గురయ్యారు.

**మందమర్రిలోనూ భారీ వర్షం :** మంచిర్యాల జిల్లా మందమర్రిలోనూ అకస్మాత్తుగా భారీ వర్షం కురిసింది. దట్టమైన మేఘాలు కమ్ముకుని భారీ ఈదురు గాలులతో వాన కురిసింది. దీంతో పలు చోట్ల రహదారులు జలమయం కావడంతో వాహదారుల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

**0.9 కిలో మీటర్ల ఎత్తులో మరో ద్రోణి :** బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ద్రోణి దక్షిణ అంతర్గత కర్ణాటక ప్రాంతం నుంచి మరాత్వాడ వరకు ద్రోణి ఒకటి సగటు సముద్ర మట్టం నుంచి 0.9 కిలో మీటర్ల ఎత్తులో ఏర్పడినట్లు వాతావరణ కేంద్రం తెలిపింది. వెస్ట్ బెంగాల్ ప్రాంతం నుండి తూర్పు కోస్తా ఆంధ్ర తీరం వరకు ఒడిశా మీదుగా సగటు సముద్ర మట్టం నుంచి 0.9 కిలో మీటర్ల ఎత్తులో మరొక ద్రోణి ఈరోజు ఏర్పడినట్లు ఒక ప్రకటనలో పేర్కొంది.

**ఉరుములు, మెరుపులతో వర్షం :** ఆదివారం నైరుతి బంగాళాఖాతం ప్రాంతంలోని తీవ్ర అల్పపీడన ప్రాంతం నుంచి మధ్య తమిళనాడు అంతర్గత కర్ణాటక మీదుగా మహారాష్ట్ర వరకు కొనసాగిన ద్రోణి ఈ రోజు బలహీన పడినట్లు తెలిపింది.

ఇవాళ ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

**రేపు ఈ జిల్లాల వారు జాగ్రత్త :** రేపు ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, సంగారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు ప్రకటించింది.

# తిరుమల లడ్డూ వివాదం.. ఏపీ ప్రభుత్వానికి సుప్రీంలో భారీ ఊరట

- ఏకసభ్య కమిషన్ ఏర్పాటును సవాలు చేసిన సుబ్రహ్మణ్యస్వామి పిటిషన్ కొట్టివేత
- కమిటీ విచారణ కొనసాగించవచ్చని స్పష్టం చేసిన సుప్రీం ధర్మాసనం
- సిట్, కమిటీ దర్యాప్తులు వేర్వేరని, ఒకదానిపై ఒకటి ప్రభావం చూపవని వెల్లడి
- రిటైర్డ్ ఐఏఎస్ దినేశ్‌కుమార్ కమిటీ నివేదికకు మార్గం సుగమం

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడకం ఆరోపణలకు సంబంధించిన వివాదంలో ఏపీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో పెద్ద ఊరట లభించింది. ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ విచారణను కొనసాగించవచ్చని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ కమిషన్ నియామకాన్ని సవాలు చేస్తూ మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేస్తూ ఇవాళ కీలక తీర్పు వెలువరించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. తిరుమల నెయ్యి వ్యవహారంపై ఇప్పటికే సుప్రీంకోర్టు ఆదేశాలతో సీబీఐ సిట్ దర్యాప్తు చేస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం సమాంతరంగా మరో కమిటీని ఎలా ఏర్పాటు చేస్తుందని సుబ్రహ్మణ్యస్వామి తన పిటిషన్‌లో అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ పిటిషన్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు సీఎం చంద్రబాబు, టీటీడీ, సీబీఐని ప్రతివాదులుగా చేర్చారు.

స్వామి వాదనలను తోసిపుచ్చిన ధర్మాసనం.. ఒక దర్యాప్తు సంస్థ విచారణ మరో కమిటీపై ప్రభావం చూపదని స్పష్టం చేసింది. "రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిటీ పరిపాలనాపరమైన లోపాలను గుర్తించేందుకు ఏర్పాటు చేయబడింది. ఇది సీబీఐ దర్యాప్తును ప్రభావితం చేస్తుందని మేము భావించడం లేదు. చట్ట ప్రకారం సిట్, ఏకసభ్య కమిటీ తమ తమ విధులను నిర్వర్తించవచ్చు" అని ధర్మాసనం పేర్కొంది. ఈ రెండు విచారణలు వేర్వేరని, ఒకదాని పరిధిలోకి మరొకటి రాదని (ఓవర్‌లాపింగ్ కాదని) తేల్చి చెప్పింది.దతిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం కోసం నెయ్యి కొనుగోలు టెండర్లు, నిబంధనల సడలింపులో లోపాలు జరిగాయని సీబీఐ సిట్ తన నివేదికలో ప్రభుత్వానికి వెల్లడించింది. దీనికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కూడా సూచించింది. ఈ సిట్ నివేదిక ఆధారంగా ఎవరిపై, ఎలాంటి చర్యలు తీసుకోవాలో సిఫార్సు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఐఏఎస్ అధికారి దినేశ్‌కుమార్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేసింది. 45 రోజుల్లోగా నివేదిక సమర్పించాలని ఈ కమిటీని ఆదేశించింది.

తాజాగా సుప్రీంకోర్టు కూడా గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో దినేశ్‌కుమార్ కమిటీ తన విచారణను ముందుకు తీసుకెళ్లేందుకు మార్గం సుగమమైంది. ఈ కమిటీ నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకోనుంది.

### ఆ విషయంలో బీఆర్ఎస్ ఫెయిల్ అయింది..

# జెడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాం

- జోగులాంబ గద్వాల జిల్లాలో రైతు సంఘర్షణ సభలో పాల్గొన్న కవిత
- భవిష్యత్తులో జోగులాంబ జిల్లా నుంచే కార్యక్రమాలు చేపడతామని హామీ
- నడిగడ్డను బీఆర్ఎస్ మోసం చేసిందన్న కవిత



బీఆర్ఎస్ పూర్తిగా ఫెయిల్ అయిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. జోగులాంబ గద్వాల జిల్లాలో జరిగిన 'రైతు సంఘర్షణ' సభలో ఆమె మాట్లాడుతూ, తనకు జోగులాంబ అమ్మవారు సెంటిమెంట్ అని తెలిపారు. తెలంగాణ ఉద్యమం సమయంలో ఏ కార్యక్రమం మొదలైనా ఉత్తర తెలంగాణలోని కరీంనగర్ జిల్లా నుంచి ఎక్కువగా ప్రారంభమయ్యేదని అన్నారు. కానీ భవిష్యత్తులో మనం ఏర్పాటు చేయబోయే పార్టీ మొదలు అన్నీ జోగులాంబ గద్వాల జిల్లా నుంచి ప్రారంభం చేయాలని నిర్ణయించుకున్నానని అన్నారు. ఇక్కడి నడిగడ్డ ప్రజలు నిజాయతీపరులని, అలాగే ఈ గడ్డపై నుంచి ఏ కార్యక్రమం ప్రారంభించినా జోగులాంబ అమ్మవారి ఆశీస్సులు ఉంటాయని భావిస్తున్నానని అన్నారు. పరిశ్రమలకు కరెంట్ ఇస్తున్నారు కానీ కష్టపడి పనిచేసే రైతులకు ఇవ్వడం లేదని విమర్శించారు.

జోగులాంబ అమ్మవారి దయతో గద్వాల జిల్లా నుంచే తెలంగాణ జాగృతి జైత్రయాత్ర ప్రారంభమైందని అన్నారు. వడ్డేపల్లి మున్సిపాలిటీని తాము గెలుచుకున్నామని వెల్లడించారు. కానీ వడ్డేపల్లిలో తాము గెలిచిన తర్వాత తమ వారిని అధికార పార్టీ వారు దగ్గరకు తీసుకున్నారని మండిపడ్డారు. అసలు గద్వాల ఎమ్మెల్యే ఏ పార్టీలో ఉన్నారో చెప్పాలని సవాల్ చేశారు. ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని వారు ఎమ్మెల్యేగా ఉన్నారని మండిపడ్డారు.

సమాధానం చెప్పకుంటే ఎమ్మెల్యే రాజీనామా చేయాలని సవాల్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ తనను సస్పెండ్ చేస్తే ఆ మరుక్షణం తాను ఆ పార్టీ నుంచి వచ్చిన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశానని గుర్తు చేశారు. రాజకీయాల్లో నీతి, నిజాయతీ, ధైర్యం ఉండాలని వ్యాఖ్యానించారు. మన ప్రాంతం నుంచే నీళ్లు పోతున్నాయి కానీ మనకు మాత్రం అందడం లేదని అన్నారు.

నడిగడ్డ ప్రాంతానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా చేసిందేమీ లేదని అన్నారు. ప్రభుత్వంలో ఎవరున్నా ఇచ్చిన హామీలు నెరవేర్చేలా ప్రభుత్వాలతో పని చేయించడం కోసమే కొత్త పార్టీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ఎవరు ఏమిచ్చినా తీసుకోవాలని, కానీ పని చేసేవారికి ఓటు వేయాలని సూచించారు.

త్వరలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు వస్తున్నాయని, అప్పుడు డబ్బులు ఇచ్చినా తీసుకోవాలని, కానీ మీకోసం కొట్లాడే జాగృతి అభ్యర్థులకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఆడబిడ్డలకు నెలకు రూ.2,500, తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ ఎన్నికలకు ముందు చెప్పిందని గుర్తు చేశారు. కానీ ఈ హామీలు ఇప్పటి వరకు నెరవేర్చలేదని అన్నారు.

### తన పేరుతో సంస్థల ఏర్పాటుపై

# స్పందించిన కేటీఆర్

తన పేరుతో కొంతమంది సంస్థలను ఏర్పాటు చేసినట్లు వచ్చిన వార్తలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. తెలంగాణలో 'కేటీఆర్ సేవా సమితి', 'కేటీఆర్ సేన' పేరుతో కొన్ని సంస్థలు కార్యకలాపాలు చేపడుతుండటంపై ఆయన స్పందించారు. తన పేరుతో ఎలాంటి సంస్థల నిర్వహణకు అనుమతి లేదని వెల్లడించారు. అలాంటి వాటిని ఎట్టి పరిస్థితుల్లో ప్రోత్సహించేది లేదని స్పష్టం చేశారు. తన పేరుతో కార్యకలాపాలు నిర్వహించే సంస్థలకు ఎలాంటి గుర్తింపు, అనుమతి లేదనే విషయం అందరూ గుర్తించాలని అన్నారు. ఎవరైనా పనిచేయాలనుకుంటే కచ్చితంగా బీఆర్ఎస్ పార్టీ పరిధిలోనే చేయాలని కేటీఆర్ స్పష్టం చేశారు. తన పేరుతో పలు సంస్థల ద్వారా చేస్తున్న కార్యక్రమాలను నిలిపివేయాలని, తనపై అభిమానం ఉన్నవాళ్లు బీఆర్ఎస్ పార్టీతో కలిసి పనిచేయాలని సూచించారు.

### రాజమండ్రి కల్తీ పాల ఘటనపై

# సీఎం చంద్రబాబు సీరియస్

రాజమహేంద్రవరంలో కల్తీ పాలు తాగి నలుగురు మృతి చెందడం, మరికొందరు తీవ్ర అస్వస్థతకు గురైన ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, నివేదిక సమర్పించాలని స్పష్టం చేశారు.

రాజమండ్రిలోని చౌడేశ్వరి నగర్, స్వరూప్ నగర్, లాలాచెరువు ప్రాంతాల్లో కల్తీ పాలు సేవించడం వల్లే ఈ విషాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఇప్పటివరకు నలుగురు మరణించగా, 13 మందికి పైగా ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. బాధితుల్లో చాలామంది కిడ్నీలు పూర్తిగా పనిచేయకపోవడంతో (అనూరియా) బాధపడుతున్నట్లు వైద్యులు ప్రాథమికంగా గుర్తించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, పాలు సరఫరా చేసిన కొరుకొండ మండలానికి చెందిన గణేష్ అనే విక్రేతను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అధికారులు ప్రభావిత ప్రాంతాల్లోని సుమారు 106 కుటుంబాలపై సర్వే చేపట్టారు. 75 మంది నుంచి రక్త, మూత్ర నమూనాలతో పాటు, పాల శాంపిల్లను సేకరించి పరీక్షల కోసం విశాఖపట్నం ల్యాబ్‌కు పంపారు. ఈ ల్యాబ్ నివేదికలు వచ్చిన తర్వాత బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.రాజమండ్రిలో కల్తీ పాల కారణంగా నలుగురు మృతి చెందిన ఘటనపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరపనున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఇవాళ శాసనసభలో ఈ విషయంపై ప్రకటన చేశారు.

ఈ దుర్ఘటనలో మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఒక్కో కుటుంబానికి రూ. 10 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఘటనకు సంబంధించి నరసాపురంలోని వరలక్ష్మి డెయిరీ నుంచి పాలు సరఫరా అయినట్లు సీఎం సభకు వివరించారు. ఇప్పటికే పాల నమూనాలను సేకరించి, పరీక్షల నిమిత్తం హైదరాబాద్‌లోని ల్యాబ్‌కు పంపినట్లు తెలిపారు. ల్యాబ్ నివేదికలో పాలలో కల్తీ జరిగినట్లు తేలితే, అందుకు బాధ్యులైన వారిని ఎట్టిపరిస్థితుల్లోనూ క్షమించేది లేదని చంద్రబాబు హెచ్చరించారు.

మరోవైపు ఈ ఘటనపై రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కూడా అసెంబ్లీలో ప్రకటన చేశారు. మొత్తం 12 మంది అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చేరగా, వారిలో నలుగురు మరణించారని తెలిపారు. ప్రస్తుతం 8 మంది చికిత్స పొందుతున్నారని, వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని, వారికి వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వ దర్యాప్తులో పూర్తి వాస్తవాలు వెలుగులోకి వస్తాయని భావిస్తున్నారు.

# డీజీపీ గారూ... అవి ఫేక్ న్యూస్ క్లిప్పింగ్స్

బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తనపై సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారంపై తీవ్రంగా స్పందించారు. "పోలీసుల అంతు చూసేదాకా వదలబోము" అంటూ తన పేరిట ఓ ఫేక్ వీడియో క్లిప్ సర్క్యులేట్ అవుతుండటంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలో నిందితులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ అండదండలు ఉన్నాయా? అని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఈ మేరకు తెలంగాణ డీజీపీని ట్యాగ్ చేస్తూ హరీశ్ రావు సోమవారం ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశారు.

"తెలంగాణ డీజీపీ, పోలీసులను, ప్రజలను రెచ్చగొట్టి, తప్పుదోవ పట్టించేందుకు ఉద్దేశపూర్వకంగా కొన్ని ఫేక్ న్యూస్ క్లిప్పులను ప్రచారంలోకి వదులుతున్నారు. ఇది నేరుగా సంస్థాగత విశ్వసనీయతపై చేస్తున్న దాడి. ఈ విషయంలో తెలంగాణ పోలీసులు తక్షణమే చర్యలు తీసుకుంటారా? లేదంటే ఇలాంటి తప్పుడు సమాచారాన్ని ఇలాగే అడ్డుఅదుపు లేకుండా వదిలేస్తారా? ముఖ్యమంత్రి, హోంమంత్రి రేవంత్ రెడ్డి గారి కింద ఈ దుష్ప్రచారం చేస్తున్న వారికి రాజకీయ అండదండలు ఉన్నందువల్లే మీరు ఇలా ఎంపిక చేసుకుని మరీ మౌనంగా ఉంటున్నారా? పోలీసు శాఖ గురించి ఫేక్ న్యూస్ వ్యాప్తి చేస్తున్న వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నాం" అంటూ హరీశ్ రావు ట్వీట్ చేశారు.

### పెళ్లి పీటల వరకు వెళ్లేదాకా నమ్మకండి:

# యువతులకు సజ్జనార్ హెచ్చరిక



పెళ్లి పేరుతో జరుగుతున్న కొత్త తరహా మోసాలు ఇప్పుడు తీవ్ర కలకలం రేపుతున్నాయి. కేవలం ప్రేమ వ్యవహారాల్లోనే కాకుండా, పెద్దలు కుదిర్చిన సంబంధాల్లో కూడా యువతులు మోసపోతుండటంపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ కీలక హెచ్చరికలు జారీ చేశారు. నిశ్చితార్థం అయిన తర్వాత కూడా యువతులు అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. ప్రస్తుతం మోసగాళ్లు తమ పంథాను మార్చుకున్నారని, ముందుగా సంప్రదాయబద్ధంగా పెళ్లి చూపులు, నిశ్చితార్థం జరిపించుకుని... ఆ తర్వాత పెళ్లి ఖాయమైంది కదా అనే చనువును ఆసరాగా చేసుకుని యువతులతో సన్నిహితంగా మెలగడం, మాయమాటలతో వారిని ఎమోషనల్ బ్లాక్‌మెయిల్ చేస్తూ శారీరకంగా లోబరుచుకోవడం వంటి ఘటనలు వెలుగులోకి వస్తున్నాయని సజ్జనార్ తెలిపారు. తీరా పెళ్లి సమయం దగ్గర పడ్డాక, తమ అసలు రంగును బయటపెడుతూ... అదనపు కట్నం కావాలని, లేదంటే పెళ్లి రద్దు చేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు తన ట్వీట్‌లో పేర్కొన్నారు. అయితే, సమాజంలో పరువు పోతుందనే భయంతో చాలా మంది బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెనకాడుతున్నారు.

బాధితుల మౌనాన్ని ఆసరాగా చేసుకుని ఈ కేటుగాళ్లు మరింతగా రెచ్చిపోతున్నారని షీ టీమ్స్ స్పష్టం చేస్తున్నాయని తెలిపారు. నిశ్చితార్థం అయినంత మాత్రాన గుడ్డిగా నమ్మకుండా, అబ్బాయి ప్రవర్తన, అతని స్నేహితులు, అతని అలవాట్లపై ముందే ఆరా తీయాలని సూచించారు.

ముఖ్యంగా పెళ్లికి ముందే శారీరక సంబంధం కోసం ఒత్తిడి చేస్తే, అది కచ్చితంగా ప్రమాద సంకేతమని గ్రహించాలని హెచ్చరించారు.

ఇలాంటి మోసగాళ్ల చేతిలో చిక్కుకున్న వారు భయపడకుండా ముందుకు రావాలని, బాధితుల వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని ఆయన భరోసానిచ్చారు. ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే హైదరాబాద్ షీ టీమ్స్ వాట్సాప్ నంబర్ 9490616555 కు గానీ, లేదా అత్యవసరంగా డయల్ 100కు గానీ సమాచారం అందించాలని సూచించారు.

# రాజకీయాలకు అతీతంగా నూతన మున్సిపాలిటీ అభివృద్ధి తమను నమ్మి ఓటేసిన ప్రజలకు జవాబుదారీగా పనిచేయాలి...

**ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాజకీయాలను పక్కన పెట్టి అభివృద్ధిని పరుగులు పెట్టాలి**

**- మున్సిపాలిటీ చైర్మన్ సిహేచ్. కుమార్ గౌడ్**







**సమస్త ప్రక్షాళనం – గుమ్మడిదల**
మున్సిపాలిటీ పరిధిలోని గ్రామలల్లో రాజకీయానికి అతీతంగా అభివృద్ధి పనులను పరుగులు ఎత్తించాలని మునిసిపల్ చైర్మన్ సిహేచ్ కుమార్ గౌడ్ అన్నారు . సోమవారం రోజునా నూతన మునిసిపల్ కౌన్సిలర్ ల బాధ్యతల స్వీకారనోత్సవా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి , ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజి రెడ్డి లు హాజరు అయ్యి ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయలు పార్టీ లను పక్కన పెట్టి నూతన మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ప్రభుత్వ అధికారుల సంపూర్ణ సహకారం తో వారి వారి వార్డ్ ల సమస్యల శాశ్వత పరిష్కార దిశగా అడుగులు వేయాలని సూచించారు . వార్డ్ కౌన్సిలర్ లు వారి వారి వార్డులల్లో పర్యటించి అత్యవసర సమస్యలను పరిష్కరించడానికి వార్డ్ కౌన్సిలర్ లకు ఒకొక్కరికి 5 లక్షలు ఇవ్వాలని వైస్-చైర్మన్ చీమ్ముల సంధ్య గోవర్ధన్ రెడ్డి ప్రపోసల్ మేరకు చైర్మన్ సిహేచ్ కుమార్ గౌడ్ ఆమోదం తెలిపినట్లు సూచించారు .

దోమదుగు గ్రామంలో త్రాగు నీరు విషయం లో కౌన్సిలర్ అభిషేట్టి రాజశేఖర్ , నర్సంపల్లి రాజి రెడ్డి అభ్యర్ధన మేరకు వార్డ్ పరిధిలోని తెలంగాణ క్రీడా ప్రాంగణం వద్ద ఉన్న బోరు నుండి 4ఇంచుల వాటర్ పైప్ లైన్ వేయించాలని దానితో పాటు నల్లకుంట ఎర్రకుంట గా మారిన విషయాన్నీ సభ దృష్టికి తీసుకోరావడంతో సంబంధిత అధికారుల సహకారంతో పరిష్కార దిశగా చర్యలు చెప్పడతమన్నారు . ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్ మేడిపల్లి మురళి మాట్లాడుతూ అన్నారం గ్రామంలో పల్లె దావఖన పాఠశాలకు ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో ఏర్పాటు చేయాలనీ దానితో పాటు పశు వైద్యశాల అసంపూర్తిగా నిలిచిపోయిందని దాన్ని వెంటనే నిర్మాణం చేపట్టే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సిహేచ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్య అతిథులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చెప్పినట్లు రాజకీయాలకు అతీతంగా నూతన మున్సిపాలిటీ అభివృద్ధి చేసుకోవాలని దీనికి ప్రభుత్వ అధికారులు మున్సిపల్ కౌన్సిలర్లకు పూర్తి సహకారాన్ని అందించాలని కోరారు . ముఖ్యంగా ప్రధాన సమస్యలను దశల వారీగా పని చేసుకోవాలని సూచించారు . ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్స్ పద్మ వెంకట్రాంరెడ్డి, గోకర్ నిర్మల, తుపాకుల రాధికా రాజు, కిషన్, యంజాల సంజీవ్ రెడ్డి, మద్ది సోని శేఖర్ రెడ్డి, షేక్ గౌసియా , ఆకుల మాధవి సత్యనారాయణ, యమ్ నరేందర్ రెడ్డి, కత్తుల రమేష్, పొన్నాల ప్రమీల, సద్ది జైపాల్ రెడ్డి, సురభి కుమార్ గౌడ్, బ్యాగారి వరలక్ష్మి, గిద్దె విజయలక్ష్మి, శ్రీచూర్ణం చక్రపాణి, సప్పటి స్వప్న మునిసిపల్ కమీషనర్ దశరథ్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు .

# రాహుల్ గాంధీ ప్రధాని అవ్వడమే దేశ సమస్యలకు పరిష్కారం - భట్టి విక్రమార్క.








**సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా. ఫిబ్రవరి 23/**
వికారాబాద్ : తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల శిక్షణ శిబిరంలో మాట్లాడుతూ, రాహుల్ గాంధీ ప్రధాని అవ్వడమే దేశంలోని లోతైన సమస్యలకు పరిష్కారం అని అన్నారు. రాహుల్ గాంధీని ప్రధాని చేసేవరకు నిరంతరం కృషి చేయాలని, రెండు రాష్ట్రాల్లో ఎంపీ సీట్లు గెలిచేందుకు ప్రయత్నించాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులకు ఆయన సూచించారు. "కుల సమస్యలు, రిజర్వేషన్లు - కాంగ్రెస్ కార్యకర్తలు కుల వివక్షను ఎలా తొలగించాలి" అనే అంశంపై భట్టి విక్రమార్క మల్లు ప్రసంగించారు. దేశంలో ఎక్కడ అంటరానితనం లేదా వివక్షత వస్తే, రాహుల్ గాంధీ వ్యక్తిగతంగా ఆ ప్రదేశాన్ని సందర్శిస్తారని ఆయన అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఘటనను ఉదహరిస్తూ, కుల వివక్షకు గురైై రోహిత్ వేముల ఆత్మహత్య చేసుకున్నప్పుడు, రాహుల్ గాంధీ స్వయంగా విశ్వవిద్యాలయానికి వెళ్లి విద్యార్థులతో మాట్లాడి ఉద్యమానికి మద్దతు తెలిపారని చెప్పారు. అంటరానితనాన్ని రాజకీయం చేయకుండా సామాజిక సమస్యగా పరిష్కరించాలని రాహుల్ గాంధీ భావించారని, అందుకే ఆయన పార్టీ కార్యకర్తలు క్యాంపస్‌లోకి వెళ్లకుండా అడ్డుకున్నారని తెలిపారు. రోహిత్ వేముల పేరుతో కర్నాటక, తెలంగాణ రాష్ట్రాల్లో చట్టం తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

రాహుల్ గాంధీ ఎన్నికలకు ముందు వస్తు, సంపద, వనరుల సమాన పంపిణీ చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చాక ప్రజా ప్రభుత్వం అదే పంథాలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని భట్టి విక్రమార్క తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మొదటిసారిగా 50 రోజుల్లో కుల గణన పూర్తి చేసి శాసనసభలో ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదం పొందారని చెప్పారు.

భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చి, ఆర్థిక, సామాజిక, రాజకీయ సమానత్వం సాధించేందుకు విప్లవాత్మక చట్టాలు చేసిన కాంగ్రెస్ పార్టీని తుడిచిపెట్టేందుకు బీజేపీ కుట్ర పన్నుతోందని భట్టి విక్రమార్క ఆరోపించారు. సామాజిక సమస్యల పరిష్కారానికి కృషి చేసిన పార్టీని బలహీనపరచేందుకు బీజేపీ "కాంగ్రెస్ రహిత భారత్" అని మాట్లాడుతోందని, రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తోందని ఆయన అన్నారు. సమాజాన్ని సామాజికంగా, ఆర్థికంగా విభజించి ఉంచాలని కొన్ని రాజకీయ శక్తులు కోరుకుంటున్నాయని ఆయన పేర్కొన్నారు.

భారతదేశంలో కులం ఇప్పటికీ వాస్తవమని, తాను కూడా కుల వివక్షను ఎదుర్కొన్నానని, అయినా అది తన పురోగతికి అడ్డు రాకుండా ధైర్యంగా ముందుకు సాగానని భట్టి విక్రమార్క చెప్పారు. అంటరానితనం, బాల్య వివాహాలు, విధవరల పునర్వివాహాలపై పరిమితుల వంటి సామాజిక దురాచారాల నిర్మూలనకు కాంగ్రెస్ పార్టీ దశాబ్దాలుగా కృషి చేస్తోందని ఆయన అన్నారు. స్వాతంత్ర్యోద్యమంతో పాటే, కాంగ్రెస్ సామాజిక సంస్కరణలకు కూడా కృషి చేసిందని తెలిపారు. కాకినాడలో జరిగిన అలీఇండియా కాంగ్రెస్ కమిటీ సమావేశంలో టీకే మాధవన్ అంటరానితన నిర్మూలన, అన్ని కులాలకు దేవాలయ ప్రవేశం కల్పించాలంటూ తీర్మానం ప్రవేశపెట్టారని ఆయన గుర్తు చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేతృత్వంలో కేరళలో వైకోమ్ సత్యాగ్రహం, మహారాష్ట్రలో చవ్దార్ (మహద్) సత్యాగ్రహం వంటి ఉద్యమాలకు కాంగ్రెస్ మద్దతు తెలిపిందని చెప్పారు. మహాత్మాగాంధీ నేతృత్వంలో హరిజనోద్ధరణకు పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు చేపట్టి, దళితులకు దేవాలయ ప్రవేశం, పారిశుద్ధ్యం కల్పించి, అంటరానితనం నిర్మూలనకు దేశవ్యాప్తంగా చైతన్యం తెచ్చారని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలోని ఆర్టికల 17 ద్వారా అంటరానితనాన్ని రద్దు చేశారని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం, ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక అమలు కాంగ్రెస్ ప్రభుత్వాల్లోనే జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు చేపట్టిన భూ సంస్కరణలు, బ్యాంకుల జాతీయకరణ సామాజికంగా, ఆర్థికంగా వెనకబడిన వర్గాలకు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించి, సామాజిక వివక్షను ఎదుర్కొనే శక్తిని కల్పించాయని ఆయన పేర్కొన్నారు.

ఈ సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, డాక్టర్ వంశీ చందర్ రెడ్డి, ఏఐసీసీ నేతలు విశ్వనాథన్, సావంత్, సచిన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో వికారాబాద్ పోలీసుల ప్రభంజనం, 15 పతకాలు స్వాధీనం,విజేతలను అభినందించిన ఎస్పీ స్నేహ మెహ్రా.






**సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా. ఫిబ్రవరి 23/**ఇటీవల సైబరాబాద్ వేదికగా నిర్వహించిన '4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ గేమ్స్ & స్పోర్ట్స్ మీట్-2026' లో చార్మినార్ జోన్ తరపున పాల్గొని, అద్భుత ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన జిల్లా పోలీస్ అధికారులను మరియు సిబ్బందిని వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపిఎస్ సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. ఈ క్రీడా పోటీల్లో వికారాబాద్ జిల్లాకు చెందిన క్రీడాకారులు వివిధ క్రీడా విభాగాల్లో పాల్గొని మొత్తం 15 పతకాలను (1 గోల్డ్, 7 సిల్వర్, 7 బ్రాంజ్) సాధించి జిల్లా ప్రతిష్టను రాష్ట్ర స్థాయిలో చాటారు.ముఖ్యంగా, అథ్లెటిక్స్ విభాగంలో కె. స్వాతి హైజంప్‌లో బంగారు పతకం సాధించి జిల్లాకు గర్వకారణంగా నిలిచారు. వెండి పతకాలు సాధించిన వారిలో బాడ్మింటన్ డబుల్స్‌లోఎఎతీఎ సిఐపి నవీన్ కుమార్, వెయిట్ లిఫ్టింగ్ (60ఖస్త్ర)లో కె. స్వాతి, ఆర్మ్ రెస్లింగ్ (100ఖస్త్ర)లో బి. నర్సింహులు, ఆర్మ్ రెస్లింగ్ (85ఖస్త్ర)లో మహేందర్, ఆర్మ్ రెస్లింగ్ (60ఖస్త్ర) మరియు టేక్వాండో (60ఖస్త్ర) విభాగాల్లో శ్రీనివాస్, బాక్సింగ్ (65ఖస్త్ర)లో రెహమతుల్లాలు ఉన్నారు. అలాగే, కాంస్య పతక విజేతలలో ఆర్మ్ రెస్లింగ్ (65ఖస్త్ర)లో బి. కావ్య, ఆర్మ్ రెస్లింగ్ (55ఖస్త్ర)లో స్వాతి, వాటర్ స్పోర్ట్స్ (కనోయింగ్ 200 మీటర్లు)లో మన్సూర్, స్విమ్మింగ్ (100 మీటర్లు)లో రవీందర్, హ్యామర్ త్రోలో జై ఆనంద్, బాక్సింగ్ (70ఖస్త్ర)లో ప్రకాష్ మరియు మహిళల ఖో-ఖో జట్టు (3వ స్థానం) నిలిచారు.

ఈ సందర్భంగా విజేతలను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ "నిరంతరం శాంతిభద్రతల పరిరక్షణలో బిజీగా ఉంటూ, విధి నిర్వహణలో ఎంతో ఒత్తిడి ఎదుర్కొంటున్నప్పటికీ, క్రీడల పట్ల మక్కువతో సమయం కేటాయించి పతకాలు సాధించడం నిజంగా గర్వకారణం. ఒక పోలీస్ అధికారికి వృత్తిపరమైన నైపుణ్యంతో పాటు శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం చాలా ముఖ్యం. క్రీడలు ఈ రెండింటిని పెంపొందించడమే కాకుండా మనలో టీమ్ వర్క్ (జట్టు స్ఫూర్తి) మరియు క్రమశిక్షణను నింపుతాయి. గెలుపోటముల కంటే క్రీడల్లో పాల్గొనడం, మన ప్రతిభను నిరూపించుకోవడం ముఖ్యం. ఈ గెలుపు కేవలం మీకు మాత్రమే కాదు, చార్మినార్ జోన్ మరియు వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖ మొత్తానికి గర్వకారణం" అని, మీరు సాధించిన ఈ పతకాలు తోటి సిబ్బందికి పెద్ద స్ఫూర్తినిస్తాయి. భవిష్యత్తులో కూడా క్రీడాకారులకు జిల్లా పోలీస్ శాఖ తరపున పూర్తి సహకారం ఉంటుందని, జాతీయ స్థాయిలో కూడా మన జిల్లా పేరు మారుమోగేలా మీరు కృషి చేయాలని" ఆకాంక్షించారు. ఈ అభినందన కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ ఆర్. ఐ డేవిడ్ విజయ్ కుమార్,డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్ లు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.

## మున్సిపల్ కార్మికులు వికారాబాద్ పట్టణ పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వండి :

**వికారాబాద్ మున్సిపల్ ఛైర్పర్సన్ గడ్డం శ్రీ అనన్య.**





**సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 23/**వికారాబాద్ : సోమవారం ఉదయం వికారాబాద్ స్థానిక బిజెఆర్ చౌరస్తా వద్ద శానిటేషన్ విధుల్లో ఉన్నటువంటి కార్మికులను కలిసి పనులను పరిశీలించిన వికారాబాద్ మున్సిపల్ చైర్మన్ గడ్డం అనన్య ఈ సందర్భంగా వికారాబాద్ పట్టణం శుభ్రంగా ఉంచే బాధ్యత కార్మికులపైన ఉందని అదేవిదంగా వారికి సంబందించిన మౌలిక సదుపాయాలు సమాకూర్చే విదంగా అధికారులకు ఆదేశాలు ఇస్తామనీ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి విధులకు సక్రమంగా హాజరు కావాలని వికారాబాద్ మున్సిపల్ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని తెలిపారు.

# వారాంతపు సంతకు ప్రత్యామ్నయ ఏర్పాట్లు...

**ట్రాఫిక్ నియంత్రణ కోసం స్వచ్ఛందంగా ముందుకు కదిలిన దేవేందర్ నగర్ జేఏసీ నాయకులు....**





**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 23,సమస్త ప్రక్షాళనం ప్రతినిధి** : గాజులరామారం సర్కిల్ మహదేవపురం డివిజన్ దేవేందర్ నగర్ లో సోమవారం, శుక్రవారం రోజుల్లో జరిగే వారాంతపు సంత వల్ల సాయంత్రం వేళలో దేవేందర్ నగర్ చౌరస్తా నుండి రావినారాయణరెడ్డి నగర్ చౌరస్తా వరకు ట్రాఫిక్ జామ్ సమస్య ఏర్పడుతుంది. దీంతో అటువైపుగా రాకపోకలు సాగించే వాహనదారులు, ప్రయాణికులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్యను గుర్తించిన దేవేందర్ నగర్ జేఏసీ నాయకులు సోమవారం మధ్యాహ్నం మూడు గంటల నుండి సంతకు విచ్చేస్తున్న వ్యాపారులకు జేఏసి నాయకులు రోడ్డుపై ఏర్పాటు చేసే సంతవల్ల ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యను వివరిస్తూ,నచ్చజెపుతూ రోడ్డుకు ఇరువైపులా ఎలాంటి సంత జరపవద్దని స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందున్న అంతర్గత రోడ్లలో సంతను ఏర్పాటుచేసుకోవాలని సూచించారు. దీంతో సానుకూలంగా స్పందించిన వ్యాపారులు రోడ్డుపై ట్రాఫిక్ జామ్ సమస్య ఏర్పడకుండా సంతను అంతర్గత రోడ్లలో ఏర్పాటు చేశారు. దీంతో జేఏసీ నాయకుల పనితీరుపై వాహనదారులు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు పీట్ల మల్లేష్, గౌరవాధ్యక్షులు పటేల్ గారి గోపాల్ గౌడ్, ప్రధాన కార్యదర్శి విట్టల్, మీడియా సెల్ కన్వీనర్ సుగ్రీవుడు ముదిరాజ్ , నాయకులు కూచిపూడి భాస్కర్, అంబాదాస్, మహిళా అధ్యక్షురాలు పూలమ్మ, ఉపాధ్యక్షురాలు సంధ్యారెడ్డి, మంజుల పాల్గొన్నారు.

## పులుమామిడి పాఠశాలలో మానవ అక్రమ రవాణాపై అవగాహన సదస్సు

సమస్త ప్రక్షాళనం - వికారాబాద్ జిల్లా / నవాబుపేట్, ఫిబ్రవరి 23 :

వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు నవాబుపేట మండలం పులుమామిడి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మానవ అక్రమ రవాణాపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏహెచ్‌టీయూ బృందం హెడ్ కానిస్టేబుల్ దూదేకుల అలీముద్దీన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రస్తుత సమాజంలో పొంచి ఉన్న మానవ అక్రమ రవాణా ముఠాలు మరియు సైబర్ నేరాల పట్ల విద్యార్థులు ఎంతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని హెచ్చరిస్తూ, విద్యార్థులంతా చదువుపైనే తమ దృష్టిని కేంద్రీకరించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని పిలుపునిచ్చారు. చుట్టుపక్కల ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా లేదా ఆపద సమయాల్లో ఉన్నా వెంటనే డయల్ 100 లేదా 1098 నంబర్లకు సమాచారం అందించి పోలీసుల సహకారం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# ఆడబిడ్డల ఆరోగ్యంపై ఆపన్న హస్తం

**229 మంది విద్యార్థినులకు ఉచిత మెడికల్ కిట్ల పంపిణీ**

**పేదల పెన్నిధి.. సేవా ధృవతార రత్నమొల్ల రవీందర్ రెడ్డి (ఆర్.ఆర్.ఆర్) ఉదారత**





సమస్త ప్రక్షాళనం - వికారాబాద్ జిల్లా / నవాబుపేట్, ఫిబ్రవరి 23:సమాజ సేవయే శ్వాసగా, పేదల కష్టాలను తీర్చడమే ధ్యేయంగా అడుగులు వేస్తున్న ప్రముఖ సామాజిక కార్యకర్త, పులుమామిడి ముద్దుబిడ్డ రత్నమొల్ల రవీందర్ రెడ్డి (ఆర్.ఆర్.ఆర్) గారు మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. నవాబ్‌పేట్ మండల కేంద్రంలోని పీఎం శ్రీ కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కే.జి.బి.వి)లో చదువుతున్న 229 మంది నిరుపేద విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఆయన సోమవారం ఉచితంగా మెడికల్ కిట్లను అందజేసి, విద్యార్థినుల పట్ల తనకున్న మమకారాన్ని చాటుకున్నారు.

ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ) అబ్దుల్ రెహమాన్ గారు మాట్లాడుతూ.. రత్నమొల్ల రవీందర్ రెడ్డి గారు కేవలం పేరుకే సామాజిక కార్యకర్త కాదు, ఆయన ఒక సేవా ధృవతార. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ఆడబిడ్డల ఆరోగ్య అవసరాలను గుర్తించి, సొంత నిధులతో ముందుకు రావడం ఆయన గొప్ప సంస్కారానికి నిదర్శనం అని ప్రశంసల వర్షం కురిపించారు. పేద విద్యార్థినుల పట్ల రవీందర్ రెడ్డి గారు చూపుతున్న చొరవ ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని ఆయన కొనియాడారు.

ఘన సన్మానం - వెల్లువెత్తిన కృతజ్ఞతలు : నిరంతరం ప్రజా సేవలో తరిస్తూ, ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచే రత్నమొల్ల రవీందర్ రెడ్డి గారి సేవలను గుర్తిస్తూ ఎంఈఓ అబ్దుల్ రెహమాన్ గారు, ప్రభుత్వ వైద్యులు డాక్టర్ రోహిత్ మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆడబిడ్డల ముఖంలో చిరునవ్వు చూడటమే నా లక్ష్యం అని చాటిచెప్పే రవీందర్ రెడ్డి గారికి విద్యార్థినులు మరియు ఉపాధ్యాయులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, వైద్య బృందం పాల్గొని, రవీందర్ రెడ్డి గారి సామాజిక సేవా ప్రస్థానం ఇలాగే నిరాటంకంగా కొనసాగాలని ఆకాంక్షించారు.







## చౌడాపూర్ మండలంలో బి ఆర్ ఎస్ పార్టీకి బిగ్ షాక్..

## కారు దిగి హస్తం గూటికి చేరిన బి ఆర్ ఎస్

సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 23/పరిగి. చౌడాపూర్ మండలం మక్త వెంకటపూర్ గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది.పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారి సమక్షంలో చౌడాపూర్ మండల అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్ గారి ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన 15 మంది నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వంలో చేస్తున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారి అందరికి పార్టీలో అభివృద్ధి లో న్యాయం చేస్తాను అని అన్నారు.

ఈ కార్యాక్రమం లో గ్రామ సర్పంచ్ కవిత హరినాథ్.సూపీజ చెర్మన్ వాలి బాయ్. జె వెంకట్. రాములు. అనంతరెడ్డి. రామారావు.నూరియా నాయక్.సంతోష్. లాలు.హనుమంతు 😉 రాథోడ్. గుండ్య నాయక్ బి ఆర్ ఎస్ పార్టీ నుంచి చేరినవారు కాట్రవత్ షవా బాయ్ గోవింద్ నాయక్. శంకర్ నాయక్ కాంట్రాక్టర్. మంగ్య నాయక్. రాజు ప్రొపెసర్.నరేష్ నాయక్ . శివ రాథోడ్. సంజు. సంతోష్.డాక్టర్ సంగీత. దేవి బాయి.తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ లో మౌలిక సౌకర్యాలు కల్పిస్తాం : వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్.





వికారాబాద్ :కూరగాయల మార్కెట్ కమిషన్ దారులు వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్ గారిని మార్కెట్ ఆఫీస్ లో కలిసి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ కు సంబందించిన పలు సమస్యలు చైర్మన్ గారి దృష్టికి తీస్కొని రాగ వాటిని తెలంగాణ శాసనసభ సబాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం. ప్రసాద్ కుమార్ సహకారంతో త్వరలో పరిష్కారిస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కమిషన్ దారుల అధ్యక్షులు కిష్టారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మల్లా రెడ్డి, వెంకట్ రెడ్డి, షరీఫ్, గోవర్ధన రెడ్డి,ప్రతాప్ రెడ్డి,సుభాష్ రెడ్డి, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణా రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ను మర్యాద పూర్వకంగా కలిసిన వికారాబాద్ మున్సిపల్ చైర్మన్ గడ్డం అనన్య.




సమస్త ప్రక్షాళనం వికారాబాద్.జిల్లా.ఫిబ్రవరి 23/అనంతగిరి హరితా రిసార్ట్స్ లో జరుగుతున్న డీసీసీ అధ్యక్షుల శిక్షణ శిబిరానికి విచ్చేసిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క గారిని కలిసి పుష్ప గుచ్ఛం అందించి, స్వాగతం పలికిన వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులతో కలిసి తనను కలిసిన గడ్డం అనన్య కు శుభాకాంక్షలు తెలిపిన భట్టి విక్రమార్క తో పాటు తదితరులు పాల్గొన్నారు.

### రవాణా భద్రత - మన కర్తవ్యం -నారాయణ ఖేడ్ ఎస్ఐ శ్రీశైలం




**సమస్త ప్రక్షాళనం :నారాయణ ఖేడ్** రహదారిలో ప్రయాణించే సమయంలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ వెళ్లాలని అదేవిధంగా సేఫ్టీ కోసం హెల్మెట్ మరియు ఇన్సూరెన్స్ ను తప్పకుండా చేయించుకోవాలని నారాయణ ఖేడ్ ఎస్ఐ శ్రీశైలం అన్నారు.. ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నారాయణఖేడ్లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో వారి మాట్లాడుతూ మైనర్ విద్యార్థులు ఎప్పుడు బైకులను నడపద్దని నడపద్దని అలా నడిపిన వారిపై చట్టరీత్యా చర్య తీసుకుంటూ వారి తల్లిదండ్రులు ఇబ్బందులు పడతారని అన్నారు. రవాణా సమయంలో ఏదైనా ప్రమాదం సంభవిస్తే బాధితులను ఆసుపత్రి చేర్చాల్సిన బాధ్యత మనపై ఉంటుందన్నారు . ఈ కార్యక్రమంలో ఎస్సై మొగులయ్య , కానిస్టేబులు తులసి రామ్ పాఠశాల ఉపాధ్యాయులు యాదగిరి రాజశేఖర్ చంద్రశేఖర, ధన్సింగ్ తదితరులు పాల్గొన్నారు

### బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి





సమస్త ప్రక్షాళనం వికారాబాద్ టౌన్ ఫిబ్రవరి 23 బంజారాల ఆరాధ్య దైవం అయినటువంటి శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గారి జయంతి సందర్భంగా స్వచ్ఛభారత్ గార్డెన్ లో జరిగిన పూజలలో పాల్గొన్న వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య వైస్ చైర్మన్ అర్థ సుధాకర్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ కౌన్సిలర్ చిగుర్లపల్లి రమేష్ అడిషనల్ కలెక్టర్ సుధీర్ మరియు వివిధ మండలాల నుంచి వచ్చిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

## ఎన్ ఎస్ యూ ఐ విద్యార్థుల బీఆర్ఎస్‌లో చేరిక..

## పైలెట్ రోహిత్ రెడ్డి సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్న విద్యార్థులు.



సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా. ఫిబ్రవరి 23/తాండూర్.

తాండూర్ :. ఎన్ ఎస్ యూ ఐ నాయకుడు మజర్ ఆధ్వర్యంలో పలువురు విద్యార్థులు ఈరోజు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పైలెట్ రోహిత్ రెడ్డి విద్యార్థులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

యువత భాగస్వామ్యంతో పార్టీలో మరింత ఉత్సాహాన్ని తీసుకొస్తుందని,

పార్టీ బలోపేతానికి విద్యార్థుల పాత్ర కీలకమని పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు.

విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకోవచ్చు పార్టీ పరిష్కారాన్ని కృషి చేయాలి అన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుల పట్లోళ్ల నర్సింలు తో పాటు ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## భార్య ను వేదించిన భర్త.. అత్త కు ఒక సంవత్సర కాలం పాటు జైలు శిక్ష రూ. 11000 జరిమానా.

సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా. ఫిబ్రవరి 23/ వికారాబాద్.భార్య ను వేదించిన భర్త కు ఒక సంవత్సర కాలం పాటు జైలు శిక్షతో పాటు రూ. 11000 రూపాయలు జరిమానా విదిస్తూ పరిగి జుడీష్యల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎన్. శిల్పా సోమవారం తీర్పు వెల్లడించారు. మహిళా పోలీసు స్టేషన్ సిఐ సరోజ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...19.01.2016 లో మేడిపల్లి కలాన్ గ్రామం, పూడూర్ మండలానికి చెందిన అర్షాన్ ఖటోన్ మహిళా పోలీసు స్టేషన్ కు వచ్చి తన భర్త మొయిన్ పాషా, అతని తల్లి రహీమ బేగం ఇద్దరు కలిసి తనను అదనపు వరకట్నం కోసం తనను మానసికముగా శారీరకంగా వేదించి కొట్టి ఇంట్లో నుంచి వెల్లగొట్టినారని ఫిర్యాదు చేయగా, అప్పటి




ఎస్ఐ రేణుకా రెడ్డి, సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు కౌన్సెలింగ్ నిర్వహించిన పిదప కేసు ను నమోదు చేసి

విచారణ జరిపి నేరస్తుల మీద చార్జ్ షీట్ ను ఫైల్ చేసి పరిగి కోర్ట్ నందు సమర్పించగా, పరిగి మెజిస్ట్రేట్ కేసు యొక్క పూర్వపరాలు పరిశీలించిన పిదప నేరస్తుల ఇద్దరికీ ఒక సంవత్సర కాలం పాటు జైలు శిక్షతో పాటు రూ. 11000 రూపాయలు జరిమానా విదిస్తూ తీర్పు వెల్లడించినారు. ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ సమీన బేగం వ్యవహరించారు. ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ రేణుకా రెడ్డి, సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు కేసు నమోదు చేసి సాక్షులను విచారించి నేరస్తులను అరెస్టు చేసి చార్జ్ షీట్ ను ఫైల్ చేయడం జరిగింది. నేరస్తునికి శిక్ష పడేవిధముగా పని చేసిన కోర్ట్ డ్యూటి కానిస్టేబుల్ జి. నరేందర్ రెడ్డి ను మహిళా పోలీసు స్టేషన్ సిఐ బి. సరోజ అబినందించినారు.

# బాధ్యతాయుతంగా ముందుకు సాగండి







- ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండండి

ప్రజా సమస్యలను పరిష్కరించండి

- మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్




**- నూతన కౌన్సిలర్లకు దిశా నిర్దేశం**

గుమ్మడిదల మున్సిపల్ పరిధిలో గెలుపొందిన 22 వార్డు కౌన్సిలర్లు సోమవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ చీముల సంధ్య ఆధ్వర్యంలో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రతి కౌన్సిలర్ బాధ్యత అని సూచించారు. అభివృద్ధి కార్యక్రమాల్లో పారదర్శకత పాటించాలని, ప్రతి వార్డులో తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలు, రహదారుల వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించే విధంగా పనిచేయాలని సూచించారు.మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి కౌన్సిలర్లు సమన్వయంతో పని చేయాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని కోరారు. సమావేశంలో కమిషనర్ దశరథ్, వివిధ శాఖల అధికారులు నూతన కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతులను ఆదుకోండి

**- ఎమ్మెల్యే జిఎంఆర్ కు వినతి**

**- గుమ్మడిదల మండల రైతులు**

మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని ఎమ్మెల్యే జిఎంఆర్ కు గుమ్మడిదల మండలానికి చెందిన రైతులు వినతి చేశారు. సొసైటీ ద్వారా మొక్కజొన్న పంటను విక్రయించి రెండు నెలలు గడిచినా ఇప్పటివరకు తమ ఖాతాల్లో డబ్బులు జమ కాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా గుమ్మడిదల సొసైటీ మాజీ చైర్మన్ నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ నరసింహ రెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు అమ్మగారి సదానంద రెడ్డి మాట్లాడుతూ పంటను అమ్మి రెండు నెలలు పూర్తయినా చెల్లింపులు అందక రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి నెలకొందని తెలిపారు. ముఖ్యంగా కౌలు రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారి అప్పులు తీర్చలేక ఇబ్బందులు



పడుతున్నారని వెల్లడించారు.ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి రైతుల చెల్లింపులు త్వరితగతిన జరిగేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధిస్తానని తెలిపారు.

## మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్సీ అంజిరెడ్డి,మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి





గడ్డపోతారం మున్సిపల్ ఖాజీపల్లిలో సోమవారం నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ మల్లికార్జున స్వామివారి 18వ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి కళ్యాణ మహోత్సవం, జాతర కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించే జాతరలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలని అన్నారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఆకుల మమత నవీన్, గండి స్వప్న కుమార్ యాదవ్, అర్కాల్ సంధ్య సురేష్, నాయకులు మురళి యాదవ్, సమీర్, గణేష్, వరుణ్, బాలు, మహేష్, అశోక్, మాజీ వార్డు మెంబెర్ కురుమ కృష్ణ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**చిన్నారి ప్రాణం తీసిన కుల వివక్ష**

**చావుకు కారణమైన వారిని వెంటనే శిక్షించాలి.**

**వికారాబాద్ జిల్లా రజక సంఘం సోషల్ మీడియా కన్వీనర్ ఆంజనేయులు.**



సమస్త ప్రక్షాళనం వికారాబాద్ జిల్లా. ఫిబ్రవరి 23/ వికారాబాద్ : రజక కులస్తులను కొట్టి పసిపాప చావుకి కారణమైన వాళ్లను శిక్షించాలని వికారాబాద్ జిల్లా రజక సంఘం సోషల్ మీడియా కన్వీనర్ ఆంజనేయులు సోమవారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.

నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో మల్లన్న స్వామి జాతరలో దేవుడిని దర్శనం చేసుకోవడానికి వెళ్లిన రజక కులశీ అయినా చాకలి కులస్తులను మీరు గుడిలోకి రావద్దు అని అక్కడ స్థానికంగా ఉన్నటువంటి స్థానిక సర్పంచ్ తుకారం రెడ్డి మిగతా రెడ్డిలు 8 మంది అందరు కలిసి రజక కులస్తులను ఇష్టం వచ్చినట్టుగా కొట్టడం జరిగింది.అదేవిధంగా ఒక పసి పాపను తన్నడం వలన పసి పాప చనిపోవడం జరిగింది.రజక కులస్తులైన పసిపాప చావుకు కారణమైన దుర్మార్గులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని రజక సంఘం జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఆంజనేయులు ప్రభుత్వం ని డిమాండ్ చేశారు.

## పులుమామిడి పాఠశాలలో మానవ అక్రమ రవాణాపై అవగాహన సదస్సు




సమస్త ప్రక్షాళనం - వికారాబాద్ జిల్లా / నవాబుపేట్, ఫిబ్రవరి 23 :వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు నవాబుపేట మండలం పులుమామిడి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మానవ అక్రమ రవాణాపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏహెచ్‌టీయూ బృందం హెడ్ కానిస్టేబుల్ దూదేకుల అలీముద్దీన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రస్తుత సమాజంలో పొంచి ఉన్న మానవ అక్రమ రవాణా ముఠాలు మరియు సైబర్ నేరాల పట్ల విద్యార్థులు ఎంతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని హెచ్చరిస్తూ, విద్యార్థులంతా చదువుపైనే తమ దృష్టిని కేంద్రీకరించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని పిలుపునిచ్చారు. చుట్టుపక్కల ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా లేదా ఆపద సమయాల్లో ఉన్నా వెంటనే డయల్ 100 లేదా 1098 నంబర్లకు సమాచారం అందించి పోలీసుల సహకారం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎం కప్ లో గీతం విద్యార్థికి మూడు బంగారు పతకాలు

**- పికిల్ బాల్ పోటీలలో ప్రతిభ చాటిన బీ.ఆర్క్ విద్యార్థిని ఆశ్రిత రాజు**

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని బీ.ఆర్క్ తొలి ఏడాది విద్యార్థిని ఆశ్రిత రాజు తెలంగాణ ముఖ్యమంత్రి కప్ 2025-26 పికిల్ బాల్ పోటీలలో ప్రతిభ చాటి మూడు బంగారు పతకాలను గెలుచుకుంది. సీఎం కప్ రెండో ఎడిషన్ తుది దశ పోటీలను ఫిబ్రవరి 20-21 తేదీలలో హైదరాబాదులోని లాల్ బహదూర్ శాస్త్రి స్టేడియంలో నిర్వహించారు. పికిల్ బాల్ ఉమెన్స్ సింగిల్స్, ఉమెన్స్ డబుల్స్, మిక్స్ డ్ డబుల్స్ పోటీలలో ఆశ్రిత నెగ్గి మూడు బంగారు పతకాలను కైవసం చేసుకుంది. ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంటును తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ జనవరి 8 నుంచి ఫిబ్రవరి 26వ తేదీ వరకు నిర్వహిస్తోంది. ఈ ఛాంపియన్ షిప్ లో హ్యాండ్ బాల్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, బిలియర్డ్స్, ఫెన్సింగ్, లాన్ టెన్నిస్, పికిల్ బాల్ వంటి పోటీలను బహుళ-స్థాయి ఫార్మాట్ లో జరుపుతున్నారు. గ్రామ పంచాయతీ స్థాయిలో ప్రారంభమై, తరువాత మండల, పట్టణ స్థానిక సంస్థల రౌండ్లను నిర్వహించారు. చివరిగా హైదరాబాదులో రాష్ట్ర స్థాయి ఫైనల్స్ నిర్వహిస్తున్నారు. ఆశ్రిత రాజు సాధించిన అద్భుతమైన విజయానికి గీతం నాయకత్వం అభినందనలు తెలియజేసింది. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ తదితరులు ఆమె అంకితభావం, క్రమశిక్షణ, క్రీడా నైపుణ్యాలను ప్రశంసించారు. భవిష్యత్తు పోటీలలో కూడా గొప్ప మైలు రాళ్ల కోసం కృషిచేయాలంటూ ఆమెను ప్రోత్సహించారు. గీతం కమ్యూనిటీ ఈ విజయం పట్ల అపారమైన గర్వాన్ని వ్యక్తం చేసింది. ఇటువంటి విజయాలు విద్యా నైపుణ్యంతో పాటు క్రీడా స్ఫూర్తి, జట్టు కృషి, సమగ్ర అభివృద్ధిని పెంపొందించడంలో విశ్వవిద్యాలయం యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తాయని పేర్కొంది.

**బాధిత కుటుంబం పరామర్శ**

**- మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్**

**- సీ.కే.జీ యువసేన ఆర్థిక సహాయం**

-గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు రాంనగర్ కాలనీకి చెందిన బైండ్ల పోచయ్య అనారోగ్యం కారణంగా మృతి చెందారు. ఈ విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న వార్డు కౌన్సిలర్, మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ మృతుడి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబానికి ధైర్యం చెప్పి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం తన వంతుగా సీ.కే.జీ యువసేన ద్వారా ఆర్థిక సాయం అందజేశారు.

**పాటి మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్**

ముత్తంగి డివిజన్ పరిధిలోని పాటి గ్రామంలో సోమవారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం, జాతర కార్యక్రమాల్లో పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించే జాతరలు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలని అన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే జీఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇస్నాపూర్ మున్సిపల్ చైర్మన్ మోటె సుమలత, గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మణ్, మాజీ కార్పొరేటర్ పుష్ప నగేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ స్వప్న శ్రీనివాస్, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**రజక(చాకలి) కుటుంబం పై దాడి ..రెండు నెలల పసికందు మృతి**

నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో ఆలయ ప్రవేశ వివాదంలో రజక (చాకలి)కులానికి చెందిన గణేష్ చంద్రకళ మౌనిక లపై జరిగినదాడిలో రెండు నెలల పసిబిడ్డ మృతి చెందిందని, ఈ ఘటనకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని సంగారెడ్డి జిల్లా రజక సంఘం ప్రధాన కార్యదర్శి గణేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఘటన ఒక వ్యక్తిగత గొడవ కాదు, ఇది మనసమాజంలో ఇంకా బ్రతికే ఉన్న అగ్రకుల అహంకారానికి నిదర్శనం అని అన్నారు .ఈ దాడి చేసిన వారిపై ఉన్నత అధికారులు విచారణ చేపట్టి చట్టరత్యా చర్యలు తీసుకోవాలని మళ్లీ ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు.....

# మోస్ట్ వాంటెడ్ డ్రగ్ మాఫియా డాన్ హతం- మెక్సికోలో చెలరేగిన హింస



### భారతీయులకు అడ్వైజరీ జారీ
### మెక్సికోలో డ్రగ్ మాఫియా డాన్ ఎల్ మంచో హతం- చెలరేగిన హింస- తమ పౌరులకు అడ్వైజరీ జారీ చేసిన భారత్, కెనడా, అమెరికా

మెక్సికో మోస్ట్ వాంటెండ్ డ్రగ్స్ మాఫియా డాన్ ఎల్ మెంచో మిలిటరీ ఆపరేషన్‌లో హతమయ్యాడు. ఈ మేరకు అధికార వర్గాలు ఓ ప్రకటన చేశాయి. ఎల్ మెంచో మృతి తర్వాత మెక్సికోలోని పలు రాష్ట్రాల్లో హింసాకాండ చెలరేగింది. అతడి అనుచరులు పలు ప్రాంతాల్లో వాహనాలను తగులబెట్టారు. రహదారులను దిగ్బంధించారు. ఈ అల్లర్ల నేపథ్యంలో భారత పౌరులకు ప్రభుత్వం ఒక అడ్వైజరీ జారీ చేసింది. మెక్సికోలోని భారత పౌరులంతా అప్రమత్తంగా ఉండాలని సూచించింది.ఎల్ మెంచోను పట్టుకోవడం కోసం మెక్సికో సైన్యం భారీ ఆపరేషన్‌ను చేపట్టింది. ఆదివారం జాలిస్కోలోని తప్పాల పట్టణంలో ఈ ఆపరేషన్ నిర్వహించింది. ఎల్ మెంచో ఉన్న ప్రాంతాన్ని చుట్టుముట్టి సోదాలు నిర్వహించింది. ఈ క్రమంలోనే మెంచో అనుచరులు కాల్పులకు జరపగా, సైన్యం ఎదురుకాల్పులకు దిగింది. ఎల్ మెంచో సహా ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వారిని విమానంలో మెక్సికో నగరంలోని ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందారు. అయితే ఘటనా స్థలంలోనే నలుగురు ముఠా సభ్యులు మరణించారని మెక్సికో జాతీయ రక్షణ కార్యదర్శి తెలిపారు. కాగా, ఈ ఘటనలో ముగ్గురు సైనికులు గాయపడగా, చికిత్స కోసం ఆస్పత్రికి తరలించినట్లు పేర్కొన్నారు.ఎల్ మెంచో మృతితో మెక్సికోలోని పలు రాష్ట్రాల్లో హింసాత్మక ఆందోళనలు చెలరేగాయి. మాఫియా డాన్ అనుచరులు పలు ప్రాంతాల్లో వాహనాలను తగలబెట్టారు. రహదారులను దిగ్బంధించారు. సూపర్ మార్కెట్లు, బ్యాంకులను నిప్పంటించారు. అంతేకాకుండా అధికారులతో ఘర్షణలకు దిగినట్లు జాలిస్కో గవర్నర్ పాబ్లో లెమస్ నవారో తెలిపారు. ప్రజా రవాణా సేవలను తాత్కాలికంగా నిలిపివేసినట్లు చెప్పారు. ఈ హింస కనీసం ఐదు రాష్ట్రాలకు వ్యాపించినట్లు తెలిపారు. ముఖ్యంగా 2026 వరల్డ్ కప్ మ్యాచ్‌లు జరగనున్న జాలిస్కో రాష్ట్రంలో భద్రతా ఆందోళనలు పెరిగాయి.

భారతీయులకు అడ్వైజరీ జారీ

మెక్సికోలో పరిస్థితులు ఉద్రిక్తంగా కొనసాగుతున్న నేపథ్యంలో అక్కడ ఉన్న భారతీయులు రాయబారి కార్యాలయం సూచనలను కచ్చితంగా పాటించాలని విజ్ఞప్తి చేసింది. భారతీయ పౌరులకు ఈ మేరకు అడ్వైజరీ జారీ చేసింది. 'మెక్సిలోని జాలిస్కో, తమౌలిపాస్, మిచోఆకాన్, గ్యురెరో, న్యూవో లియోన్ రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాల్లో హింస్మాతక ఘటనలు జరగుతున్నాయి. తదుపరి నోటీసులు వచ్చేంత వరకు ఇళ్లలోనే ఉండండి. అత్యవసరమైతే తప్ప బయటకు రావొద్దు. చుట్టుపక్కల జరుగుతున్న పరిస్థితులపై అప్రమత్తంగా ఉండాలి. స్థానిక అధికారుల అప్‌డేట్లను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలి. అత్యవసరమైతే 911కు కాల్ చేయాలి. కుటుంబ సభ్యులకు తమ ఉన్న ప్రాంతం గురించి సమాచారం అందించాలి. సహాయం కోసం దయచేసి భారత రాయబార కార్యాలయాన్ని +52 55 4847 7539 నంబర్‌లో సంప్రదించండి' అని ఎంబసీ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. భారత్‌తో అమెరికా, కెనడా కూడా అడ్వైజరీ జారీ చేశాయి.

భారీ ఆపరేషన్‌కు అమెరికా సాయం

మరోవైపు ఎల్ మెంచోపై చేపట్టిన ఆపరేషన్‌పై వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ స్పందించారు. ఎల్ మెంచోను పట్టుకోవడం కోసం మెక్సికో ప్రభుత్వానికి అమెరికా ఇంటెలిజెనన్స్ సహకారం అందించిందని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. తమ దేశానికి ఫెంటనిల్‌ను అక్రమంగా తరలిస్తున్నాడని, ఇలాంటి నార్కో టెర్రరిస్టులను అగ్రరాజ్యం ఎన్నటికీ సహించబోదని అన్నారు.


ఎల్ మెంచో 2009లో జాలిస్కో న్యూజనరేషన్ కార్టెల్ (సీజేఎన్‌జీ) అనే మాదకద్రవ్యాల ముఠాను ఏర్పాటు చేశాడు. గత దశాబ్ద కాలంలో మెక్సికోలో అత్యంత శక్తిమంతమైన నేర సిండికేట్‌గా మారాడు. అమెరికాకు ప్రధాన డ్రగ్స్ అక్రమ రవాణాదారుగా మారాడు. జాలిస్కో కార్టెల్‌ను అగ్రరాజ్యం ఉగ్ర సంస్థగా పరిగణించింది. మెంచో తలపై 15 మిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో దాదాపు రూ.136 కోట్లు) రివార్డు కూడా ప్రకటించింది.

# ఎవరైనా నాటకాలాడితే ఊరుకోను

సుంకాల వ్యవహారంలో భారత్ సహా ప్రపంచ దేశాలకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా మరో పరోక్ష హెచ్చరిక చేశారు. అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన హాస్యాస్పద తీర్పును అడ్డంగా పెట్టుకొని ఏ దేశమైనా నాటకాలు ఆడాలని ప్రయత్నిస్తే ఊరుకునేది లేదని ఆయన వార్నింగ్ ఇచ్చారు. అలాంటి దేశాలపై మరిన్ని ఎక్కువ సుంకాలను విధిస్తానని ట్రంప్ స్పష్టం చేశారు.ప్రత్యేకించి చాలా దశాబ్దాల తరబడి అమెరికాపై భారీ సుంకాలను బాదిన దేశాలు సుప్రీంకోర్టు తీర్పును ఆసరాగా చేసుకునే ప్రయత్నం చేయకూడదని ఆయన వ్యాఖ్యానించారు. ఒకవేళ ఆయా దేశాలు ఏవైనా నాటకాలాడితే, ఇటీవలే అవి అంగీకరించిన సుంకాల కంటే ఎక్కువ సుంకాలను బాదుతానని ట్రంప్ తేల్చి చెప్పారు. ఈమేరకు సోమవారం సాయంత్రం ట్రంప్ సంచలన ట్వీట్ చేశారు.లైసెన్సులతో ప్రపంచ దేశాలను భయపెట్టగలను'దేశ అధ్యక్షుడిగా నాకు ఉన్నహోదాను తగ్గించేలా అమెరికా సుప్రీంకోర్టు తీర్పులో పదాలను ప్రయోగించారు. నాకు సముచిత గౌరవాన్ని ఇవ్వలేదు. అనాలోచితంగా నాపై సుప్రీంకోర్టు వ్యాఖ్యలు చేసింది. ఆ తీర్పు అంతర్జాతీయ స్థాయిలో భారీ విభజన తెచ్చేలా ఉంది. హాస్యాస్పదంగా, గుడ్డిగా ఆ తీర్పును ఇచ్చారు. దీనివల్ల నేను దేశాధ్యక్షుడి హోదాలో మునుపటి కంటే శక్తివంతుడిని అయ్యాను. ప్రపంచ దేశాలను భయపెట్టేందుకు, నేను అమెరికా అధ్యక్షుడి హోదాలో లైసెన్సులను జారీ చేయగలను'

'ప్రత్యేకించి గత కొన్ని దశాబ్దాలుగా అమెరికాపై సుంకాలను బాదుతున్న దేశాల కోసం ఇలాంటి అస్త్రాలను వాడుకోగలుగుతాను. కానీ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం, నేను అలాంటి దేశాలపై లైసెన్సు ఫీజును విధించకూడదు. వాస్తవానికి ఆయా దేశాల్లో అన్ని లైసెన్సులకు ఫీజులు ఉంటాయి. అమెరికా మాత్రం ఎందుకలా చేయకూడదు ? ఫీజు కోసం లైసెన్సులను ఎందుకు ఇవ్వకూడదు?' అని పేర్కొంటూ ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ మరో పోస్ట్ పెట్టారు.

ట్రంప్ సుంకాలపై కోర్టు తీర్పు ప్రభావాన్ని అధ్యయనం చేస్తున్నాం : చైనాఅత్యవసర అధికారాలతో ప్రెసిడెంట్ ట్రంప్ విధించిన సుంకాలపై అమెరికా సుప్రీంకోర్టు తీర్పు వల్ల పడే ప్రభావంపై సమగ్ర సమీక్ష నిర్వహిస్తున్నామని చైనా వెల్లడించింది. ప్రపంచ దేశాలపై ట్రంప్ భారీగా సుంకాలను బాదడం చట్టవ్యతిరేకమని అమెరికా సుప్రీంకోర్టు చెప్పిన విషయాన్ని చైనా గుర్తుచేసింది. సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా అమెరికా ప్రభుత్వం చర్యలను చేపడితే ఎలాంటి పర్యవసానాలు ఉంటాయనే దానిపైనా మదింపు చేస్తున్నామని పేర్కొంది. ఈమేరకు సోమవారం రోజు చైనా వాణిజ్య శాఖ కీలక ప్రకటన చేసింది. మార్చి 31 నుంచి ఏప్రిల్ 2 వరకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాలో పర్యటించనున్నారు. ఈసందర్భంగా చైనా అధ్యక్షుడు షి జిన్‌పింగ్‌తో ట్రంప్



భేటీ కానున్నారు. ఈనేపథ్యంలో అమెరికా సుంకాలపై చైనా వాణిజ్య శాఖ విడుదల చేసిన ప్రకటన ప్రాధాన్యాన్ని సంతరించుకుంది.

ట్రంప్, షి జిన్‌పింగ్ భేటీపై కీలక అప్‌డేట్స్

ఆదివారం రోజు (ఫిబ్రవరి 22న) అమెరికా వాణిజ్య శాఖ ప్రతినిధి జేమీసన్ గ్రీర్ చైనాను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. సుప్రీంకోర్టు తీర్పు అనేది వాణిజ్య ఒప్పందంపై చైనాతో అమెరికా జరుపుతున్న చర్చలపై ప్రభావాన్ని చూపదని ఆయన కామెంట్ చేశారు. త్వరలో ట్రంప్ చైనా పర్యటన అనేది ఘర్షణ కోసం కానే కాదని జేమీసన్ గ్రీర్ స్పష్టం చేశారు. ఇరుదేశాల మధ్య సుస్థిర సంబంధాలను నెలకొల్పడం, వాణిజ్య ఒప్పందం ఖరారు చేసుకోవడం, చైనా మార్కెట్‌లోకి అమెరికా వ్యవసాయ ఉత్పత్తులకు ప్రవేశాన్ని కల్పించడం, చైనాకు బోయింగ్ విమానాల సేల్ వంటి అంశాలపై ట్రంప్ ప్రధాన ఫోకస్ పెడతారని ఆయన వెల్లడించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రభావం త్వరలో (మార్చి 31 – ఏప్రిల్ 2) జరగనున్న ట్రంప్, షి జిన్‌పింగ్ భేటీపై అస్సలు పడదన్నారు. చైనాతో అమెరికాకు కుదిరిన మధ్యంతర ఒప్పందం ప్రకారం, చైనా వస్తు,ఉత్పత్తులపై విధించే సుంకాలను 30 శాతం చేశామని జేమీసన్ గ్రీర్ గుర్తుచేశారు. ఇందుకు ప్రతిగా అమెరికా వస్తు, ఉత్పత్తులపై విధించే సుంకాన్ని చైనా 10 శాతానికి చేర్చిందన్నారు.

ప్రపంచ దేశాలపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల బాదుడు చట్టవ్యతిరేకమంటూ అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మంగళవారం నుంచి అమల్లోకి రానుంది. ప్రెసిడెంట్ ట్రంప్ విధించిన అధిక సుంకాల వసూలు ఫిబ్రవరి 24న ఉదయం 10.30 గంటల నుంచి ఆగిపోనుంది. ఈమేరకు అమెరికా కస్టమ్స్, సరిహద్దు భద్రతా విభాగం సోమవారం ఓ ప్రకటన విడుదల చేసింది. ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ ఎకనామిక్ పవర్స్ యాక్ట్ (ఐఈఈపీఏ)– 1977 ప్రకారం ట్రంప్ పెంచిన సుంకాల వసూలును ఇక ఆపేస్తామని తెలిపింది. దిగుమతి సుంకాలను పెంచుతూ గతంలో ప్రెసిడెంట్ ట్రంప్ జారీచేసిన మార్గదర్శకాలన్నీ డియాక్టివేట్ అవుతాయని వెల్లడించింది.సుంకాల బాదుడును ఆపమంటూ గత సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఈ ఆదేశాలు వెలువడిన మూడు రోజుల తర్వాత తీర్పు అమలు దిశగా ట్రంప్ సర్కారు ప్రకటన చేసింది. ఈ వ్యవధిలో (ఫిబ్రవరి 20 – 23 వరకు) అమెరికాకు వస్తు, సేవలను ఎగుమతి చేసిన ప్రపంచ దేశాల నుంచి పాత లెక్క ప్రకారమే అధిక సుంకాలను వసూలు చేశారు. ఈ మూడు రోజుల్లో అదనంగా వసూలు చేసిన సుంకాన్ని ఆయా దేశాలకు రీఫండ్ చేస్తారా, చేయరా అనే దానిపై అమెరికా కస్టమ్స్ విభాగం ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు. ఐఈఈపీఏ–1977 ప్రకారం ప్రపంచ దేశాలపై ట్రంప్ విధించిన సుంకాలకు మాత్రమే ఈ సడలింపు వర్తిస్తుందని స్పష్టం చేసింది. సెక్షన్ 232 జాతీయ భద్రతా అధికారాలు, సెక్షన్ 301 అన్ ఫెయిర్ ట్రేడ్ స్టాచ్యూట్స్ ప్రకారం ట్రంప్ పెంచిన సుంకాలకు ఈ సడలింపు వర్తించదని తేల్చి చెప్పింది.

15 శాతం సుంకం : చట్టపరమైన సవాళ్లు

గత శుక్రవారం సుప్రీం కోర్టు తీర్పు వెలువడిన వెంటనే అధ్యక్షుడు ట్రంప్ సంచలన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌ను జారీ చేశారు. ప్రపంచ దేశాలపై విధించే దిగుమతి సుంకాన్ని 10 శాతం చేస్తానని అందులో వెల్లడించారు. అయితే శనివారం ఉదయం ట్రంప్ మళ్లీ మాట మార్చారు. దిగుమతి

### విద్యార్థులు చదువులో బాగా రాణించాలి
### - 13వ వార్డు కౌన్సిలర్ నరేందర్ రెడ్డి




గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న నీటి సమస్యను దృష్టిలో ఉంచుకుని 13వ వార్డు కౌన్సిలర్ నరేందర్ రెడ్డి స్పందించారు. తన సొంత నిధులతో రెండు వేల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్‌ను పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. విద్యార్థులు చదువులో మెరుగైన ఫలితాలు సాధించి ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు. తాను చదివిన ఈ పాఠశాలను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు.

## భారత్- ఇజ్రాయెల్ మధ్య 'స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం'



'భారత్–ఇజ్రాయెల్ ఎఫ్‌టీఏ డీల్– ఈ ఏడాదే సంతకాలు జరిగే అవకాశం'– భారత్‌లోని భారత ప్రధాని మోదీ ఈ వారం ఇజ్రాయెల్‌లో పర్యటించనున్న నేపథ్యంలో, ఆ దేశ రాయబారి రూవెన్ అజార్ కీలక వ్యాఖ్యలు చేశారు. మోదీ పర్యటనలో భాగంగా భారత్–ఇజ్రాయెల్‌లు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ)పై ఒక అవగాహనకు రావచ్చని, ఈ ఏడాది చివరి నాటికి ఇది ఖరారు కావచ్చని వెల్లడించారు. భారత్–ఇజ్రాయెల్ సంబంధాల్లో ఇది ఒక ఉద్వేగభరితమైన క్షణం. ప్రధాని మోదీని స్వాగతించడానికి మేము సిద్ధంగా ఉన్నాం. ఇది కేవలం భేటీ మాత్రమే కాదు. పరస్పర విశ్వాసం, ఆవిష్కరణలతో కూడిన భాగస్వామ్యం."

అజర్ ఈ వీడియోలో నాలుగు ప్రధాన అంశాలను ప్రస్తావించారు. అందులో మొదటిది మారుతున్న ప్రపంచ సవాళ్లకు అనుగుణంగా భద్రతా ఒప్పందాలను అప్‌డేట్ చేయడం. తద్వారా రక్షణ సంబంధాలన మరింత బలంగా పెంచుకోవడం. రెండోది ఇప్పటికే ద్వైపాక్షిక పెట్టుబడి ఒప్పందాలపై సంతకాలు జరిగాయని, ఈ ఏడాది ఎఫ్‌టీఏపై కూడా సంతకాలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన చెప్పారు. ఇక మూడోది ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్వాంటం కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో భాగస్వామ్యం ఏర్పరుచుకోవడం కీలకమన్నారు. నాలుగోది భారతీయ ఇన్‌ఫ్రాస్ట్రెక్చర్ కంపెనీలు ఇజ్రాయెల్‌కు రావాలని ఆయన అహ్వానించారు. రవాణా, నీరు, వ్యవసాయం, విద్య మొదలగు రంగాల్లో పరస్పర సహకారాన్ని పెంచుకోవాలని చెప్పారు.

మోదీ పర్యటన విశేషాలు!

గడిచిన 9 ఏళ్లలో ప్రధాని మోదీ ఇజ్రాయెల్‌లో పర్యటించడం ఇది రెండోసారి. 2017 జులైలో ఆయన ఇజ్రాయెల్ పర్యటన ఇరుదేశాల సంబంధాలు వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి చేరాయి.

ఇక ఇటీవల ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహు కేబినెట్ సమావేశంలో మాట్లాడుతూ, భారత ప్రధాని మోదీని తన ప్రియమిత్రుడిగా అభివర్ణించారు. మోదీ రాకను ఇరుదేశాల బంధంలో ఒక మైలురాయి అని కొనియాడారు. దీనికి స్పందనగా మోదీ కూడా ఇజ్రాయెల్ అచంచలమైన స్నేహానికి భారత్ ఎంతో విలువనిస్తుందని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.

మోదీ పర్యటన జరుగుతుందిలా!

మోదీ తన పర్యటనలో భాగంగా ఇజ్రాయెల్ పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రసంగిస్తారు. తరువాత జెరూసలెంలో జరిగే ఇన్నోవేషన్ కార్యక్రమంలో పాల్గొంటారు. హోలోకాస్ట్ బాధితుల స్మారకార్థం ఏర్పాటు చేసిన 'యాద్ వాసెమ్' (ఖిుఎ ఖుష్టవఎ)ను సందర్శిస్తారు. ఈ పర్యటన ద్వారా అటు రక్షణ రంగంలోనూ, ఇటు ఆర్థిక, సాంకేతిక రంగాల్లోనూ భారత్–ఇజ్రాయెల్ కీలక ఒప్పందాలు కుదుర్చుకునే అవకాశం ఉంది. కాగా, 2018లో నెతన్యాహు భారత్‌లో పర్యటించిన విషయం తెలిసిందే.

రక్షణ, వాణిజ్య ఒప్పందాలు

భారత్, ఇజ్రాయెల్ మధ్య మొదటి నుంచి బలమైన సంబంధాలు ఉన్నాయి. 2025 నవంబర్‌లో భారత రక్షణ కార్యదర్శి ఇజ్రాయెల్ పర్యటనలో భాగంగా 'రక్షణ సహకార అవగాహన ఒప్పందం' (ఎంఓయూ)పై సంతకం చేశారు. అదే నెల కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్ ఇజ్రాయెల్ పర్యటనలో భాగంగా ఎఫ్‌టీఏ చర్చల ప్రారంభానికి సంబంధించిన 'టర్మ్ ఆఫ్ రిఫరెన్స్' (టీఓఆర్)పై సంతకం చేశారు. ఇక 2025 సెప్టెంబర్ లో ఇజ్రాయెల్ ఆర్థిక మంత్రి బెజాలెల్ స్మోట్రిచ్ భారత పర్యటనలో 'ద్వైపాక్షిక పెట్టుబడి ఒప్పందం' (బీఐఏ) కుదిరింది.

వ్యవసాయ రంగం విషయానికి వస్తే, భారత్–ఇజ్రాయెల్ మధ్య సుదీర్ఘ భాగస్వామ్యం ఉంది. భారత్‌లో వివిధ రాష్ట్రాల్లో 43 సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ఆమోదం పొందగా, ప్రస్తుతం 35 కేంద్రాలు పూర్తిస్థాయిలో పనిచేస్తూ ఆధునిక సాగు పద్ధతులు రైతులు అవలంభించేలా చేస్తున్నాయి. ఇక 2025 ఏప్రిల్‌లో జరిగిన ఒప్పందంతో 2024–26 కాలానికి 'జాయింట్ వర్క్ ప్లాన్' అమల్లోకి వచ్చింది.ప్రస్తుతం ఇజ్రాయెల్‌లో 4వేల మందికి పైగా భారతీయులు నివసిస్తున్నారు. 2023 నవంబర్‌లో కుదిరిన ఒప్పందం ప్రకారం, సుమారు 20వేల మంది భారతీయ కార్మికులు సురక్షితంగా ఇజ్రాయెల్‌కు వెళ్లారు.

మరోవైపు 2025 అక్టోబర్ 13న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'గాజా వివాద ముగింపు సమగ్ర ప్రణాళిక'ను ప్రకటించారు. దీనిని భారత్ స్వాగతించింది. ఈ విధంగా ప్రాంతీయ శాంతికి మద్దతు తెలుపుతూనే, మరోవైపు '×2ఖ2 కూటమి' (భారత్, ఇజ్రాయెల్, యూఏఈ, అమెరికా) ద్వారా ఆహార భద్రత, పునరుత్పాదక ఇంధనం, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులలో ఈ దేశాలు భాగస్వాములు అవుతున్నాయి.

# ఎమ్మెల్యే అండతో నిర్మించిన అక్రమ షెడ్ల నిర్మాణంపై తక్షణ చర్యలు తీసుకోవాలి - ఆకుల సతీష్, నల్ల జైశంకర్




కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని గాజులరామారం సర్వే నంబర్లు 350, 351పరిధిలో ని కైసర్ నగర్‌కు వెళ్లే 30 ఫీట్ల రోడ్డును మరియు దుండిగల్‌కు వెళ్లే 15 ఫీట్ల రోడ్డును ఆక్రమించి అక్రమంగా షెడ్లు నిర్మించిన ఘటనపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ , నల్ల జైశంకర్ డిమాండ్ చేశారు.

వారి ఆరోపణల ప్రకారం, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే అండదండలతో అనుమతులు లేకుండా సుమారు 25 అక్రమ షెడ్లు నిర్మించడమే కాకుండా, వాటిలో ఎమ్మెల్యే అనుచరుడికి చెందిన వి లిక్కర్ మార్ట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ విషయమై గత డిసెంబర్ 1 నుండి పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకుండా ఎమ్మెల్యేకు సహకరిస్తున్నారని ఆరోపించారు.

గాజులరామారం డిప్యూటీ కమిషనర్‌నర్ కార్యాలయం దగ్గర అక్కడ వేసిన అక్రమ షెడ్లను తొలగించాలని ధర్నా నిర్వహించినప్పటికీ ఇప్పటివరకు రోడ్ల ఆక్రమణలు తొలగించకపోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే అక్కడ వైన్ షాప్ నిర్వహించడంతో ప్రమాదాలకు కారణమవుతుందన్నారు. బ్రదర్ కొద్దిగ రోజుల క్రితం అక్కడ ఒక కారు ప్రమాదం కూడా జరిగిందని తెలిపారు.

ఈ నేపథ్యంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేసి, రోడ్లను ఆక్రమించి అనుమతులు లేకుండా నిర్మించిన అక్రమ షెడ్లను తక్షణమే కూల్చివేసి రోడ్లను ప్రజా వినియోగంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.





### పసి బిడ్డను హత్య చేసిన అగ్రకుల దురహంకారులను హత్య నేరం కింద కేసు నమోదు చేయాలి :

**కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం కృపా సాగర్ నాగనిగళ్ళల బాలపీరు**




నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో రెండు నెలల పసిబిడ్డను అత్యంత క్రూరంగా కర్కుషంగా కాలితో తన్ని హత్య చేసిన ఆ గ్రామ అగ్రకుల పెత్తందారులు శ్రీనివాస్ రెడ్డి ,మధుసూదన్ రెడ్డి, సతీష్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి, కన్నిరెడ్డి, మరికొందరిపై ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టంతోపాటు హత్యా నేరం కింద కేసు నమోదు చేసి తక్షణమే రిమాండ్ చేయాలని కెవిపిఎస్ కార్యదర్శి ఎన్ బాలపీరు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎన్ బాలపీరు మాట్లాడుతూ పండగలు ఉత్సవాలలో కులవివక్ష తో అగ్రకుల దురహంకారంతో ప్రజల మధ్య కులవిద్వేషాలు సృష్టంచడం, దేవుడి దగ్గర అందరూ సమానము కాదని అహంకారము ప్రదర్శించడంవల్ల ఈ ఘటన జరిగిందన్నారు. దేవుని దగ్గరికి వెళ్లడానికి 100 రూపాయలు ఫీజు ఎందుకు చెల్లించాలని ప్రశ్నించిన పాపానికి, వారిని కాళ్లతో చేతులతో తల్లి వారి చేతిలో ఉన్న పిల్లవాడిని లాక్కొని కాలితో కొట్టి చంపేశారని తెలిపారు. రుసుము చెల్లిస్తాం కానీ రషీద్ ఇవ్వండని అడిగినందుకు సుమారు మూడున్నర గంటలపాటు గణేష్ అనే యువకుడిని చితక బాధారని చెప్పారు. తన భర్తను కొట్టవద్దని తన తమ్ముడిని కొట్టవద్దని గణేష్ అక్క కీర్తి భార్య మౌనిక ఎంతగా బ్రతిమిలాడిన కాళ్లు మొక్క డానికి ప్రయత్నం చేసిన కాళ్లతో తన్నారు తప్ప కనికరించలేదు రెండు నెలల పసిబిడ్డ ఉంది నా భర్తను కొట్టకండి చంపకండి అని వేడుకున్న చివరికి ఏమాత్రం కనికరం లేకుండా అమానవీయంగా మానవ మృగంలా రెండు నెలల పసిబిడ్డపై కూడా కాలితో తన్ని క్రూరంగా పసిబిడ్డను హత్య చేశారని చెప్పారు. ఈ ఘటన సమాజం సిగ్గుతో తలదించుకునే విధంగా మానవత్వాన్ని మంటగలిపే విధంగా ఉందన్నారు. సంఘటన ఫిబ్రవరి 18న జరిగితే పోలీసులు దానిని దాచిపెట్టి బాధితులను రక్షించకుండా వారిపై దురుసుగా ప్రవర్తించినఅగ్రకుల పెత్తందారులపైన కేసు పెట్టకుండా దాడి జరిగిన వారిపై దాడులు చేసినట్లుగా బాధితులపై కేసులు నమోదు చేయడం సిగ్గుచేటు అన్నారు. బాధితులను వెంటబడి వెంబడించి దాడి చేసి చెప్పరాని బూతులు తిట్టి కాలుతో తన్ని పసిబిడ్డను హత్య చేసిన హంతకులను మాత్రం పోలీసులు ఒక కంటకనిపెట్టారని చెప్పారు. చట్టం ముందు అందరూ సమానులే అని చెప్పే పోలీసులు హంతకులకు న్యాయం బాధితులకు అన్యాయం చేసే విధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. బాధితులకు న్యాయంచేసే క్రమంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. డిఎస్పీ శ్రీనివాస్ ముందు హంతకులపై కేసు నమోదు చేయాల్సి ఉండగా బాధితులపై కేసు పెట్టారని చెప్పారు. 8 మందిపై ఫిర్యాదు చేస్తే నలుగురిని మాత్రమే అరెస్టు చేశారని మిగతా వాళ్లను కాపాడేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయనే అనుమానాలు ఉన్నాయన్నారు హత్య జరిగితే ముందస్తు మర్డర్ గా అటెంప్ట్ మర్డర్ గా కేసు నమోదు చేయడం విడ్డూరమన్నారు. హత్య జరిగిందని పసిబిడ్డను చంపారని క్లియర్ గా సభ్య సమాజం గుర్తించినప్పటికీ పోలీసులు గుర్తించినట్లుగా లేదన్నారు. తక్షణమే హత్యకు పాల్పడిన వారిపై హత్యా నేరం కింద నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణ రాష్ట్రానికి గోటి తీసుకొచ్చిన ఘనత రామకోటిదే

**గజ్వేల్ కేంద్రంగా కోటి తలంబ్రాల దీక్షకు శ్రీకారం హర్షనీయం**

**ఎన్ని కష్టాలు ఉన్న రామనామాన్ని నమ్మిన గొప్ప భక్తుడు**

**ఎఫ్డిసి మాజీ చైర్మన్ బూర్గుపల్లి ప్రతాప్ రెడ్డి**

భద్రాచల రామయ్య కళ్యానానికి గోటి తలంబ్రాలు తెలంగాణ నుండి 4వ సారి అందించిస్తున్న శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజును అభినందించారు ఎఫ్డిసి మాజీ చైర్మన్ బూర్గుపల్లి ప్రతాప్ రెడ్డి. సోమవారం నాడు ప్రజ్ఞాపూర్ పార్థివేశ్వర స్వామి ఆలయంలో కోటి తలంబ్రాల దీక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ గత 30 సంవత్సరాలనుండి చేస్తున్న ఆధ్యాత్మిక సేవలు అమోఘం అన్నారు. భద్రాచల దేవస్థానం నుండి వడ్లు తీసుకొచ్చి లక్షల మంది భక్తులచే రామనామ స్మరణ చేపిస్తూ ఓలిపించి భద్రాచల దేవస్థాన కల్యాణనికి అందించే అదృష్టం మనందరికీ రామకోటి రామరాజు ద్వారా రావడం హర్షనీయం అన్నారు. గ్రామ, గ్రామాన గోటి తలంబ్రాలు భక్తితో ఓలిచి రామకోటి రామరాజుకు భక్తితో అందించె ఆనందం మాటలో చేప్పలేనిదన్నారు. గజ్వేల్ కేంద్రంగా తెలంగాణ, ఆంధ్ర వ్యాపంగా పంపిణి చేయడం మన గజ్వేల్ కె గర్వకారణం అన్నారు. ఎన్ని కష్టాలు ఉన్న రామనామమే ప్రాణం అని నమ్మిన గొప్ప భక్తుడు రామకోటి రామరాజె అన్నారు. సామాజిక సమరసత రాష్ట్ర అధ్యక్షులు ఆకుల నరేష్ బాబు మాట్లాడుతూ గోటి తలంబ్రాలు అందించిన ప్రతి భక్తునికి తిరిగి ముత్యాల తలంబ్రాలు బందించడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో కాన్సిలర్స్






నాయిని సత్యలక్ష్మి యాదగిరి, బొగ్గుల స్వప్న సురేష్, గుంటుకు లక్ష్మీ శ్రీనివాస్, నక్క సంతోషి రాములు గౌడ్, మన్నే రూప వెంకటేష్, కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బింగి స్వామి, ఎర్రం శ్రీనివాస్, టెంటు నర్సింలు, భాస్కర్, నంగునూరి సత్యనారాయణ, దుబాకుంట మెట్రాములు, ఉప్పల మధు, మర్యాల శ్రీను, చిలుముల నర్సింలు పాల్గొన్నారు.

## డాక్టర్ ఐమాన్ ఫాతిమా కి జాతీయ పురస్కారం







గ్లోబల్ హెల్త్‌కేర్ అండ్ వెల్‌నెస్ అవార్డ్స్ & సమ్మిట్ 2026వైద్య రంగంలో మీరు చేసిన కృషికి మరియు సాధించిన విజయాలకు గుర్తింపుగా, డాక్టర్ ఐమాన్ ఫాతిమా కి ప్రతిష్టాత్మకమైన జాతీయ పురస్కారం లభించింది. హైదరాబాద్ లే మెరిడియన్ లో ఏర్పాటు చేసిన గ్లోబల్ హెల్త్‌కేర్ అండ్ వెల్‌నెస్ అవార్డ్స్ అండ్ సమ్మిట్ 2026 లో భాగంగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. కార్యక్రమం లో భాగంగా ఆరోగ్య విప్లవం, మార్కెట్ గతిశీలత మరియు డిజిటల్ టెక్నాలజీ ప్రభావంపై చర్చించారు. అనంతరం డాక్టర్ ఫాతిమా మాట్లాడుతూ ప్రతిఒక్కరికి మంచి వైద్యం అందించాలనే ఉద్దేశంతో ఎంతో కష్టపడ్డాను. ఈ రోజు మైక్రో బయాలజీ లో ఈ అవార్డు రావడం చాల సంతోషంగా ఉందన్నారు.

# డాన్ బాస్కో పాఠశాల, పినపాక మొదటి అంతస్తు భవన విస్తరణ యొక్క ప్రారంభోత్సవం

మండలంలోని పినపాక నందలి డాన్ బాస్కో పాఠశాల భవన మొదటి అంతస్తు విస్తరణ యొక్క ఆశీర్వాదం మరియు ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమమును రెవ. ఫాదర్ థామస్ సాంతియాగు, ప్రొవిన్సియల్ ఆశీర్వాదంతో ప్రారంభించగా , యుగెండ్ ఐనే వెల్ట్, సి. ఇ. ఒ, మిస్టర్ రైన్హార్డ్ హైసెరర్, ఆస్ట్రియన్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, సిబ్బంది, గురువులు, విద్యార్థుల తల్లి దండ్రులు, పాఠశాల పూర్వ విద్యార్థులు, సలేషియన్ సంస్థ సహకారులు, మఠవాసులు, శ్రేయోభిలాషులు మరియు సేలేసియన్ నిర్వహకులు పాల్గొన్నారు. ఈప్రారంభోత్సవంలో భాగంగా,ముఖ్య అతిథులైన రెవరెండ్ ఫాదర్ తామస్ సాంతియాగో, యుగండ్ ఐనే వెల్ట్ ఆస్ట్రియా సీఈఓ మిస్టర్ రైనాల్డ్ హైసెరర్, మిస్టర్ హారాల్డ్ సి భాహార్ జేఈడబ్ల్యూ. ఫాదర్ నోయల్ , ఫాదర్ కిషోర్, ఇంజినీర్ రాంబాబు,పాఠశాల ఉపాధ్యాయురాలు మని మేడం,పాఠశాల బాలల ప్రతినిధులైన మాస్టర్ డెనిస్ గౌరవప్రదంగా సన్మానించారు. ఈ ఘన నిర్మాణంలో భాగస్తులైన అప్పర్ ఆస్ట్రియన్ గవర్నమెంట్ , డి కె ఎఫ్ ఎమ్ యెల్గా ముల్లర్, మిస్సియోని డాన్ బోస్కో ఇటలీ, టూరిన్ , మిషన్ డాన్ బోస్కో, బాన్ జర్మనీ , డయో డియోసిస్ ఆఫ్ పాస్సవ్ వారిని, బిషప్ స్టీవెన్ ఓయిస్టర్ ధన్యవాదాలు తెలియజేశారు. మరి ముఖ్యంగా ఇందుకు తోడ్పడిన ఫాదర్ శరత్, బ్రదర్ విన్సెంట్ కాస్తి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. అతిథులందర తమదైన శైలిలో



సందర్భానుసారంగా సందేశాన్ని అందజేశారు. తదనంతరము విద్యార్థులందరు కన్నులకు విందుగా సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా నృత్యాలతో ఆకట్టుకున్నారు. పాఠశాల డీన్ ఫాదర్ సుందర్



అందరికి వందన సమర్పణ చేసినారు. అతిథులందరు పసందైన విందులో పాల్గొనిన పిదప ముగింపు పలికారు. ఈ కార్యక్రమాన్ని చక్కగా నడిపించిన పాఠశాల ప్రిన్సిపల్, కరస్పాండెంట్ మరియు రెక్టర్ ఫాదర్ ప్రదీప్ గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

# అంగన్వాడి కార్మికుల గతంలో ఇచ్చిన హామీ మేరకు వేతనాలు పెంచాలని రిలే నిరాహార దీక్షలు చేస్తూ డిమాండ్

అంగన్వాడీ కార్మికుల కు గతంలో గతంలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్త ఆందోళనలో భాగంగా ఈరోజు సున్నిపెంటలోని స్టోర్స్ సెంటర్ నందు రిలే నిరాహార దీక్షలు మొదలు పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షురాలు కాశమ్మ ట్రెజరర్ వరలక్ష్మి మరియు సిపిఐ కార్యదర్శి పులి రాజుగారు మరియు ఏఐటియుసి నాయకులు ఓబులయ్య నరసింహ అన్వర్ భాష పుష్పరాజు గురువయ్య మల్లికార్జున తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని మరియు గ్రాడ్యుటి చట్టం వీరికి వర్తింప చేయాలని డిమాండ్ చేశారు అంతేకాకుండా నానా రకాల యాప్లు తీసుకొచ్చి పని భారం పెరిగినప్పటికీ పనికి తగ్గ వేతనం ఇవ్వడం లేదని అన్నారు మరియు అంగన్వాడీ కార్మికులకు అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింప చేయాలని డిమాండ్ చేశారు ఈ నిరార్ దీక్షలు ఫిబ్రవరి 22 నుండి 27 వరకు కొనసాగుతాయని అప్పటికి ప్రభుత్వం దిగివచ్చి సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు ఉధృతం



చేస్తామని అలాగే ఈనెల 27వ తారీఖున చలో విజయవాడ కార్యక్రమాన్ని చేపట్టడానికి వెనకాడబోమని హెచ్చరించారు ఈ నిరాహార దీక్షలో ఈరోజు కాశమ్మ వరలక్ష్మి వెంకటమ్మ సువర్ణ రాణి మల్లేశ్వరి నాగమ్మ తదితరులతోపాటు 20 మంది పాల్గొన్నారు

# భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా గతంలో ఇచ్చిన కార్మిక చట్టాలని అమలు చేయాలని డిమాండ్

సున్నిపెంటలోని
భవన నిర్మాణ కార్మికులకు రాష్ట్రవ్యాప్త ఆందోళ ఏఐ ఏఐనల భాగంగా ఈరోజు తాసిల్దార్ ఆఫీస్ ముందు ధర్నా చేస్తూ ఈ సందర్భంగా ఆ సంఘ అధ్యక్ష కార్యదర్శులు అన్వర్ భాష మరియు కార్యదర్శి పుష్పరాజు సిపిఐ కార్యదర్శి పులి రాజు మరియు ఏఐటీయూసీ నాయకులు ఓబులయ్య గార్లు మాట్లాడుతూ
1996 భవన నిర్మాణ కార్మికుల చట్టం రాష్ట్రంలో పటిష్టంగా అమలు చేయాలని
ఇప్పటికే పెండింగ్ లో ఉన్న 42వేల క్లైమ్లకు నిధులు విడుదల చేయాలని
ప్రమాదాలలో మరణించిన కార్పొరేట్ గతంలో ఇచ్చిన ఐదు లక్షలు ను 10 లక్షల పెంచి బోర్డు ద్వారా ఇవ్వాలని
ప్రమాదాలలో అంగవైకల్యం పొందిన కార్మికులకు గతంలో మాదిరిగానే బోర్డు ద్వారా ఆర్థిక సహాయం అందించాలని
సహజ మరణం పొందిన ప్రతి కార్మికుడికి బోర్డు ద్వారా ఐదు లక్షల రూపాయలు బోర్డు ద్వారా చెల్లించాలని
ఇతర రాష్ట్రాల మాదిరిగా ప్రభుత్వ స్కీములతో




సంబంధం లేకుండా కార్మిక బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయాలని
భవన మరియు నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నిధులను కార్మిక ప్రయోజనాలకే ఖర్చు చేయాలని
లిచట్ట ప్రకారం అన్ని పథకాలు పూర్తిస్థాయిలో, కచ్చితంగా అమలు చేయాలని కోరారు ఈ ధర్నాలో సిపిఐ సహాయ కార్యదర్శి నరసింహ టి మల్లికార్జున భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు గురవయ్య మల్లికార్జున రమేష్ దేవయ్య ప్రకాష్ అల్లూరయ్య నారాయణ మల్కి భాష సెంట్రింగ్ రాజు తదితరులతో పాటు 50 మంది పాల్గొన్నారు

# గోదావరి పుష్కరాలకు అవసరమైన ఏర్పాట్ల ప్రతిపాదనలు సమర్పించాలి

**ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ, దేవాదాయ)**

**శైలజ రామయ్యర్**

2026:రాష్ట్రంలో గోదావరి పుష్కరాలకు అవసరమైన ఏర్పాట్లకు సంబంధించిన ప్రతిపాదనలను సమర్పించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ, దేవాదాయ) శైలజ రామయ్యర్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గోదావరి నది తీరం గల జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో గోదావరి పుష్కర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో గోదావరి నది తీరంలో జరగనున్న పుష్కరాల సంబంధిత ఏర్పాట్లపై పూర్తి స్థాయిలో నివేదికలు తయారు చేసి సమర్పించాలని తెలిపారు. పుష్కర స్నానానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పారిశుద్ధ్యం, త్రాగునీరు, వైద్యశిబిరాల ఏర్పాటు, గజ ఈతగాళ్ల ఏర్పాటు, బందోబస్తు ఇతర పూర్తి స్థాయి సదుపాయాలు కల్పించే దిశగా ప్రతిపాదనలు రూపొందించాలని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో గోదావరి పుష్కరాలు



నిర్వహించడానికి చేయవలసిన ఏర్పాట్లను, సంబంధించిన అంశాలపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో గోదావరి పుష్కరాలు ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా జరిపేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మంచిర్యాల గోదావరి తీరంలో పుష్కర స్నానం కోసం సమీప జిల్లాల నుండి కాకుండా అనేక ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు హాజరు కావడం జరుగుతుందని తెలిపారు. ఇందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, జైపూర్ ఎ సి పి లు ప్రకాష్, వెంకటేశ్వర్లు, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, నీటిపారుదల శాఖ డి ఈ ఈ వేణుగోపాల్ రావు, ఈ ఈ వెంకటేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అన్నప్రసాదవితరణ పథకానికి విరాళం

) రూ. 1,11,111/-లను అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు కె. శివప్రసాదుకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

# శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం



లోకకల్యాణం కోసం షష్ఠిని పురస్కరించుకుని దేవస్థానం ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమారస్వామి) వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది.

ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి.

కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది.

ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు.


తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్ర పారాయణలు చేయబడ్డాయి.

సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు,పెరుగు,తేనె,నెయ్యి, కొబ్బరి నీళ్ళు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పండ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

చెత్త తరలింపు పై అధికారుల నిర్లక్ష్యం సరైనది కాదన్న ప్రసాద్ రాజ్

# చెత్త తరలింపు పై గందరగోళం సృష్టించొద్దన్న: బిజెపి అధ్యక్షుడు ప్రసాద్ రాజు

నిజాంపేట సర్కిల్ పరిధిలో చెత్త సేకరణ , తరలింపు వ్యవస్థలో పారదర్శకత





లేకపోవడంతో పాటు, డంపింగ్ యార్డ్ వద్ద ప్రణాళిక లేకుండా చెత్త పేరుకుపోవడం తో దోమలు అనారోగ్య పాలవుతుడడం తో స్థానిక ప్రజల్లో తీవ్ర ఆందోళన చెందుతున్నారని బాచుపల్లి బిజెపి అధ్యక్షుడు ప్రసాద్ రాజు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాంపేట సర్కిల్లో ఎక్కడపడితే అక్కడ చెత్త డంపింగ్ తో అధికమవుతుండడంతో దోమలు పెరుగుతున్నాయని ప్రజల అనారోగ్యంతో బాధ పడుతున్నారని తెలిపారు. డంపింగ్ యార్డ్ ప్రాంతానికి ఇరువైపులా రోడ్ల పక్కన చెత్త నిల్వలు వేయడం వల్ల దోమల పెరుగుదల అధికమై, ప్రజల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడుతోంది. అదేవిధంగా ట్రాఫిక్ సమస్యలు కూడా తీవ్రంగా మారుతున్నాయి.

సాయి నగర్ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, రాజీవ్ గృహకల్ప తదితర ప్రాంతాల ప్రజలు రోడ్లపైనే చెత్త వేయడం, అలాగే చెత్తను సమయానికి తరలించకపోవడం వల్ల పరిస్థితి మరింత దారుణంగా మారింది. ప్రజా సమస్యలపై నిజాంపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశామని తెలిపారు. చెత్త తరలింపు కాంట్రాక్టర్ల టెండర్ల కాలపరిమితి ముగిసినా. వాటికి కొత్త టెండర్లు వేయకపోవడంతో చెత్తను తరలించడానికి చాలా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.అలాగే చెత్త సేకరణ, నిర్వహణలో పారదర్శకత లేకపోవడం, ప్రజల నుండి వసూలు చేసే చార్జీలలో అసమానతలు ఉన్నాయని ఆరోపించారు. గతంలో కూడా పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ, ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.డంపింగ్ యార్డ్ పక్కనే కాలేజీ భవనం నిర్మాణం పూర్తవుతున్న నేపథ్యంలో, రాబోయే విద్యా సంవత్సరంలో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వెంటనే షిఫ్టింగ్ యార్డ్‌ను అక్కడి నుండి తరలించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ప్రస్తుతం డంపింగ్ యార్డ్ వద్ద పేరుకుపోయిన చెత్త నిల్వలను వెంటనే తొలగించాలని, రోడ్ల పక్కన చెత్త పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట అధ్యక్షుడు బిక్షపతి యాదవ్, ప్రగతినగర్ అధ్యక్షుడు నరేంద్ర చౌదరి, బాచుపల్లి ప్రధాన కార్యదర్శులు నారాయణమూర్తి, గజ్జలు సంతోష్, ఉపాధ్యక్షుడు విజయ్ కుమార్, కోశాధికారి ప్రహ్లాద్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మ ముహూర్తం అంటే ఏమిటి..? ఆ టైంలో నిద్ర లేస్తే ఎన్ని ప్రయోజనాలో తెలుసా?

బ్రహ్మ ముహూర్తంలో, అనగా సూర్యోదయానికి 88 నిమిషాల ముందు నిద్రలేవడం శ్రేష్ఠమని వేదాలు చెబుతున్నాయి. ఇది అరుణోదయ దర్శనానికి, సూర్యనారాయణ మూర్తిని పరబ్రహ్మ స్వరూపంగా దర్శించడానికీ మార్గం. ఈ పవిత్ర సమయంలో మేల్కోవడం ద్వారా ఆధ్యాత్మిక ప్రయోజనాలను పొందవచ్చని చాగంటి కోటేశ్వర రావు వివరించారు. సూర్యోదయం కాకముందే నిద్రలేవడం వల్ల కలిగే అపారమైన ఆధ్యాత్మిక ప్రయోజనాలను ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వర రావు వివరించారు. వేదాలు నిర్దేశించిన విధంగా, మనిషి తన రోజును ప్రారంభించాల్సిన విధానం "బ్రహ్మ ముహూర్త ఉత్తిష్ఠేత్" అనే సూత్రం ద్వారా స్పష్టమవుతుంది. అంటే, బ్రహ్మ ముహూర్తంలో నిద్రలేచి ఉండాలి. బ్రహ్మ ముహూర్తం లేదా ప్రాతఃకాలం అంటే ఏమిటనే సందేహం సహజంగా కలుగుతుంది. సూర్యోదయ సమయాన్ని పంచాంగం ద్వారా ఋషులు నిర్ధారిస్తారు. ఈ పంచాంగం తిథి, వార, నక్షత్ర, యోగ, కరణాలను వివరిస్తూ, ఋతువుల ఆధారంగా సూర్యోదయ, సూర్యాస్తమయ సమయాలను తెలియజేస్తుంది.

బ్రహ్మ ముహూర్తం లేదా ప్రాతఃకాలం అంటే..?

పంచాంగంలో పేర్కొన్న సూర్యోదయ సమయానికి సరిగ్గా 88 నిమిషాల ముందు నిద్రలేవాలి. ఈ కాలాన్నే "ప్రాతఃకాలం" అని అంటారు. ఈ ప్రాతఃకాలంలో నిద్రలేవనివారు "అరుణ దర్శనం"ను కోల్పోతారని శాస్త్రం చెబుతుంది.

బ్రహ్మ, విష్ణు, శివుల అంశ సంభూతుడిగా..

అరుణ దర్శనం అంటే సూర్య భగవానుని రథసారథి అయిన అరుణుడిని దర్శించడం. సూర్యనారాయణ మూర్తి తేజోమయంగా ఆవిష్కరించబడటానికి ముందు, ఆయన సారథి అయిన అరుణుడు ఎర్రటి కాంతితో దర్శనమిస్తాడు. ఆ ఎర్రటి కాంతి బింబం




కనిపించినప్పుడు, మన తండ్రి సూర్యుడు వస్తున్నాడని భావించి దర్శనం చేయాలి. కొద్ది క్షణాల్లోనే ఆ ఎర్రదనం బంగారు కాంతిగా మారి, సూర్య భగవానుడు జ్యోతిస్వరూపుడై దర్శనమిస్తాడు. "నమః పూర్వాయ గిరయే పశ్చిమే గిరయే నమః జ్యోతిర్గణానాం పతయే దినాధిపతయే నమః" వంటి ఆదిత్య హృదయ శ్లోకాల ద్వారా సూర్యుని బ్రహ్మ, విష్ణు, శివుల అంశ సంభూతుడిగా, అపారమైన కాంతి పుంజంగా కీర్తిస్తారు.

బ్రహ్మ, విష్ణు, శివుల తేజస్సు..

సూర్య భగవానుని వర్ణిస్తూ తిక్కన చెప్పిన పద్యాలు ఈ దర్శన ప్రాముఖ్యతను మరింత నొక్కి చెబుతాయి. సూర్యుడు నీరజాకరములు (తామరలు) చేసిన భవ్యతపస్సుకు ఫలమైనట్టు, చక్రవాక పక్షుల జంటల అనురాగాన్ని నిలబెట్టడానికి వచ్చినట్టు, బ్రహ్మ, విష్ణు, శివుల తేజస్సు కలగలిసిన కాంతి పిండమైనట్టు వర్ణించబడింది. రాత్రంతా విడిపోయి విలపించే చక్రవాక పక్షులకు అరుణోదయం కాగానే ఒకరినొకరు చూసుకుని సంతోషిస్తాయి. అలాగే, నిద్రించే తామరలు సూర్యోదయం కాగానే వికసిస్తాయి. సూర్యుడు సకల జగాలకు కనులు తెరిపించేవాడు, హృదయ పద్మాలు వికసింపజేసి, చేతులు నమస్కారం చేసేలా చేసేవాడు. కళ్ళతో చూడగలిగే ఏకైక పరబ్రహ్మ స్వరూపమైన సూర్యుని ప్రాతఃకాలంలో దర్శించకపోవడం కృతఘ్నుతకు చిహ్నం. "కృతఘ్నఘ్నాయ దేవాయ జ్యోతిషాం పతయే నమః" అనే మంత్రం ఈ విషయాన్ని స్పష్టం చేస్తుంది. కాబట్టి, సూర్యోదయానికి 88 నిమిషాల ముందు మేల్కొని, అరుణోదయ దర్శనం చేసి, సూర్య భగవానుని తేజోమయ రూపాన్ని దర్శించడం ద్వారా ఆధ్యాత్మికంగా ఉన్నత స్థితిని పొందాలని చాగంటి కోటేశ్వర రావు బోధించారు.

# స్మార్ట్‌ఫోన్‌కు బానిసయ్యారని బాధపడుతున్నారా? చిన్న క్యూబ్‌తో స్క్రీన్ టైమ్‌కు బ్రేక్ వేసేయచ్చు

నేటి కాలంలో ఈవెంట్ ఏదైనా, ప్రదేశం ఏదైనా.. ప్రతి ఒక్కరూ తమ స్మార్ట్ ఫోన్లలో మునిగిపోయి కనిపిస్తున్నారు. ఇల్లు, బాత్‌రూమ్, బెడ్‌రూమ్, చివరికి నడుస్తున్న రోడ్డు మీద కూడా ఫోన్ చూడటం ఒక వ్యసనంగా మారింది. చూస్తూ చూస్తూనే ప్రజలు ఈ డిజిటల్ ప్రపంచానికి బానిస అయిపోతున్నారు. స్మార్ట్‌ఫోన్‌కు బానిసయ్యారని బాధపడుతున్నారా? చిన్న స్మార్ట్ ఫోన్ వాడకాన్ని తగ్గించుకోవాలని అందరికీ ఉంటుంది కానీ, ఒక చిన్న నోటిఫికేషన్ రాగానే చెయ్యి ఆటోమేటిక్‌గా ఫోన్ వైపు వెళ్ళిపోతుంది. ఈ డిజిటల్ వ్యసనం నుంచి బయటపడటానికి ఇప్పుడు మార్కెట్లోకి ఒక వింత పరికరం వచ్చింది. అదే 'బ్రిక్'. ముఖ్యంగా 20 నుండి 35 ఏళ్ల యువతలో ఈ చిన్న పరికం ఇప్పుడు సెన్సేషన్ సృష్టిస్తోంది.ఆధునిక కాలంలో స్మార్ట్ ఫోన్ లేనిదే క్షణం గడవదు. ఉదయం లేచినప్పటి నుండి రాత్రి పడుకునే వరకు ప్రతి పనికి ఫోన్ మీద ఆధారపడుతున్నాం. ఇది క్రమంగా మనల్ని సామాజికంగా ఒంటరిని చేస్తోంది. ఈ డిజిటల్ బానిసత్వం నుండి బయటపడాలని ఎంతోమంది ప్రయత్నిస్తుంటారు కానీ, ఇన్ స్టాగ్రామ్ రీల్స్ లేదా వాట్సాప్ మెసేజ్‌లు వారిని అస్సలు వదలవు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక చిన్న గ్రే కలర్ క్యూబ్ ఇప్పుడు రక్షకుడిగా మారింది. ఎయిర్‌పాడ్స్ కేస్ పరిమాణంలో




ఉండే ఈ చిన్న పరికరం మీ జీవితాన్ని ఎలా మారుస్తుందో తెలుసుకుందాం..

బ్రిక్ అనేది ఒక చిన్న ఫిజికల్ డివైస్. ఇది మీ స్మార్ట్ ఫోన్‌తో కనెక్ట్ అయి ఉంటుంది. దీని ధర సుమారు రూ. 5,000. ఇది చూడ్డానికి చాలా సింపుల్‌గా ఉన్నా, పనితీరులో మాత్రం చాలా పవర్‌ఫుల్. ఈ పరికరం మీ ఫోన్ స్క్రీన్ టైమ్‌ను రోజుకు సగటున 3 గంటల వరకు తగ్గిస్తుందని తయారీ కంపెనీ ధీమాగా చెబుతోంది. కేవలం ఒక చిన్న ట్యాప్ తో మీ ఫోన్ లోని అనవసరమైన యాప్స్ అన్నింటినీ ఇది బ్లాక్ చేస్తుంది. ఈ పరికరాన్ని మీ ఇంట్లో ఒక ప్రదేశంలో పెట్టుకోవాలి. మీరు పని మీద దృష్టి పెట్టాలని అనుకున్నప్పుడు లేదా ఫోన్ వాడకూడదని నిర్ణయించుకున్నప్పుడు, మీ ఫోన్ ను ఈ 'బ్రిక్' కు టచ్ చేయాలి.

మీరు ఒకసారి ఫోన్ ను బ్రిక్ కు టచ్ చేయగానే, మీ ఫోన్ లోని సోషల్ మీడియా యాప్స్, గేమ్స్ వంటివి అన్నీ లాక్ అయిపోతాయి.

మీరు తిరిగి ఆ యాప్స్ వాడాలంటే మళ్ళీ వచ్చి ఆ ఫిజికల్ బ్రిక్ ను ఫోన్ కు టచ్ చేయాల్సిందే. అంటే మీరు ఫోన్ కు దూరంగా ఎక్కడో ఒకచోట ఈ బ్రిక్ ను పెడితే, మీరు లేచి వెళ్లి దాన్ని టచ్ చేసే వరకు మీ ఫోన్ లోని వ్యసనకారక యాప్స్ ఓపెన్ కావు.

కాల్స్, మెసేజ్‌లు వంటి ముఖ్యమైన ఫీచర్లు మాత్రం అందుబాటులో ఉంటాయి. కేవలం మనల్ని బానిసలుగా మార్చే యాప్స్ ను మాత్రమే ఇది అడ్డుకుంటుంది. ప్రస్తుత యువతలో 'డిజిటల్ డెటాక్స్' పట్ల ఆసక్తి పెరిగింది. ఫోన్ సెట్టింగ్స్ లో ఉండే 'స్క్రీన్ టైమ్' లిమిట్స్ ను మనం సులభంగా బైపాస్ చేయవచ్చు కానీ, ఫిజికల్ గా ఒక పరికరం ద్వారా లాక్ చేయడం వల్ల మానసికంగా ఒక క్రమశిక్షణ వస్తుందని వినియోగదారులు భావిస్తున్నారు. అందుకే 20-35 ఏళ్ల మధ్య ఉన్న వారు దీనిని ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. టెక్నాలజీ వల్ల వచ్చిన సమస్యకు టెక్నాలజీ తోనే పరిష్కారం వెతకడం వింతగా అనిపించినా, బ్రిక్ వంటి పరికరాలు మనల్ని వాస్తవ ప్రపంచంలోకి తీసుకురావడానికి సహాయపడుతున్నాయి.

# గంటల తరబడి కూర్చుంటున్నారా? ఆ అలవాటు మిమ్మల్ని క్యాన్సర్ వైపు నడిపిస్తుందని తెలుసా

ఆఫీసులో గంటల తరబడి డెస్క్ ముందే కూర్చుని పని చేయడం, ఇంటికి రాగానే సోఫాలో వాలిపోయి ఫోన్ స్క్రోల్ చేయడం, టీవీ చూడటం, కబుర్లు చెప్పడం.. ఇవి మన దైనందిన జీవితంలో సర్వసాధారణం అయిపోయాయి. ఈ అలవాటు చాలా మామూలుగా అనిపించవచ్చు.గంటల తరబడి కూర్చుంటున్నారా? ఆ అలవాటు మిమ్మల్ని క్యాన్సర్ వైపు నడిపిస్తుందని తెలుసా

కానీ, మనకు తెలియకుండానే ఇది శరీరాన్ని లోపల నుంచి నిశ్శబ్దంగా దెబ్బతీస్తోంది. కదలిక లేని ఈ నిశ్చల జీవనశైలి వల్ల క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల ముప్పు పొంచి ఉందని ముంబై, పుణెకు చెందిన ప్రముఖ క్యాన్సర్ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఆధునిక సౌకర్యాలు మన జీవితాన్ని సులభతరం చేశాయి కానీ, అదే సమయంలో మన ఆరోగ్యాన్ని అదృశ్య ముప్పులోకి నెట్టేస్తున్నాయి. గత కొన్నేళ్లుగా క్యాన్సర్ చికిత్సలో ఎన్నో విప్లవాత్మక మార్పులు వచ్చినా, మన అలవాట్లు మారకపోవడం పెద్ద శాపంగా మారింది. కేవలం పొగ తాగడం, మద్యం సేవించడం వల్ల మాత్రమే క్యాన్సర్ వస్తుందని అనుకుంటే పొరపాటే. మీరు రోజులో ఎక్కువ సమయం



కదలకుండా ఒకే చోట కూర్చుంటున్నారా? అయితే ఆ అదృశ్య శత్రువు మీ శరీరంలో తిష్టవేసే అవకాశం ఉంది. దీనివల్ల కలిగే అనర్థాల గురించి నిపుణులు ఏమంటున్నారో తెలుసుకుందాం..

అదృశ్య ముప్పు..

నేటి కాలంలో మన వృత్తిపరమైన, వ్యక్తిగత పనులన్నీ స్క్రీన్‌ల ముందే సాగుతున్నాయి. నడక తగ్గడం, ప్రతి చిన్న పనికి వాహనాలపై ఆధారపడటం వల్ల రొమ్ము, పేగు, గర్భాశయ క్యాన్సర్ల ముప్పు పెరుగుతోందని శాస్త్రీయ పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. ఒక గంట వ్యాయామం చేయడం వల్ల రోజంతా కూర్చున్నప్పుడు జరిగే నష్టాన్ని పూర్తిగా భర్తీ చేయలేమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. శరీరంలో కదలిక లేనప్పుడు హార్మోన్ల సమతుల్యత దెబ్బతింటుంది. ఇన్సులిన్ నిరోధకత పెరగడం వల్ల కణాలు అసాధారణంగా వృద్ధి చెందుతాయి. కండరాలు కదిలినప్పుడు విడుదలయ్యే 'మయోకైన్స్' అనే రక్షణ కవచాలు కదలిక లేకపోవడం వల్ల తగ్గిపోతాయి. దీనివల్ల శరీరం దీర్ఘకాలిక వాపుకు గురై క్యాన్సర్ కారకంగా మారుతుంది.

క్యాన్సర్ ముప్పును తగ్గించుకోవడానికి జిమ్‌లో గంటల తరబడి కష్టపడాల్సిన అవసరం లేదు. ఈ చిన్న చిట్కాలు పాటిస్తే చాలు.ప్రతి అర గంటకు ఒకసారి కనీసం రెండు నిమిషాలు నిలబడటం లేదా నడవడం అలవాటు చేసుకోవాలి.

ఫోన్ మాట్లాడుతున్నప్పుడు ఒకే చోట కూర్చోకుండా అటు ఇటు నడవండి.తిన్న వెంటనే కూర్చోకుండా కనీసం 10 నిమిషాల పాటు చిన్న నడక సాగించండి.లిఫ్ట్‌కు బదులుగా మెట్లు ఎక్కడం ద్వారా కండరాలను చురుగ్గా ఉంచవచ్చు.వారానికి కనీసం 150 నిమిషాల వ్యాయామంతో పాటు, రోజంతా కదలకుండా ఉండకుండా జాగ్రత్త పడటం ఎంతో అవసరం. మీ శరీరంలో కదలిక ఎంత ఎక్కువగా ఉంటే, క్యాన్సర్ ముప్పు అంత తక్కువగా ఉంటుంది. మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే ఉంది.

## బరువు తగ్గాలని అల్పాహారం మానేస్తున్నారా? అయితే మీరు రోగాలను కొనితెచ్చుకుంటున్నట్టే



బరువు తగ్గాలనే లక్ష్యంతో ఉన్నవారికి ప్రస్తుతం వినిపిస్తున్న ఏకైక మంత్రం 'ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్' . సోషల్ మీడియాలో సెలబ్రిటీల నుండి సామాన్యుల వరకు అందరూ దీని గురించి చర్చించుకుంటున్నారు. అయితే, కేవలం గంటల లెక్కన ఉపవాసం ఉంటే సరిపోతుందని చాలామంది భావిస్తుంటారు.ఇందులో మనం చేస్తున్న ఒక చిన్న పొరపాటు మన ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా బ్రేక్‌ఫాస్ట్ మానేసి రాత్రి ఆలస్యంగా తినే అలవాటు ఉంటే జాగ్రత్త పడాల్సిందే అంటున్నారు నిపుణులు. నేటి కాలంలో ఫిట్‌నెస్ పట్ల అవగాహన పెరిగింది. బరువు తగ్గడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. అందులో భాగంగానే నిర్ణీత సమయం మాత్రమే ఆహారం తీసుకుంటూ, మిగిలిన గంటలన్నీ ఉపవాసం ఉండే పద్ధతి ప్రాచుర్యం పొందింది. సాధారణంగా 16 గంటల ఉపవాసం, 8 గంటల భోజన సమయం పాటిస్తుంటారు. అయితే, ఈ క్రమంలో ఏ సమయంలో తింటున్నామనేది అత్యంత కీలకం. ఈ విషయంలో ప్రజలు చేస్తున్న పొరపాట్లు ఏంటో తెలుసుకుందాం..

మన శరీరానికి ఒక అంతర్గత గడియారం ఉంటుంది. పగలు పని చేయడానికి, రాత్రి విశ్రాంతి తీసుకోవడానికి మన అవయవాలు అలవాటు పడి ఉంటాయి. పగటిపూట ఇన్సులిన్ పనితీరు చాలా చురుగ్గా ఉంటుంది. రాత్రి అయ్యేకొద్దీ అది తగ్గుతుంది. శరీరం తనను తాను మరమ్మత్తు చేసుకునే సమయంలో మనం ఆహారం తీసుకుంటే, అది జీర్ణం కావడం కష్టమవుతుంది అంటున్నారు నిపుణులు. అంటే, మనం పగలు తినే ఆహారం శక్తిగా మారుతుంది, కానీ రాత్రి ఆలస్యంగా తినే ఆహారం కొవ్వుగా పేరుకుపోతుంది.

చాలామంది ఉదయం అల్పాహారం మానేసి, రాత్రిపూట భారీ భోజనం చేస్తున్నారు. ఇది మన శరీర జీవక్రియలకు వ్యతిరేకంగా పోరాడటమే అంటున్నారు నిపుణులు. ఉదయం 8 లేదా 10 గంటలకే ఆహారం తీసుకోవడం ప్రారంభించే 'ఎర్లీ టైమ్ రిస్ట్రిక్టెడ్ ఈటింగ్' పద్ధతి అత్యంత ప్రభావవంతమైనదని అధ్యయనాలు చెబుతున్నాయి. దీనివల్ల రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. చీకటి పడగానే మన మెదడులో 'మెలటోనిన్' అనే హార్మోన్ విడుదలవుతుంది.ఇది ఇన్సులిన్ ఉత్పత్తిని తగ్గించమని ప్యాంక్రియాస్‌కు సూచిస్తుంది. ఒకవేళ మీరు రాత్రి 9 గంటలకు భోజనం చేస్తే, ఇన్సులిన్ సరిగ్గా ఉత్పత్తి కాక రక్తంలో చక్కెర స్థాయిలు అలాగే ఉండిపోతాయి. దీనివల్ల భవిష్యత్తులో డయాబెటిస్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. బరువు తగ్గాలనుకునే వారు బ్రేక్‌ఫాస్ట్ మానేయడం కంటే రాత్రి భోజనాన్ని మానేయడం లేదా చాలా త్వరగా ముగించడం వల్ల అద్భుతమైన ఫలితాలు పొందవచ్చని సూచిస్తున్నారు నిపుణులు. సాయంత్రం 4 లేదా 6 గంటలకే భోజనం ముగించడం వల్ల, నిద్రపోయే సమయంలో శరీరం కణాల శుద్ధీకరణ ప్రక్రియను చేపడుతుంది. ఇది కొవ్వును కరిగించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

గోల్డెన్ రూల్..

"ఉదయం రాజులా, మధ్యాహ్నం యువరాజులా, రాత్రిపూట పేదవాడిలా తినాలి" అనే సూత్రాన్ని పాటిస్తే ఆరోగ్యంగా ఉండవచ్చు. గడియారాన్ని చూడటం ఆపి, సూర్యుడి గమనాన్ని అనుసరించి ఆహారం తీసుకోవడం అలవాటు చేసుకోండి. ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్ అనేది కేవలం ఎన్ని గంటలు ఆకలితో ఉన్నామనేది కాదు, ఎప్పుడు తింటున్నామనే దానిపై ఆధారపడి ఉంటుంది. మీరూ సరైన సమయంలో ఆహారం తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోండి!

## పిల్లలు మొండికేస్తున్నారా? చైనాలో వైరల్ అవుతున్న 'రివర్స్ పేరెంటింగ్'

సాధారణంగా ఏ ఇంట్లో చూసినా పిల్లలు అల్లరి చేస్తుంటే తల్లిదండ్రులు వారిని గద్దిస్తుంటారు. "అలా చేయకూడదు.. ఇలా ఉండాలి" అంటూ లెక్చర్లు ఇస్తుంటారు. క్రమశిక్షణ పేరుతో పిల్లలపై ఆంక్షలు విధిస్తుంటారు. కానీ, చైనాలోని యువ తల్లిదండ్రులు ఇప్పుడు దీనికి పూర్తి భిన్నమైన బాట పట్టారు.

పాతకాలపు పద్ధతులను పక్కన పెట్టి, పిల్లల మనస్తత్వానికి అనుగుణంగా ప్రవర్తించే 'రివర్స్ పేరెంటింగ్' అనే సరికొత్త ట్రెండ్‌ను అనుసరిస్తున్నారు. చైనాలోని చాలా ఇళ్లలో ఇప్పుడు దృశ్యం మారిపోయింది. పిల్లలు నేల మీద పడి ఏడుస్తుంటే, తల్లిదండ్రులు వారిని కొట్టడం లేదు సరికదా.. తాము కూడా వారి పక్కనే పడుకుని ఏడుస్తున్నట్లు నటిస్తున్నారు. వినడానికి వింతగా ఉన్నా, దీనినే 'రివర్స్ పేరెంటింగ్' అంటున్నారు. సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ నివేదిక ప్రకారం, యువ తల్లిదండ్రులు తమ పిల్లలతో వ్యవహరించే తీరులో విప్లవాత్మక మార్పులు తెస్తున్నారు. అధికారాన్ని చలాయించడం కంటే, బాధ్యతను నేర్పడమే ఈ పద్ధతి ముఖ్య ఉద్దేశం.

రివర్స్ పేరెంటింగ్ అంటే ఏంటి?

ఇందులో మూడు ముఖ్యమైన పద్ధతులు ఉన్నాయి.

1. రోల్ రివర్సల్

తల్లిదండ్రులు ఎప్పుడూ తామే సర్వశక్తిమంతులుగా ఉండకుండా, కొన్నిసార్లు తమ బలహీనతలను పిల్లల ముందు ప్రదర్శిస్తారు. ఉదాహరణకు, తల నొప్పోంది అని చెబితే.. ఆ చిన్నారి తన తల్లికి నీళ్లు ఇవ్వడం లేదా ఓదార్చడం వంటివి చేస్తుంది. దీనివల్ల పిల్లల్లో సానుభూతి, బాధ్యత పెరుగుతాయి.

2. పర్యవసానాల ద్వారా నేర్చుకోవడం

పిల్లలు మాట వినకుండా చలిలో సన్నటి బట్టలు వేసుకుంటామని మొండికేస్తే, వారిని వారించకుండా అలాగే వెళ్లనివ్వాలి. ఆ చలి తగిలినప్పుడు కలిగే ఇబ్బందిని వారు స్వయంగా అనుభవిస్తే, మరుసటి రోజు నుంచి వారే జాగ్రత్తగా ఉంటారు. పది మాటల కంటే ఒక అనుభవం ఎక్కువ నేర్పుతుందని ఈ పద్ధతి చెబుతోంది.

3. ప్రతిబింబ చర్య

పిల్లలు చాక్లెట్ కోసం మారాం చేస్తూ నేలపై పొర్లాడితే, పేరెంట్స్ కూడా వారి పక్కనే పడుకుని అచ్చం అలాగే ప్రవర్తించాలి. తమ ప్రవర్తనను ఇతరులు అనుకరించడం చూసి పిల్లలు ఆశ్చర్యపోతారు. తమ చర్యలు ఎంత అసహ్యంగా ఉన్నాయో వారికి అర్థమై, వెంటనే ఏడుపు ఆపేస్తారు.నేటి యువ తల్లిదండ్రులు తమ చిన్నతనంలో చాలా కఠినమైన క్రమశిక్షణలో పెరిగారు. అప్పట్లో కేవలం మాట వినడం మాత్రమే ముఖ్యం ఉండేది. కానీ, ఇప్పుడు వారు తమ పిల్లలతో స్వేచ్ఛగా మాట్లాడాలని, పరస్పర గౌరవం ఉండాలని కోరుకుంటున్నారు. అందుకే అరుపులు, కేకలు లేకుండా పిల్లలకు వాస్తవ ప్రపంచాన్ని పరిచయం చేస్తున్నారు. రివర్స్ పేరెంటింగ్ అనేది అన్ని వేళలా పనిచేసే మంత్రదండం కాదు.దీనిని వాడేటప్పుడు చాలా ఓపిక ఉండాలి. పిల్లలను గేలి చేస్తున్నట్లు కాకుండా, వారికి అవగాహన కల్పిస్తున్నట్లుగా ఉండాలి. టీనేజ్ పిల్లల కంటే చిన్న పిల్లల మీద ఈ పద్ధతి బాగా పనిచేస్తుంది. పెద్ద పిల్లలతో అయితే చర్చలు, లాజిక్ ద్వారానే ఫలితాలు వస్తాయి. అధికారం భయం ద్వారా కాకుండా, అవగాహన ద్వారా రావాలని రివర్స్ పేరెంటింగ్ చెబుతోంది. పిల్లలు మన మాట వినాలంటే, ముందు మనం వారి ప్రపంచంలోకి వెళ్లాలి. ఈ సరికొత్త ట్రెండ్ మన దేశంలో కూడా మెల్లగా మొదలవుతోంది.

# బైక్‌లకు ఈ రంగురంగుల జెండాలను ఎందుకు కడతారో

ఈ మధ్య కాలంలో లాంగ్ రైడ్స్ వెళ్లేందుకు చాలా మంది ఇష్టపడుతున్నారు. బిజీ లైఫ్ నుంచి బయటపడి నేచర్‌ను ఎక్స్‌ప్లోర్ చేసేందుకు చాలా మంది లడక్ వంటి ట్రిప్స్‌కు వెళ్తున్నారు. అయితే ఇలా ట్రిప్‌కు వెళ్లే చాలా మంది బైక్స్, కార్లకు కొన్ని రంగురంగుల జెండాలను మీరు చూసే ఉంటారు. ఇంతకు ఈ జెండాలు ఏంటి, వీటిని ఎందుకు ఇలా కట్టుకుంటారని మీరెప్పుడైనా ఆలోచించారా? అయితే ఇవి ఎందుకు కడతారో.. వీటి వెనక ఉన్న రహస్యం ఏంతో ఇప్పుడు చాలా మంది లాంగ్ రైడ్స్ కు వెళ్లే బైక్స్, కార్లకు కొన్ని రంగురంగుల ఫ్లాగ్స్ ఉంటాయి. వీటిని ఫ్యాషన్, స్టైల్ కోసం కట్టుకుంటారని చాలా మంది అనుకుంటారు. కానీ దీని వెనుక వేరే కారణం ఉంది. వీటిని టిబెటన్ ప్రార్థన జెండాలు అంటారు. ఈ టిబెటన్ ఫ్లాగ్స్ బౌద్ధ సంప్రదాయం, మత విశ్వాసం, ప్రకృతి పట్ల గౌరవాన్ని సూచిస్తాయి. అలాగే, జెండాల్లోని ఐదు రంగులు ఐదు అంశాలు, ఐదు దిశలను సూచిస్తాయి. నివేదికల ప్రకారం.. ఈ జెండాల్లో ఉన్న ఒక్కో రంగుకు ఒక్కో ప్రత్యేక ఉంటుంది.

చాలా మంది లాంగ్ రైడ్స్ కు వెళ్లే బైక్స్, కార్లకు కొన్ని రంగురంగుల ఫ్లాగ్స్ ఉంటాయి. వీటిని ఫ్యాషన్, స్టైల్ కోసం కట్టుకుంటారని చాలా మంది అనుకుంటారు. కానీ దీని వెనుక వేరే కారణం ఉంది. వీటిని టిబెటన్ ప్రార్థన జెండాలు అంటారు. ఈ టిబెటన్ ఫ్లాగ్స్ బౌద్ధ సంప్రదాయం, మత విశ్వాసం, ప్రకృతి పట్ల గౌరవాన్ని సూచిస్తాయి. అలాగే, జెండాల్లోని ఐదు రంగులు ఐదు అంశాలు, ఐదు దిశలను సూచిస్తాయి. నివేదికల ప్రకారం.. ఈ జెండాల్లో ఉన్న ఒక్కో రంగుకు ఒక్కో ప్రత్యేక ఉంటుంది.

ఈ జెండాలలోని ఐదు రంగులు ఐదు మూలకాలను సూచిస్తాయి. మొదటి రంగు నీలం, ఇది ఆకాశం, తూర్పు దిశను సూచిస్తుంది. తెలుపు రంగు గాలి, పశ్చిమ దిశను సూచిస్తుంది. ఎరుపు రంగు అగ్నిని, దక్షిణ దిశను సూచిస్తుంది. ఆకుపచ్చ నీరు, ఉత్తర దిశను సూచిస్తుంది. పసుపు భూమి కేంద్రాన్ని సూచిస్తుంది. బౌద్ధ విశ్వాసాలతో ముడిపడి ఉన్న ఈ జెండాలను శాంతి, కరుణను చిహ్నంగా భావిస్తారు.

ఈ జెండాలలోని ఐదు రంగులు ఐదు మూలకాలను సూచిస్తాయి. మొదటి రంగు నీలం, ఇది ఆకాశం, తూర్పు దిశను సూచిస్తుంది. తెలుపు రంగు గాలి, పశ్చిమ దిశను సూచిస్తుంది. ఎరుపు రంగు అగ్నిని, దక్షిణ దిశను సూచిస్తుంది. ఆకుపచ్చ నీరు, ఉత్తర దిశను సూచిస్తుంది. పసుపు భూమి కేంద్రాన్ని సూచిస్తుంది. బౌద్ధ విశ్వాసాలతో ముడిపడి ఉన్న ఈ జెండాలను శాంతి, కరుణను చిహ్నంగా భావిస్తారు.




టిబెటన్ బాషలో వీటిని దార్–చో అని పిలుస్తారు. దార్ అంటే జీవితం, సంపద, శ్రేయస్సు, ఆరోగ్యం అని అర్థం, అయితే చో అంటే అన్ని జీవులు అని అర్థం. ఈ జెండాలు గాలిలో ఎగురుతున్నప్పుడు, వాటి శక్తి చాలా దూరం వ్యాపించి, అందరికీ శ్రేయస్సును తెస్తుందని నమ్ముతారు. అందుకే వాహనాలకు ముందు వీటిని కడతారు.

టిబెటన్ బాషలో వీటిని దార్–చో అని పిలుస్తారు. దార్ అంటే జీవితం, సంపద, శ్రేయస్సు, ఆరోగ్యం అని అర్థం, అయితే చో అంటే అన్ని జీవులు అని అర్థం. ఈ జెండాలు గాలిలో ఎగురుతున్నప్పుడు, వాటి శక్తి చాలా దూరం వ్యాపించి, అందరికీ శ్రేయస్సును తెస్తుందని నమ్ముతారు. అందుకే వాహనాలకు ముందు వీటిని కడతారు.

ఈ జెండాలపై ఉండే రాతలకు అర్థం ఏంటి: ఈ జెండాలపై టిబెటన్ లిపిలో ఓం మణి పద్మే హమ్ అని రాసి ఉంటుంది. దీనిలోని ఓం అనేది అత్యంత పవిత్రమైన పదం, అలాగే మణి అంటే రత్నం, పద్మే అంటే కమలం, హమ్ అంటే జ్ఞానోదయం పొందిన ఆత్మ. ఇది కరుణ, నైతికత, ఓర్పు, కృషి, త్యాగం, జ్ఞానం వంటి విలువల కలయిక. ధ్యానం సమయంలో మంత్రాన్ని జపించడం వల్ల అహం, అసూయ, అజ్ఞానం, దురాశ అన్ని తొలగిపోతాయని ప్రజలు నమ్ముతారు.

ఈ జెండాలపై ఉండే రాతలకు అర్థం ఏంటి: ఈ జెండాలపై టిబెటన్ లిపిలో ఓం మణి పద్మే హమ్ అని రాసి ఉంటుంది. దీనిలోని ఓం అనేది అత్యంత పవిత్రమైన పదం, అలాగే మణి అంటే రత్నం, పద్మే అంటే కమలం, హమ్ అంటే జ్ఞానోదయం పొందిన ఆత్మ. ఇది కరుణ, నైతికత, ఓర్పు, కృషి, త్యాగం, జ్ఞానం వంటి విలువల కలయిక. ధ్యానం సమయంలో మంత్రాన్ని జపించడం వల్ల అహం, అసూయ, అజ్ఞానం, దురాశ అన్ని తొలగిపోతాయని ప్రజలు నమ్ముతారు.

వీటిని బైక్స్ పై ఎందుకు కడతారు: ఓం మణి పద్మే హమ్ అనే మంత్రం ఉన్న ఈ జెండాలను బైక్‌కు ముందు బాగంలో కట్టడం వల్ల అవి గాలికి ఎగురుతున్నప్పుడు దానిపై ఉన్న మంత్రం నుంచి వెలువడే శక్తి మనకు నేరుగా తాకుతుంది. ఇది మనల్ని అన్ని ప్రమాదాల నుండి రక్షిస్తుందని, ఈ మంత్రాల సానుకూలత వాతావరణంలోకి కలిసి ప్రవహిస్తుందని చాలా మంది నమ్ముతారు. అందుకే ఈ జెండాలను బైక్‌లపై కడతారు. టిబెటన్లు వీటిని చాలా పవిత్రంగా భావిస్తారు. అలాగే వీటిని చెత్తలోగాని, నేలపైకాని అస్సలు వేయరు.

వీటిని బైక్స్ పై ఎందుకు కడతారు: ఓం మణి పద్మే హమ్ అనే మంత్రం ఉన్న ఈ జెండాలను బైక్‌కు ముందు బాగంలో కట్టడం వల్ల అవి గాలికి ఎగురుతున్నప్పుడు దానిపై ఉన్న మంత్రం నుంచి వెలువడే శక్తి మనకు నేరుగా తాకుతుంది. ఇది మనల్ని అన్ని ప్రమాదాల నుండి రక్షిస్తుందని, ఈ మంత్రాల సానుకూలత వాతావరణంలోకి కలిసి ప్రవహిస్తుందని చాలా మంది నమ్ముతారు. అందుకే ఈ జెండాలను బైక్‌లపై కడతారు. టిబెటన్లు వీటిని చాలా పవిత్రంగా భావిస్తారు. అలాగే వీటిని చెత్తలోగాని, నేలపైకాని అస్సలు వేయరు.

# ఈ భారతీయ ఆలయాల్లో మగవారికి నో ఎంట్రీ! మహిళలకు మాత్రమే ప్రవేశం..



భారతదేశం ఆధ్యాత్మికతకు, విభిన్న సంప్రదాయాలకు నిలయం. మన దేశంలో ప్రతి ఆలయానికి ఒక విశిష్ట చరిత్ర, ఆచార వ్యవహారాలు ఉంటాయి. కొన్ని సంవత్సరాల క్రితం శబరిమల ఆలయ ప్రవేశం విషయంలో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చ జరిగింది. ప్రభుత్వాలు, కోర్టులు కూడా స్పందించాయి.

ఈ భారతీయ ఆలయాల్లో మగవారికి నో ఎంట్రీ! మహిళలకు మాత్రమే ప్రవేశం..

సమానత్వం కోరుకునే వారు ఒకవైపు, సంప్రదాయాలను గౌరవించాలని కోరే వారు మరొకవైపు నిలిచారు. అయితే, భారతదేశంలోని ఆలయాలు కేవలం మహిళలను మాత్రమే నియంత్రించవు; కొన్ని ఆలయాల్లో పురుషుల ప్రవేశంపై కూడా కఠినమైన ఆంక్షలు ఉన్నాయి. కొన్ని చోట్ల అసలు పురుషులే అడుగుపెట్టకూడదు. స్త్రీ శక్తిని గౌరవిస్తూ, కేవలం మహిళలకు మాత్రమే ప్రాధాన్యం ఇచ్చే ఆ అద్భుత ఆలయాలు ఎక్కడ ఉన్నాయో తెలుసుకుందాం..

భారతదేశంలోని ఆలయాలు వివక్షను చూపవు, కానీ అవి కాలక్రమేణా వస్తున్న నియమ నిబంధనలను, సంప్రదాయాలను అనుసరిస్తాయి. స్త్రీ మూర్తిని దేవతగా ఆరాధించే మన సంస్కృతిలో, కొన్ని పవిత్ర క్షేత్రాలు కేవలం మహిళల కోసమే కేటాయించబడ్డాయి. అనాదిగా వస్తున్న ఆచారాల ప్రకారం ఆయా సమయాల్లో పురుషులు అక్కడ అడుగుపెట్టడం నిషేధం.

1. అట్టుకల్ భగవతి ఆలయం, కేరళ

తిరువనంతపురంలోని ఈ ఆలయం 'మహిళల శబరిమల'గా ప్రసిద్ధి చెందింది. ఇక్కడ జరిగే 'అట్టుకల్ పొంగల' వేడుక గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించుకుంది. లక్షలాది మంది మహిళలు ఏకమై అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పిస్తారు. ఈ ఉత్సవ సమయంలో ఆలయ పరిసరాల్లోకి పురుషులకు అనుమతి ఉండదు. కేవలం మహిళల భక్తిని, శక్తిని చాటిచెప్పే సంప్రదాయం ఇది.

2. చక్కులత్తుకావు ఆలయం, కేరళ

దుర్గాదేవికి అంకితం చేయబడిన ఈ ఆలయంలో ప్రతి ఏటా 'నారీ పూజ' నిర్వహిస్తారు. స్త్రీలను గౌరవించే ఈ పండుగ రోజున పురుషులు ఆలయ ప్రాంగణంలోకి రాకూడదు. "స్త్రీలు పూజింపబడే చోట దేవతలు కొలువై ఉంటారు" అనే నానుడిని ఈ ఆలయం అక్షరాలా పాటిస్తుంది.

3. కామాఖ్య ఆలయం, అస్సాం

భారతదేశంలోని అత్యంత శక్తివంతమైన శక్తి పీఠాలలో ఇదొకటి. సతీదేవి యోని భాగం ఇక్కడ పడిందని భక్తుల నమ్మకం. ఈ ఆలయం స్త్రీత్వానికి, రుతుచక్రానికి ప్రతీకగా నిలుస్తుంది. ప్రతి ఏటా 'అంబుబాచి మేళా' సమయంలో అమ్మవారు రుతుసమయంలో ఉన్నారని భావించి మూడు రోజుల పాటు ఆలయాన్ని మూసివేస్తారు. ఆ సమయంలో పురుషులు లోపలికి వెళ్లడం నిషిద్ధం.

4. కుమారి అమ్మన్ ఆలయం, తమిళనాడు

కన్యాకుమారిలో వెలిసిన ఈ ఆలయంలో పార్వతీ దేవి అవతారమైన కన్యాకుమారి దేవిని ఆరాధిస్తారు. వివాహితులైన పురుషులకు ఆలయ గర్భాలయంలోకి ప్రవేశం ఉండదు. సంన్యాసులు మాత్రమే ద్వారం వరకు వెళ్లగలరు. కన్యాత్వానికి ప్రతీక అయిన ఈ అమ్మవారిని కేవలం మహిళలు మాత్రమే గర్భాలయం వద్ద పూజించగలరు.

5. బ్రహ్మ ఆలయం, రాజస్థాన్

పుష్కర్ లో ఉన్న ఈ ఏకైక బ్రహ్మ దేవుడి ఆలయంలోకి వివాహితులైన పురుషులు వెళ్లకూడదు. పురాణాల ప్రకారం, ఒక యజ్ఞం చేసే సమయంలో సరస్వతీ దేవి రావడం ఆలస్యం కావడంతో, బ్రహ్మ దేవుడు గాయత్రి దేవిని వివాహం చేసుకుని యజ్ఞం పూర్తి చేస్తారు. దీనిపై కోపగించిన సరస్వతీ దేవి.. వివాహితులైన పురుషులు గర్భాలయంలోకి ప్రవేశిస్తే వారి వైవాహిక జీవితంలో ఇబ్బందులు ఎదురవుతాయని శపించారట.

6. సంతోషీ మాత ఆలయం, జోధ్‌పూర్

జోధ్‌పూర్‌లోని ఈ ఆలయంలో శుక్రవారం రోజున పురుషులకు ప్రవేశం ఉండదు. సంతోషీ మాతను ప్రసన్నం చేసుకోవడానికి మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి పూజలు చేస్తారు.

## భగవంతుడా.. పెంపుడు కుక్క చేసిన పనికి ఏకంగా 4 అవయవాలు కోల్పోయిన మహిళ..


పెంపుడు కుక్కే కదా అని ప్రేమగా దగ్గరకు తీసుకుంటే.. ఏం చేసిందంటే

మనుషులకు అత్యంత విశ్వాసపాత్రమైన జంతువు కుక్క. కానీ, అదే కుక్క చూపించే అతి ప్రేమ ఒక్కోసారి ఊహించని ప్రాణసంకటంగా మారుతుందని బ్రిటన్‌కు చెందిన మంజిత్ సంఘా ఉదంతం నిరూపిస్తోంది. తన పెంపుడు కుక్క ఒక చిన్న గాయంపై నాకడం వల్ల, ఆమె శరీరంలోకి ప్రవేశించిన బ్యాక్టీరియా 'సెప్సిస్'కు దారితీసింది. కేవలం 24 గంటల్లోనే ఆమె కోమాలోకి వెళ్లిపోగా, ప్రాణాలను కాపాడేందుకు వైద్యులు ఆమె రెండు చేతులను, రెండు కాళ్లను తొలగించాల్సి వచ్చింది. యూకేకు చెందిన 52 ఏళ్ల మంజిత్ సంఘా జీవితం ఒక్క రోజులోనే తలకిందులైంది. జూలై 2025లో జరిగిన ఈ ఘటనలో, కేవలం కుక్క నాకడం వల్ల ఆమె రక్తంలోకి ఝుజూఅశీఎవ్‌శీజూష్ట్రుస్త్రు ఝుఅఱఎశీతీంబం అనే బ్యాక్టీరియా ప్రవేశించింది. ఈ భయంకరమైన పరిస్థితికి కారణమేంటి? అసలు సెప్సిస్ లక్షణాలు ఎలా ఉంటాయో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.

అసలేం జరిగింది?

శనివారం వరకు కుక్కతో ఆడుకున్న మంజిత్, ఆదివారం నాటికి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. సోమవారం నాటికి ఆమె చేతులు, కాళ్లు మంచులా చల్లబడిపోయాయి, పెదవులు నీలం రంగులోకి మారి శ్వాస తీసుకోవడం కష్టమైంది. ఆసుపత్రిలో చేరిన ఆమెకు ఆరు సార్లు గుండెపోటు (ఝుతీసఱఝుష ూాతీతీవర్) వచ్చింది. ఇన్ఫెక్షన్ ఇతర అవయవాలకు పాకకుండా ఉండేందుకు వైద్యులు ఆమె రెండు చేతులను, మోకాళ్ల కింద వరకు రెండు కాళ్లను తొలగించారు.

సెప్సిస్ అంటే ఏమిటి?

సెప్సిస్ అనేది ఒక ఇన్ఫెక్షన్‌కు మన శరీరం స్పందించే ప్రాణాంతక స్థితి. ఇన్ఫెక్షన్ సోకినప్పుడు మన రోగనిరోధక వ్యవస్థ పొరపాటున ఆరోగ్యకరమైన కణజాలాలను, అవయవాలను నాశనం చేయడం ప్రారంభిస్తుంది. దీనివల్ల శరీరం అంతటా వాపు (×అటశ్రీఝఎఝ్‌అశీఅ) ఏర్పడి, రక్తపోటు పడిపోతుంది. దీనినే 'సెప్టిక్ షాక్' అంటారు.

ముఖ్యమైన లక్షణాలు:

చర్మంపై ఎరుపు రంగు దద్దుర్లు లేదా మచ్చలు రావడం.
విపరీతమైన చలి, వణుకు లేదా జ్వరం.
శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది.
గుండె వేగంగా కొట్టుకోవడం.
మూత్ర విసర్జన తగ్గిపోవడం.
విపరీతమైన అలసట గందరగోళం.

జాగ్రత్తలు:

కుక్కల నోటిలో ఉండే బ్యాక్టీరియా వాటికి హాని చేయదు కానీ, మన శరీరంలో చిన్న గాయాలు లేదా గీతలు ఉన్నప్పుడు అవి నాకితే ఆ బ్యాక్టీరియా నేరుగా రక్తంలోకి వెళ్తుంది. కాబట్టి, పెంపుడు జంతువులతో ఆడుకునేటప్పుడు గాయాలు ఉంటే జాగ్రత్తగా ఉండాలి. లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా వెంటనే వైద్యుడిని సంప్రదించాలి.

## శుభాలు కలగాలంటే హోలీకి ముందే మీ ఇంటి నుంచి ఈ వస్తువులను తొలగించండి..!

వాస్తు శాస్త్రం ప్రకారం, హోలీకి ముందు ఇంటిని శుభ్రపరచి కొన్ని అనవసర వస్తువులను తొలగించడం వల్ల శుభశక్తి ప్రవాహం పెరిగి, ఆనందం, శ్రేయస్సు కలుగుతాయని నమ్మకం. ఇంటి శుభ్రపరచడం కేవలం దుమ్ము, ధూళిని తొలగించడమే కాదు; ప్రతికూల శక్తిని దూరం చేసి, కొత్త ఆశలు, సానుకూలతను ఆహ్వానించే ప్రక్రియ కూడా. అందుకే హోలీకి ముందు ఈ క్రింది విషయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించడం మంచిదని వాస్తు సూచిస్తుంది.

వేద పంచాంగం ప్రకారం 2026లో మార్చి 4న దేశవ్యాప్తంగా హోలీ పండుగను ఉత్సాహంగా జరుపుకుంటారు. రంగుల సందడి, మిఠాయిల రుచులు మాత్రమే కాదు.. ఇంటి శుభ్రత, సానుకూలత, శాంతి కూడా ఈ పవిత్ర పండుగలో ముఖ్యమైన భాగాలు.

వాస్తు శాస్త్రం ప్రకారం, హోలీకి ముందు ఇంటిని శుభ్రపరచి కొన్ని అనవసర వస్తువులను తొలగించడం వల్ల శుభశక్తి ప్రవాహం పెరిగి, ఆనందం, శ్రేయస్సు కలుగుతాయని నమ్మకం. ఇంటి శుభ్రపరచడం కేవలం దుమ్ము, ధూళిని తొలగించడమే కాదు; ప్రతికూల శక్తిని దూరం చేసి, కొత్త ఆశలు, సానుకూలతను ఆహ్వానించే ప్రక్రియ కూడా. అందుకే హోలీకి ముందు ఈ క్రింది విషయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించడం మంచిదని వాస్తు సూచిస్తుంది.

వేద పంచాంగం ప్రకారం 2026లో మార్చి 4న దేశవ్యాప్తంగా హోలీ పండుగను ఉత్సాహంగా జరుపుకుంటారు. రంగుల సందడి, మిఠాయిల రుచులు మాత్రమే కాదు.. ఇంటి శుభ్రత, సానుకూలత, శాంతి కూడా ఈ పవిత్ర పండుగలో ముఖ్యమైన భాగాలు.

వాస్తు శాస్త్రం ప్రకారం, హోలీకి ముందు ఇంటిని శుభ్రపరచి కొన్ని అనవసర వస్తువులను తొలగించడం వల్ల శుభశక్తి ప్రవాహం పెరిగి, ఆనందం, శ్రేయస్సు కలుగుతాయని నమ్మకం. ఇంటి శుభ్రపరచడం కేవలం దుమ్ము, ధూళిని తొలగించడమే కాదు; ప్రతికూల శక్తిని దూరం చేసి, కొత్త ఆశలు, సానుకూలతను ఆహ్వానించే ప్రక్రియ కూడా. అందుకే హోలీకి ముందు ఈ క్రింది విషయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించడం మంచిదని వాస్తు సూచిస్తుంది.

1. ఎండిపోయిన మొక్కలను తొలగించండి..

వాస్తు ప్రకారం ఇంట్లో ఎండిన లేదా చనిపోయిన మొక్కలు ఉండటం ప్రతికూలతకు సంకేతంగా భావిస్తారు. ముఖ్యంగా తులసి, మనీ ప్లాంట్ వంటి పవిత్ర లేదా శుభప్రదమైన మొక్కలు ఎండిపోతే వెంటనే తొలగించాలి. వాటి స్థానంలో కొత్త ఆకుపచ్చ మొక్కలను నాటడం ద్వారా ఇంట్లో సానుకూల శక్తి పెరుగుతుంది.

. చాలా పాతవి లేదా ఉపయోగించలేని చెప్పులు, బూట్లు ఇంట్లో నిల్వ ఉంచడం మంచిది కాదు. వాస్తు నమ్మకాల ప్రకారం ఇవి మానసిక ఒత్తిడి, అశాంతి, ప్రతికూల శక్తిని పెంచుతాయి. హోలీకి ముందు అలాంటి వస్తువులను తొలగించడం ద్వారా ఇంటిని శుభ్రంగా, తేలికగా ఉంచవచ్చు.

2. పాత, చిరిగిన చెప్పులు, బూట్లు చాలా పాతవి లేదా ఉపయోగించలేని చెప్పులు, బూట్లు ఇంట్లో నిల్వ ఉంచడం మంచిది కాదు. వాస్తు నమ్మకాల ప్రకారం ఇవి మానసిక ఒత్తిడి, అశాంతి, ప్రతికూల శక్తిని పెంచుతాయి. హోలీకి ముందు అలాంటి వస్తువులను తొలగించడం ద్వారా ఇంటిని శుభ్రంగా, తేలికగా ఉంచవచ్చు.

పగిలిన అద్దాలు లేదా గాజు వస్తువులు ఇంట్లో ఉంచడం అశుభంగా భావిస్తారు. ఇవి సానుకూల శక్తి ప్రవాహాన్ని అడ్డుకుంటాయని వాస్తు చెబుతోంది. అలాంటి వస్తువులను హోలీకి ముందు తొలగించడం ద్వారా వాస్తు దోషాలు తగ్గుతాయని విశ్వసిస్తారు.

3. పగిలిన గాజు, అద్దాలు.. పగిలిన అద్దాలు లేదా గాజు వస్తువులు ఇంట్లో ఉంచడం అశుభంగా భావిస్తారు. ఇవి సానుకూల శక్తి ప్రవాహాన్ని అడ్డుకుంటాయని వాస్తు చెబుతోంది. అలాంటి వస్తువులను హోలీకి ముందు తొలగించడం ద్వారా వాస్తు దోషాలు తగ్గుతాయని విశ్వసిస్తారు.

# బంగారం ధరలు

| | | |
|---|---|---|
| హైదరాబాద్ | ₹1,60,750.00 | ₹1,62,750.00 |
| ముంబయి | ₹1,59,785.00 | ₹1,58,785.00 |
| న్యూఢిల్లీ | ₹1,59,895.00 | ₹1,58,895.00 |



# నేడు రూ.30వేలతో గడిచే ఇల్లు.. పదేళ్ల తర్వాత గడవాలంటే ఎంత కావాలో తెలుసా?




నేడు పెరిగిన ఖర్చులకు ఒక సామాన్య మధ్యతరగతి కుటుంబం గౌరవప్రదంగా జీవించాలంటే నెలకు కనీసం రూ. 30,000 ఖర్చు అవుతోంది. ఇంటి అద్దె, కిరాణా సరుకులు, కరెంట్ బిల్లులు, పిల్లల చదువులు, ఇతర అవసరాలన్నీ కలిపితే ఈ మొత్తం వారికి సరిపోతోంది. ఈరోజు ఈ రూ. 30,000తో గడుస్తున్న జీవితం, సరిగ్గా పదేళ్ల తర్వాత కూడా అంతే మొత్తంతో గడుస్తుందని అనుకుంటే పప్పులో కాలేసినట్టే. కాలం గడిచేకొద్దీ ఆదాయం పెరుగుతుంది, కానీ దానికంటే వేగంగా ఖర్చులు పెరిగిపోతాయి. భవిష్యత్తులో మీ జీవనశైలిని కాపాడుకోవాలంటే ఇప్పటి నుండే పక్కా ప్లానింగ్ అవసరం. ఆ ఆర్థిక రహస్యాలతో కూడిన కథనం ఇక్కడ ఉంది:మీరు ఇప్పుడు నెలకు రూ. 30,000 సంపాదిస్తూ హాయిగా ఉంటున్నారా? అయితే పదేళ్ల తర్వాత మీ పరిస్థితి ఏంటో ఎప్పుడైనా ఆలోచించారా? అదే జీవనశైలిని కొనసాగించాలంటే పదేళ్ల తర్వాత మీరు ఇప్పుడు ఖర్చు చేస్తున్న దానికి దాదాపు రెట్టింపు మొత్తం చెల్లించాల్సి వస్తుంది. మనం సంపాదించే ప్రతి రూపాయి విలువ కాలంతో పాటు తగ్గిపోతుంటుంది. ఈ నిశ్శబ్ద శత్రువు పేరు 'ద్రవ్యోల్బణం'. దీని ప్రభావం మీ నెలవారీ బడ్జెట్ పై ఎలా ఉంటుందో తెలిస్తే మీరు ఈరోజే పొదుపు మంత్రం మొదలుపెడతారు. ఆ షాకింగ్ లెక్కలు ఇప్పుడు చూద్దాం.

సాధారణంగా మన దేశంలో ద్రవ్యోల్బణం ఏటా సగటున 6% నుండి 8% వరకు పెరుగుతుంటుంది. ఒకవేళ మనం 7% ద్రవ్యోల్బణాన్ని ప్రాతిపదికగా తీసుకుంటే:

ప్రస్తుత ఖర్చు: రూ. 30,000 (నెలకు)

పదేళ్ల తర్వాత అవసరమయ్యే మొత్తం: సుమారు రూ. 59,015 (నెలకు)

అంటే సరిగ్గా పదేళ్ల తర్వాత మీరు ఇప్పుడు చేస్తున్న ఖర్చు కంటే అదనంగా రూ. 25,015 ఖర్చు చేయాల్సి ఉంటుంది. అంటే మీ ఖర్చు దాదాపు 100% పెరుగుతుందన్నమాట. అప్పుడు మీ ఆదాయం కూడా అదే స్థాయిలో పెరగకపోతే, మీ జీవన ప్రమాణాలు దారుణంగా పడిపోయే ప్రమాదం ఉంది.

పెరుగుతున్న ధరలను తట్టుకోవాలంటే కేవలం ఖర్చులు తగ్గించుకుంటే సరిపోదు, తెలివైన ఆర్థిక ప్రణాళికలు అవసరం.ఆదాయం మరియు ద్రవ్యోల్బణం: ధరలు పెరిగే వేగానికి అనుగుణంగా మీ ఆదాయం కూడా పెరిగేలా చూసుకోవాలి.

# వ్యాపారం

## అప్పుగా డబ్బులు ఇచ్చేటప్పుడు ఇది గుర్తు పెట్టుకోండి.. లేదంటే మీరు జైలుకే.!




అప్పుగా డబ్బు ఇచ్చేటప్పుడు జాగ్రత్త! రూ. 20,000 మించి నగదు రూపంలో అప్పు ఇస్తే, దాని ఆదాయ వనరు, పన్ను చెల్లింపుల వివరాలు కోర్టుకు సమర్పించాల్సి వస్తుంది. ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం, ఈ రుజువులు లేకపోతే చెక్ బౌన్స్ కేసులు కొట్టేస్తారు. అప్పు ఇచ్చే ముందు ఈ నిబంధనలను తప్పక గుర్తుంచుకోండి. వీశీఅవఎ: అప్పుగా డబ్బులు ఇచ్చేటప్పుడు ఇది గుర్తు పెట్టుకోండి.. లేదంటే మీరు జైలుకే.!

సాధారణంగా ప్రజలు ఒకరికి డబ్బు అప్పుగా ఇచ్చినప్పుడు, తిరిగి చెల్లించని పక్షంలో చెక్ బౌన్స్ కేసు వేయవచ్చనే ఉద్దేశంతో ఒక ఖాళీ చెక్కును తీసుకుంటారు. అయితే, ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన ఒక ముఖ్యమైన తీర్పు నగదు అప్పులకు సంబంధించిన నిబంధనలను స్పష్టం చేసింది. ఈ తీర్పు ప్రకారం, అప్పు ఇచ్చేటప్పుడు కొన్ని కీలక విషయాలను పరిగణనలోకి తీసుకోవాలి. ఒక సందర్భంలో, ఒక వ్యక్తి మరొకరికి పది లక్షల రూపాయలు అప్పుగా ఇచ్చి, తిరిగి చెల్లించకపోవడంతో చెక్ బౌన్స్ కేసు వేశారు. అయితే, కోర్టు అప్పు తీసుకున్న వ్యక్తిని కాకుండా అప్పు ఇచ్చిన వ్యక్తిని పలు ప్రశ్నలు అడిగింది. అంత పెద్ద మొత్తాన్ని ఎలా ఇచ్చారు? అని అడిగినప్పుడు, అతను నగదు రూపంలో ఇచ్చానని బదులిచ్చాడు. అప్పుడు కోర్టు, ఆ నగదుకు ఆదాయ వనరు ఏమిటి, దానికి పన్ను చెల్లిస్తున్నారా లేదా అని అడిగింది. ఈ రెండు ప్రశ్నలకు అప్పు ఇచ్చిన వ్యక్తి సరైన సమాధానాలు ఇవ్వలేకపోవడంతో, కోర్టు ఆ కేసును కొట్టివేసింది.

ఈ తీర్పు ద్వారా మీకు అర్థమైంది ఏంటంటే, ఎవరికైనా రూ. 20,000 కన్నా ఎక్కువ మొత్తాన్ని అప్పుగా ఇచ్చినప్పుడు, ఆ మొత్తానికి సంబంధించిన ఆదాయ వనరును కోర్టుకు తప్పనిసరిగా వివరించాల్సి ఉంటుంది. అంతేకాకుండా, ఆ ఆదాయంపై పన్ను చెల్లిస్తున్నారా లేదా అనే రుజువులను కూడా సమర్పించాలి. అందువల్ల, ఎవరికైనా డబ్బు అప్పు ఇచ్చే ముందు ఈ చట్టపరమైన నిబంధనలను గుర్తుంచుకోవడం, అనవసరమైన చిక్కులను నివారించడానికి సాధారణంగా డబ్బులు అప్పు ఇవ్వడం మానుకోవాలి.

# క్రీడలు

## మిండియాకు కలిసొస్తున్న 19 ఏళ్ల నాటి సెంటిమెంట్..



టీ20 వరల్డ్ కప్ 2026 సూపర్-8 పోరులో సౌతాఫ్రికా చేతిలో టీమిండియా ఘోరంగా ఓడిపోవడం కోట్లాది మంది అభిమానులను కలిచివేసింది. 76 పరుగుల భారీ తేడాతో ఓటమి పాలవ్వడం, రన్ రేట్ దారుణంగా పడిపోవడంతో భారత్ ఇక ఇంటికేనా? అనే సందేహాలు మొదలయ్యాయి. టీ20 వరల్డ్ కప్ 2026 సూపర్-8 పోరులో సౌతాఫ్రికా చేతిలో టీమిండియా ఘోరంగా ఓడిపోవడం కోట్లాది మంది అభిమానులను కలిచివేసింది. 76 పరుగుల భారీ తేడాతో ఓటమి పాలవ్వడం, రన్ రేట్ దారుణంగా పడిపోవడంతో భారత్ ఇక ఇంటికేనా? అనే సందేహాలు మొదలయ్యాయి. కానీ క్రికెట్ చరిత్రను తరచి చూస్తే ఒక ఆసక్తికరమైన సెంటిమెంట్ ఇక్కడ కనిపిస్తోంది. ఒక్కోసారి గెలవాలంటే ఓడాలి.. అలా ఓడి గెలిచేవాడినే నిజమైన మొనగాడు అనే సినిమా డైలాగ్ ఇప్పుడు టీమిండియాకు అతికినట్టు సరిపోతుంది. ఈ ఓటమే భారత్‌ను విశ్వవిజేతగా నిలబెట్టబోతుందా? అంటే 19 ఏళ్ల క్రితం నాటి చరిత్ర అవుననే చెబుతోంది.

సరిగ్గా 19 ఏళ్ల క్రితం అంటే 2007లో జరిగిన తొలి టీ20 వరల్డ్ కప్‌లో కూడా టీమిండియా పరిస్థితి ఇట్టాగే ఉంది. అప్పుడు కూడా గ్రూప్ స్టేజ్‌లో అదరగొట్టిన భారత్, సెకండ్ రౌండ్ (సూపర్-8)లో తన తొలి మ్యాచ్‌ను న్యూజిలాండ్ చేతిలో ఓడిపోయింది. ఆ ఓటమితో అప్పట్లో కూడా అందరూ భారత్ పని అయిపోయిందని అనుకున్నారు. కానీ అక్కడే అసలు మలుపు తిరిగింది. ఆ తర్వాత జరిగిన మ్యాచ్‌ల్లో ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికాలపై సంచలన విజయాలు సాధించి సెమీస్‌కు దూసుకెళ్లింది. ఆపై సెమీస్‌లో ఆస్ట్రేలియాను, ఫైనల్లో పాకిస్థాన్‌ను మట్టికరిపించి తొలి టీ20 ప్రపంచకప్‌ను ముద్దాడింది.

ప్రస్తుతం 2026 వరల్డ్ కప్‌లోనూ సీన్ అలాగే రిపీట్ అవుతోంది. సూపర్-8లో తొలి మ్యాచ్‌ను సౌతాఫ్రికాకు అప్పగించేసిన భారత్, ఇప్పుడు 2007 నాటి మ్యాజిక్‌ను రిపీట్ చేసే అవకాశం ఉంది.

## భారత్ ఓపెనింగ్ దరిద్రం.. 20 జట్లలో టీమిండియాదే అత్యంత చెత్త రికార్డు



సౌతాఫ్రికా చేతిలో 76 పరుగుల తేడాతో ఎదురైన ఘోర పరాజయం టీమిండియా పరువును బజారున పడేసింది. ఈ ఓటమి తర్వాత సోషల్ మీడియాలో నెటిజన్లు భారత జట్టును ఒక ఆట ఆడుకుంటున్నారు. సెమీఫైనల్ వెళ్లడం ఇప్పుడు భారత్‌కు ఒక హిమాలయ పర్వతాన్ని ఎక్కినంత కష్టంగా మారింది. సౌతాఫ్రికా చేతిలో 76 పరుగుల తేడాతో ఎదురైన ఘోర పరాజయం టీమిండియా పరువును బజారున పడేసింది. ఈ ఓటమి తర్వాత సోషల్ మీడియాలో నెటిజన్లు భారత జట్టును ఒక ఆట ఆడుకుంటున్నారు. సెమీఫైనల్ వెళ్లడం ఇప్పుడు భారత్‌కు ఒక హిమాలయ పర్వతాన్ని ఎక్కినంత కష్టంగా మారింది. మిగిలిన రెండు మ్యాచ్‌లలో గెలవడంతో పాటు, పాతాళానికి పడిపోయిన రన్ రేట్‌ను కూడా సరిచేసుకోవాలి. అయితే ఈ దారుణ పరిస్థితులకు ప్రధాన కారణం మన ఓపెనర్లు అని గణాంకాలు చెబుతున్నాయి. ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ జోడీ ఈ వరల్డ్ కప్‌లో భారత్‌కు అతిపెద్ద భారంగా మారింది.

ఈ టీ20 వరల్డ్ కప్ 2026లో పాల్గొన్న మొత్తం 20 జట్లలో టీమిండియా ఓపెనింగ్ జోడీనే అత్యంత చెత్త ప్రదర్శన చేసింది. ఓపెనింగ్ భాగస్వామ్యంలో భారత్ సగటు కేవలం 6.8 పరుగులు మాత్రమే. మనకంటే చిన్న జట్లైన ఒమన్ (సగటు 10 పరుగులు), ఐర్లాండ్, యూఏఈ, అమెరికా జట్ల ఓపెనర్లు కూడా మనకంటే మెరుగ్గా రాణించడం సిగ్గుచేటు. ప్రపంచంలోనే అత్యంత ధనిక బోర్డు, అత్యుత్తమ బ్యాటర్లు ఉన్న జట్టుకు ఇలాంటి రికార్డు రావడం నిజంగానే అభిమానుల గుండెను రగిలిస్తోంది.మరోవైపు న్యూజిలాండ్ ఓపెనింగ్ జోడీ ఈ టోర్నీలో సూపర్ హిట్‌గా నిలిచింది. వారి ఓపెనర్లు సగటున 84 పరుగులు జోడిస్తూ అగ్రస్థానంలో ఉన్నారు. చివరికి మన తర్వాతి ప్రత్యర్థి జింబాబ్వే ఓపెనర్లు కూడా సగటున 53.33 పరుగులు సాధించి భారత్‌కు హెచ్చరికలు పంపిస్తున్నారు. ఇషాన్ కిషన్ ఒక్క మ్యాచ్‌లో కూడా శుభారంభం ఇవ్వలేకపోగా, అభిషేక్ శర్మ ఫామ్ లేమితో కొట్టుమిట్టాడుతున్నాడు. బంతిని బాదడమే లక్ష్యంగా క్రీజులోకి వస్తున్న ఈ ఇద్దరు, కనీసం పవర్ ప్లే కూడా పూర్తి చేయకుండానే పెవిలియన్ చేరుతున్నారు. ఈ నేపథ్యంలో టీమిండియా ఓపెనింగ్ జోడీని మార్చాల్సిన సమయం ఆసన్నమైందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఫామ్ లేని అభిషేక్ శర్మను పక్కన పెట్టి, సంజూ శాంసన్‌ను ఓపెనర్‌గా పంపాలని ఫ్యాన్స్ కోరుతున్నారు. జట్టు అసిస్టెంట్ కోచ్ కూడా రాబోయే మ్యాచ్‌లకు ముందు సంజూ పేరును పరిశీలిస్తామని హింట్ ఇచ్చారు. మరి జింబాబ్వే, వెస్టిండీస్ వంటి కీలక మ్యాచ్‌లలోనైనా ఓపెనర్లు కళ్ళు తెరుస్తారా? లేక పాత పద్ధతిలోనే చేతులెత్తేస్తారా? అనేది తేలాల్సి ఉంది.

# సమంత స్పెషల్ ఫోజ్..



ఎంత కష్టం ఎదురైనా సరే ఓపికగా ఆ కష్టాన్ని భరిస్తూ.. ఒక్కో మెట్టు ఎదుగుతూ నేడు పాన్ ఇండియా స్టార్ గా చలామణి అవుతోంది ప్రముఖ స్టార్ హీరోయిన్ సమంత ఎంత కష్టం ఎదురైనా సరే ఓపికగా ఆ కష్టాన్ని భరిస్తూ.. ఒక్కో మెట్టు ఎదుగుతూ నేడు పాన్ ఇండియా స్టార్ గా చలామణి అవుతోంది ప్రముఖ స్టార్ హీరోయిన్ సమంత. 'ఏ మాయ చేసావే' అనే సినిమాతో తొలిసారి తెలుగు ప్రేక్షకులను పలకరించిన ఈ చెన్నై చిన్నది.. మొదటి సినిమాతోనే కుర్రకారు హృదయాలను దోచుకుంది. ఇందులో తన అద్భుతమైన నటనతో సింపుల్ లుక్ లో ఆడియన్స్ ను ఉక్కిరిబిక్కిరి చేసేసింది. మొదటి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకున్న సమంత.. ఆ తర్వాత వరుస పెట్టి స్టార్ హీరోలుగా పేరు దక్కించుకున్న పవన్ కళ్యాణ్ , రామ్ చరణ్ , అల్లు అర్జున్, ఎన్టీఆర్ వంటి హీరోలతో సినిమాలు చేస్తూ వచ్చి మంచి పేరు దక్కించుకుంది. – కిరీటి నెక్ట్స్ ఏంటి? బాలయ్య డైరెక్టర్ తోనేనా? ఇలాంజవతీఅంవఎవత్ కెరియర్ పీక్స్ లో ఉండగానే అక్కినేని హీరో నాగచైతన్యతో ఏడడుగులు వేసింది.. ఏడేళ్ల రహస్య ప్రేమాయణం తర్వాత ఎట్టకేలకు క్యాథలిక్ పద్ధతిలో ఒకసారి..హిందూ పద్ధతిలో మరోసారి రెండుసార్లు వివాహం చేసుకొని.. కొత్త బంధాన్ని ప్రారంభించారు. అయితే ఆ తర్వాత కాలంలో ఏమైందో తెలియదు కానీ పెళ్లైన నాలుగేళ్లకే విడాకులు ప్రకటించి అందరిని ఆశ్చర్యపరిచారు . ఆ సమయంలో ఎన్నో విమర్శలు ఎదుర్కొంది. వ్యక్తిగతంగా ఇబ్బందులు పడింది. పైగా మయోసైటిస్ అనే వ్యాధి బారిన పడి చికిత్స కోసం అమెరికా వెళ్లి అక్కడే కొంతకాలం గడిపింది కూడా. ఇక సెకండ్ ఇన్నింగ్స్ మొదలుపెట్టిన ఈమె తెలుగులో యశోద, శాకుంతలం, ఖుషీ వంటి చిత్రాలు చేసింది. కానీ పెద్దగా గుర్తింపు రాలేదు. కానీ బాలీవుడ్ లో సిటాడెల్: హనీ బన్నీ అనే వెబ్ సిరీస్ చేసి తన యాక్షన్ పర్ఫామెన్స్ తో అందరి దృష్టిని ఆకట్టుకుంది.

# కీర్తి.. గ్లామం గీత దాటినా వేళ!



కీర్తి సురేష్ అందానికి కేరాఫ్ అడ్రస్. నటనలో మహానటి. ఆమె నటనకు అందానికి వంక పెట్టాల్సిన అవసరం లేదు. నేను శైలజ సినిమాతో టాలీవుడ్ కి పరిచయం అయ్యింది ఈ ముద్దుగుమ్మ. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టినప్పుడు చాలా బొద్దుగా ఉన్న ఈ భామ ఈ మధ్య సన్నపడి మరింత సన్నజాజి తీగలా మారింది. ఇటీవల దసరా సినిమాతో మన ముందుకు వచ్చింది. ఈ సినిమాలో వెన్నల గా తన నటన అదరగొట్టింది. తెలంగాణ యాసలో అద్భుతంగా మాట్లాడింది.

కీర్తి సోషల్ మీడియాలో సైతం చాలా చురుకుగా ఉంటుంది. ఎప్పటికప్పుడు తన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా ఓ మెమరీని కీర్తి షేర్ చేసింది. గతేడాది కీర్తి సర్కారువారి పాట సినిమాలో మహేష్ సరసన నటించింది. ఈ సినిమాకి పరశు రామ్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో కీర్తి కళావతి క్యారెక్టర్ లో నటించింది. విదేశాల్లో చదువుకోవడానికి వచ్చి జల్సాలకు డబ్బులు ఖర్చు చేసే అమ్మాయి పాత్రలో చాలా బాగా నటించింది. హీరో దగ్గర కూడా అప్పులు చేయడానికి చాలా పద్ధతిగా నటిస్తుంది. కాగా ఆ సినిమా విడుదలై సంవత్సరం పూర్తయిన సందర్భంగా కీర్తి ఓ ఫోటో షేర్ చేసింది. సర్కారువారి పాటలో కళావతి క్యారెక్టర్ లో ఉన్న ఫోటోని షేర్ చేసి వన్ ఇయర్ ఫర్ కళావతి వన్ ఇయర్ ఫర్ సర్కారు వారి పాట అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ఈ పోస్టు ఆమె అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఈ సినిమా పై అప్పట్లో అభిమానులు చాలా ఆశలుపెట్టుకన్నారు. కానీ ఫలితం ఆశించినట్లుగా రాలేదు. సినిమా పెద్దగా ఆకట్టుకోలేదు. కానీ కీర్తి నటనకు మాత్రం ఫుల్ మార్కులు పడ్డాయి. మహేష్ పక్కన కూడా కీర్తి ఈ సినిమాలో చాలా అందంగా కనిపించింది. ప్రస్తుతం కీర్తి సురేష్ మెగాస్టార్ చిరంజీవి "భోళా శంకర్" సినిమాలో నటిస్తోంది. ఈ సినిమాలో ఆమె చిరంజీవి చెల్లెలి పాత్రలో కనిపించబోతోంది. ఇది తమిళ సినిమా వేదాళం కి రీమేక్ గా తెరకెక్కుతోంది. ఈ ఏఢాది ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. అంతేకాకుండా కీర్తి ఖాతాలో మరో నాలుగు సినిమాలు ఉన్నాయి.

# యష్ నెట్ వర్త్ ఎంతుంటుంది?



కన్నడ సినీ ఇండస్ట్రీ నుంచి వచ్చి పాన్ ఇండియా స్టార్ డమ్ సంపాదించుకున్న హీరో యష్. రాకీ భాయ్ గా ప్రేక్షకుల హృదయాల్లో స్థానం సంపాదించుకున్న ఆయన ఇప్పుడు కేవలం హీరోగానే కాదు, కోట్ల ఆస్తులతో సక్సెస్ ఫుల్ సెలబ్రిటీగా కూడా నిలిచారు. ఒకప్పుడు రోజుకు రూ.50 కోసం పని చేసిన యష్.. ఇప్పుడు కోట్లలో సంపాదిస్తున్నారు అని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు. పాన్ ఇండియా రేంజ్ లో ఆయనకు గుర్తింపు తెచ్చిన సినిమా కేజీఎఫ్. ఆ మూవీ ఘనవిజయం తర్వాత యష్ మార్కెట్ ఫుల్ గా పెరిగింది. దేశవ్యాప్తంగా అభిమానులు పెరిగారు. ప్రస్తుతం ఆయన నటిస్తున్న టాక్సిక్: ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్ సినిమాపై కూడా భారీ అంచనాలు నవీన్ కుమార్ అలియాస్ యష్ కు చిన్నప్పటి నుంచే సినిమాలపై ఆసక్తి. 16 ఏళ్ల వయసులో ఇంటిని విడిచి ఇండస్ట్రీకి వచ్చారు. మొదట బ్యాక్ స్టేజ్ అసిస్టెంట్ గా పనిచేశారు. ఆ సమయంలో రోజుకు కేవలం రూ.50 మాత్రమే రెమ్యూనరేషన్. టీవీ సీరియల్స్ నుంచి కెరీర్ ప్రారంభించి, చిన్న చిన్న పాత్రలతో అవకాశాలు అందుకున్నారు. ఆ తర్వాత మెల్లగా హీరోగా ఎదిగి కన్నడలో స్టార్ గా మారారు. ప్రస్తుతం యష్ నికర ఆస్తి విలువ సుమారు రూ.60 కోట్లకు పైగా ఉంటుందని సినీ వర్గాల అంచనా. ఒక్కో సినిమాకు దాదాపు రూ.20 కోట్ల రెమ్యూనరేషన్ తీసుకుంటున్నట్లు సమాచారం. బ్రాండ్ ఎండార్స్మెంట్స్ ద్వారా కూడా మంచి ఆదాయం పొందుతున్నారు. పెప్సీ, కోకా కోలా, మింత్ర, కళ్యాణ్ జ్యువెలర్స్ వంటి ప్రముఖ కంపెనీలకు అంబాసిడర్ గా వ్యవహరిస్తున్నారు. పవన్ తరహాలో టార్గెట్..ఎమోషనల్ అయిన దళపతి! ఒక్కో యాడ్ కు సుమారు రూ.60 లక్షల వరకు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అంతేకాదు, విలన్ పేరిట తన సొంత పెర్ఫ్యూమ్ బ్రాండ్ ను కూడా నడుపుతున్నారు. అయితే పర్సనల్ లైఫ్ లో కూడా యష్ లైఫ్ స్టైల్ చాలా లగ్జరీగా ఉంటుంది. బెంగళూరులో నాలుగు కోట్ల రూపాయల విలువైన విలాసవంతమైన డ్యూప్లెక్స్ హౌస్ లో కుటుంబంతో నివసిస్తున్నారు. అంతే కాదు గ్యారేజీలో ఖరీదైన లగ్జరీ కార్లు ఉన్నాయి. రేంజ్ రోవర్, మెర్సిడెస్ వంటి బ్రాండ్లు ఆయన కలెక్షన్ లో ఉన్నాయి.

# ఫాలోవర్స్ లేక సినిమాల్లోంచి తీసేసారు: శివాత్మిక రాజశేఖర్



సీనియర్ హీరో రాజశేఖర్– జీవిత దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఉన్న సంగతి తెలిసిందే. ఆ ఇద్దరూ సినీరంగంలోనే ఉన్నారు. కథానాయికలుగా అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. పెద్దమ్మాయి శివానీ ఇప్పటికే తెలుగు, తమిళ చిత్రసీమల్లో నటిస్తోంది. మరోవైపు చిన్న కుమార్తె శివాత్మిక తెలుగులో మూడు సినిమాలు, తమిళంలో రెండు సినిమాల్లో నటించేసింది. అయినా ఇప్పటికీ స్టార్ గా అవకాశాలు అందుకునేందుకు ఇబ్బంది పడుతున్నానని నిజాయితీగా అంగీకరించింది. – ఫిల్మ్ మేకింగ్‌పై రెహమాన్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్! అయితే తనకు అవకాశాలివ్వాలంటే మేనేజర్లు ఇన్ స్టాగ్రమ్ లో ఫాలోవర్స్ ని పెంచుకోమని సలహా ఇచ్చారట. ఈ రోజుల్లో నటిగా అవకాశాలు రావాలంటే ఇన్ స్టా ఫాలోవర్స్ కావాలని అన్నారని, అసలు నటనకు దీనితో సంబంధం ఏమిటి? అని కూడా శివాత్మిక ఆవేదన చెందింది. తనకు ఫాలోవర్స్ లేక సినిమాల్లోంచి తప్పించారని, ఇన్ స్టాలో లక్షల్లో ఫాలోవర్స్ ఉన్న వారికి అవకాశాలిస్తున్నారని కూడా శివాత్మిక తాజా వీడియో చాట్ లో వెల్లడించింది. ఒక నటిగా రాణించాలంటే నటన రావాలి.. ఆ పాత్రకు సూటవ్వాలి. అంతేకానీ ఇన్ స్టాగ్రమ్ లో ఫాలోవర్స్ పెంచుకోవాలని చెబుతారా? అంటూ డిజిటల్ యుగంలో మారిన సన్నివేశం గురించి, కొత్త ఇబ్బందుల గురించి మాట్లాడింది. నేను నటిని.. కంటెంట్ క్రియేటర్ ని కాను అని కూడా శివాత్మిక అన్నారు. శివాత్మిక 2019లో దొరసాని అనే సినిమాతో తెరంగేట్రం చేసింది. ఇందులో ఆనంద్ దేవరకొండ హీరో. ఓ మోస్తరుగా ఆడింది ఈ చిత్రం. తర్వాత పంచతంత్రం, రంగ మార్తాండ చిత్రాల్లో నటించింది. తమిళంలోను ఓ రెండు సినిమాలు చేసింది. కానీ ఇటీవల ఆశించిన అవకాశాలేవీ రాలేదు. సోషల్ మీడియాల్లో ఫాలోవర్స్ ని పెంచుకోవాలనే డిజిటల్ సూత్రాన్ని అనుసరించడాన్ని కొంత ఇబ్బందిగా ఫీలవుతోంది .

# శృంగారం గురించి ప్రియాంక బోల్డ్ కామెంట్స్..!



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రియాంక చోప్రా హాలీవుడ్ లోనూ అదరగొడుతోంది. ఇక్కడ చాలా సినిమాల్లో అదరగొట్టిన ఆమె ప్రస్తుతం అక్కడ అందరినీ ఆకట్టుకుంటోంది. కేవలం గ్లామర్ షో చేయడం మాత్రమే కాదు నటనలోనూ ప్రియాంకకు ఎవరూ తీసిపోరు. హాలీవుడ్ కి వెల్లిన తర్వాత ఆమెకు నిక్ జోనస్ తో పరిచయం అయ్యింది. ఆ తర్వాత పెళ్లి కూడా జరిగిపోయింది. ప్రస్తుతం ఈ దంపతులకు ఓ పాప కూడా ఉంది. కాగా ఇటీవల ప్రియాంక లవ్ ఎగైన్ అనే వెబ్ సిరీస్ లో నటించింది. అది ప్రస్తుతం నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ అవుతోంది.ఈ వెబ్ సిరీస్ ప్రమెషన్స్ లోనూ ప్రియాంక చాలా చురుకుగా పాల్గొంటోంది. తన కెరీర్ లో తాను ఎదుర్కొన్న సమస్యలు భయాలు నిక్ తో తన పెళ్లి లాంటి విషయాలను కూడా ఆమె పంచుకుంది. తాను మిస్ వరల్డ్ కిరీటం అందుకున్న సమయంలో తన భర్తకు కేవలం ఏడేళ్లే అంటూ షాకిచ్చిన ఆమె తాజాగా మరింత బోల్డ్ స్టేట్మెంట్ ఇచ్చింది. శృంగారం గురించి ఆమె చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.ఈ వెబ్ సిరీస్ ప్రమోషన్స్ లో భాగంగా ఫస్ట్ డేట్ లోనే సెక్స్ కి మీరు అంగీకరిస్తారా అంటూ యాంకర్ ఆమెను ప్రశ్నించింది. దానికి ప్రియాంక చాలా బోల్డ్ గా ఆన్సర్ చేసింది. ఫస్ట్ డేట్ లోనే శృంగారం చేయడానికి తనకు ఎలాంటి అభ్యంతరం లేదని చెప్పింది. అలాంటప్పుడే అతను రొమాంటిక్ అవునో కాదో తెలుస్తుంది కదా అని పేర్కొంది. ఒకవేళ రొమాంటిక్ కాకపోతే అప్పటితో ఆ ఫేక్ నెంబర్ కి గుడ్ బై చెప్పవచ్చని ఆమె పేర్కొనడం గమనార్హం.

ఇక మరో ప్రశ్న మరింత దారుణంగా ఆమె సమాధానం ఇచ్చారు. ఓరల్ సెక్స్ చీజ్ ఈ రెంటింటలో ఒకదానిని వదిలేయాలి అంటే మీరు దేనిని వదిలేస్తారు అని అడిగారు. దానికి ప్రియాంక తాను చీజ్ ని వదిలేస్తానని చెప్పారు. ఓరల్ సెక్స్ కోసం తాను చీజ్ ని వదిలేయాడికే ఇష్టపడతానని ఆమె చెప్పడం గమనార్హం.కాగా ప్రియాంక బోల్డ్ గా ఉంటారు అని తెలుసుకానీ పబ్లిక్ గా శృంగారానికి సంబంధించి ఇలాంటి స్టేట్మెంట్స్ ఇస్తుందని ఎవరూ ఊహించలేదు. అందుకే ఆమె సమాధానాలకు అందరూ షాకైపోతున్నారు.

Printed, Published and Owned by J BHASKER, and Printed at Sunday Printing Press, H.No.361, Bhagyalaxmi Colony, Quthbullapur, MEDCHAL MALKAJGIRI, Telangana- 500054. and Published from H.No.3-87, Gangaram, Marepalli, Kondapur, SANGAREDDY, TELANGANA - 502306.. Editor: J BHASKER. PRGI NO : TGTEL/25/A3369 Email: samastaprakshalanam@gmail.com. Phone No: 9959479375, 9398191920.